గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 115, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, గురువారం - 30 - మే - 2024
PUBLISHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఎమ్మెల్సీ కవితకు మరో షాక్..
### ఈడీ అనుబంధ చార్జిషీట్ పరిగణలోకి



ఢిల్లీ :ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవితకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన చార్జి షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. అలాగే జూన్ 3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెటట్నున్నారు. కాగా ఈడీ, సీబీఐ కేర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ మిగతా..2లో

## పిన్నెల్లి పై పుస్తకం..
### విడుదల చేసిన టీడీపీ నేతలు




అమరావతి: నేడు పిన్నెల్లి పైశాచికం పేరుతో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచకాలపై టీడీపీ నేతలు పుస్తకం విడుదల చేశారు. ఈ సంధర్బంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ.. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ మారణహోమం సృష్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో ఫ్యాక్షనిజం నామరూపాలు లేకుండా పోయిందిని, కాని వైసీపీ హయాంలో ఈవీఎంలు సైతం ధ్వంసం చేసే పరిస్థితికి మళ్లీ ఫ్యాక్షనిజం పురుడుపోసుకుందని మండిపడ్డారు. వైసీపీ నేతలు అన్నింటిలో దోపిడీయే పనిగా పెట్టుకున్నారని, ఎక్కడ ఏ చిన్న పని జరిగినా వాళ్లకు వాటా ఇవ్వాల్సిందేనని ధ్వజమెత్తారు. మిగతా..2లో

## తెలంగాణ 'చిహ్న'భిన్నం.. కాకతీయ తోరణం, చార్మినార్ తొలగింపు..!

కీరవాణి ఎంపిక అందెశ్రీదే.. నాకు సంబంధంలేదు


రాచరికపు ఆనవాళ్ల పేరుతో వేటుకు నిర్ణయం

ముఖ్యమంత్రి రేవంత్ మాటలతో విస్పష్టం

తెలంగాణ చారిత్రక వైభవానికి అవమానం

2లో

హైదరాబాద్, : తెలంగాణ జాతిగీతానికి కీరవాణి సంగీతాన్ని సమకూర్చటంపై వివాదం చెలరేగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా కీరవాణిపై విమర్శలు రావడంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్న పళంగా వాటి నుంచి తప్పించుకోవటానికి, ఈ వివాదం మొత్తా న్ని చాక చక్యంగా అందెశ్రీపై నెట్టేసే ప్రయత్నం చేస్తు న్నారని తెలంగాణ వాదులు మండిపడుతున్నారు.



తెలంగాణ వైతాళికుడు, పాలమూరు బిడ్డ సురవరం ప్రతాపరెడ్డి జయంతి ఈ రోజు (మంగళవారం- మే 28). తెలంగాణలో కవులే లేరని అలనాడు ఆంధ్రావాదులు తూలనాడితే దాన్ని సవాలుగా తీసుకొని 354 మంది తెలంగాణ కవుల జీవిత విశేషాలతో, వారి రచనలతో కూడిన 'గోల్కొండ కవుల సంచిక'ను ప్రచురించిన ధీశాలి, తెలంగాణ చైతన్య ప్రతీక ఆయన. అటు పత్రికా సంపాద కుడిగా, పరిశోధకుడిగా, పండితుడిగా, ఉద్యమకారుడిగా వనపర్తి ఎమ్మెల్యేగా తెలంగాణ జాతికి సురవరం చేసిన సేవలు మరువలేనివి. ఆంధ్రుల అహంకారానికి చెంపపెట్టుగా సురవరం నాడు తెలంగాణ వైభవాన్ని, ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలబెట్టారు. అటువంటి సురవరం ప్రతాపరెడ్డి జయంతి రోజు ఆయన పుట్టిన జిల్లా నుంచే వచ్చిన రేవంత్‌రెడ్డి తెలంగాణ జాతి గీత స్వరకల్పనను ఆంధ్రా సంగీత దర్శకుడికి అప్పగించారనే విమర్శకు కారణమయ్యారు. తెలంగాణలో సంగీత దర్శకులే లేరా! అన్న ప్రశ్నకు జవాబు ఇచ్చుకోవాల్సిన స్థితిలో చిక్కుకున్నారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నం, జయ జయహే గీతంలో మార్పుల కోసం ముఖ్య మంత్రి చేస్తున్న ప్రయత్నం పెనువివాదంగా మారింది.

## భారత్‌తో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించాం



- 1999 నాటి లాహోర్ డిక్లరేషన్ ఉల్లంఘన పాక్ పొరపాటన్న నవాజ్ షరీఫ్
- అప్పటి కార్గిల్ యుద్ధానికి పర్వేజ్ ముషారఫ్ కారణమని పరోక్ష ఆరోపణ
- 1998 మే 28న పాక్ అణుపరీక్షల నిర్వహణ
- అనంతరం, శాంతి పరిరక్షణ కోసం ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం

ఢిల్లీ: భారత్ తో 1999లో చేసుకున్న లాహోర్ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని ఆ దేశ మిగతా..2లో


# టీడీపీ కీలక నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

కౌంటింగ్ రోజు ప్లాన్‌పై నేతలతో చర్చించిన టీడీపీ అధినేత

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయంలో వైసీపీ మాటల యుద్ధం


ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ నేతలు, కార్యకర్తలకు బాబు సూచన

కౌంటింగ్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాలని నేతల్ని కోరిన చంద్రబాబు



అమరావతి : ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తర్వాత విశ్రాంతి కోసం విదేశాలకు వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తిరిగి వచ్చారు. రాష్ట్రంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఫలితాలకు ఏర్పాట్లు మిగతా..2లో

## ఎన్నికల తర్వాత ఫస్ట్ టైమ్ భేటీ కానున్న బాబు, పవన్..!



2లో

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు ఈ నెల 13 ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. జూన్ 4వ తేదీన ఏపీలో ఏ పార్టీ అధికారం పీఠం దక్కించుకుంటుందో తెలియనుంది. దీంతో జూన్ 4న వెలువడనున్న ఫలితాలపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది..? నెక్స్ట్ ఏపీ ముఖ్య మంత్రి ఎవరూ అవుతారు..? వైసీపీ అధికారాన్ని నిలబెట్టు కుని జగన్ రెండో సారి ఏపీ సీఎం అవుతారా..? ఎన్డీఏ కూటమి పవర్‌లోకి వస్తుందా..? కూటమి గెలిస్తే సీఎం చంద్రబాబు అవుతారా..? పవన్ కల్యాణ్ అవుతారా..? అన్న చర్చలు ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా సాగుతున్నాయి. మిగతా..2లో

# అక్కడ మోడీ...ఇక్కడ బాబు...



ఏ దేశం వెళ్లారు అన్న దాని మీద చర్చోపచర్చలు జరుగుతున్నాయి

చంద్రబాబు ఎక్కడ ఉన్నా ఏపీ సమస్యల మీద ఎప్పటికప్పుడు స్పందిస్తున్నారు

బాధితులకు న్యాయం చేయమని ప్రభుత్వాన్ని కోరారు

"నిజంగా ఎన్టీఆర్ గారు తెర మీద, తెర వెలుపల ఓ లెజెండ్

కేంద్రంలో మోడీ ప్రధానిగా

ఏపీలో చంద్రబాబు సీఎం గా 2024 ఎన్నికలో గెలుస్తారు అన్నది దీని అర్థం

అమరావతి : చంద్రబాబు విదేశాల్లో ఉన్నారు. ఆయన ఏ దేశం వెళ్లారు అన్న దాని మీద చర్చోపచర్చలు జరుగుతున్నాయి. మరో వైపు చూస్తే మిగతా..2లో

## ముఖ్యమంత్రి దృష్టి మొత్తం ఎన్నికల ప్రచారంపైనే ఉంది



2లో

ఎన్నికల ప్రచారమే తప్ప ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్కలేదా? అన్న కేటీఆర్

పది గంటలు పడిగాపులు కాసినా విత్తనాలు దొరక్క రైతులు అవస్థలు పడుతున్నారని విమర్శ

రాష్ట్రంలో పాలన పడకేసింది అనడానికి ఇదే నిదర్శనం అంటూ మండిపాటు

## జూన్ 1న పింఛన్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ



అమరావతి: ఆంధ్రాలో పెన్షన్ లబ్దిదారులకు అలెర్ట్. జూన్ నెలకు పెన్షన్లపై క్లారిటీ వచ్చేసింది. జూన్ 1న పింఛన్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు, నడవలేనివారు, వీల్‌ఛైర్‌లోనే ఉండేవారికి మాత్రం ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్ ఇవ్వనున్నారు. అయితే గత నెలలో బ్యాంక్ అకౌంట్‌ల విషయంలో చాలామంది వృద్దులు ఇబ్బందిపడ్డారు. బ్యాంకుకు వెళ్లి డబ్బులు తెచ్చుకోడానికి ఎండలో కష్టాలు పడ్డారు. ఈ నెల కూడా బ్యాంకులకు వెళ్లాలంటే వారికి ఇబ్బందే. ఏపీలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయిన సందర్భంలో.. ఏప్రిల్ నెల నుంచి వాలంటీర్లను ఎలక్షన్ కమిషన్ పక్కన పెట్టింది. మిగతా..2లో


## 'జగన్ ప్రమాణస్వీకార తేదీలో మార్పు ఉండదు'



- జూన్ 9న రెండోసారి సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఉంటుంది
- మళ్లీ రాష్ట్రంలో వైసీపీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం
- కౌంటింగ్ సమయంలో వైసీపీ నేతలంతా జాగ్రత్తగా వ్యవహరించాలి


అమరావతి : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ ఏపీ ప్రభుత్వ సలహాదారు, వైసీపీ కార్యదర్శి మిగతా..2లో

## పాకిస్థాన్ లో అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు.. 28 మంది మృత్యువాత!



ఢిల్లీ: పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 28 మంది మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. బలూచిస్థాన్‌లో బుధవారం తెల్లవారు జామున ఈ ఘటన చోటుచేసుకుంది. 54 మంది ప్రయాణికులతో బస్సు దక్షిణ బలూచిస్థాన్‌లోని టర్బాట్ నగరం నుంచి ఉత్తరాన 750 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజధాని క్వెట్టాకు మిగతా..2లో

## వామ్మో.. చైనాలో కొత్త వైరస్.. 3 రోజులకే మరణం...



ఢిల్లీ : కరోనా కల్లోలాన్ని కళ్లారా చూసిన మనం.. అలాంటి వార్తలు విన్నప్పుడల్లా ఒకింత ఉలిక్కిపడుతున్నాం. ముఖ్యంగా చైనా నుంచి అలాంటి వార్త వస్తే.. వామ్మో అనుకుంటున్నాం. తాజాగా చైనాలో మరో భయంకరమైన కొత్త వైరస్ వెలుగుజూసింది. ఎబోలా వైరస్‌ని పోలిన సింథటిక్ వైరస్‌ను చైనా సైంటిస్టులు తయారుచేసినట్లు తెలుస్తోంది. 10 చిట్టెలుకలకు దీన్ని ఇంజెక్ట్ చేశారు. దాంతో వాటి రకరకాల అవయవాలు దెబ్బతిన్నాయి. మిగతా..2లో

## జూన్ 1న పించన్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ

మొదటి పేజి తరువాయి

దివ్యాంగులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు, నడవలేనివారు, వీల్‌ఛైర్‌లోనే ఉండేవారికి మాత్రం ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్ ఇవ్వనున్నారు. అయితే గత నెలలో బ్యాంక్ అకౌంట్‌ల విషయంలో చాలామంది వృద్ధులు ఇబ్బందిపడ్డారు. బ్యాంకుకు వెళ్లి డబ్బులు తెచ్చుకోడానికి ఎండలో కష్టాలు పడ్డారు. ఈ నెల కూడా బ్యాంకులకు వెళ్లాలంటే వారికి ఇబ్బందే. ఏపీలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయిన సందర్భంలో.. ఏప్రిల్ నెల నుంచి వాలంటీర్లను ఎలక్షన్ కమిషన్ పక్కన పెట్టింది. వారితో పెన్షన్ల పంపిణీ నిలిపివేయాలని ఆదేశించింది.. దీంతో ఏప్రిల్ 1న గ్రామ, వార్డు సచివాలయాల్లో పెన్షన్లు పంపిణీ చేశారు. మే నెలలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ నెల కూడా అదే పద్ధతిని పాటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ప్రతిపక్షాలు మాత్రం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు ఇంటింటికి పంపిణీ చేయాలని సూచిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్ల పంపిణీపై ఎలక్షన్ కమిషన్ కూడా గతంలో మార్గదర్శకాలను విడుదల చేసింది. ఏప్రిల్ నెలలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. గ్రామ, వార్డు సచివాలయాల దగ్గర పింఛన్లు పంపిణీ చేయాలని సూచించింది. దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడేవారు, నడవలేనివారికి ఇంటి దగ్గరే పంపిణీ చేయాలని ఆదేశించింది. ఆ నెల గ్రామ, వార్డు సచివాలయాల దగ్గర పింఛన్లను పంపిణీ చేశారు. మే నెలలో ప్రభుత్వం బ్యాంకు అకౌంట్‌లలో పింఛన్ డబ్బుల్ని జమ చేసింది. దీంతో పింఛన్ లబ్ధిదారులు బ్యాంకులకు క్యూ కట్టడంతో అక్కడ రద్దీ పెరిగింది.. కొందరికి బ్యాంక్ అకౌంట్‌ల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. మరోవైపు ఏపీ ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెల్లడికానున్నాయి. జులై నెల నుంచి అధికారం చేపట్టబోయే ప్రభుత్వం పింఛన్లను పంపిణీ చేయనుంది. వైసీపీ తాము అధికారంలోకి రావడం తథ్యమని.. మళ్లీ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అవ్వాతాతలకు పింఛన్లు ఇస్తారని చెబుతోంది. అటు టీడీపీ కూటమి కూడా గెలుపుపై ధీమాగా ఉంది. తాము ఇచ్చిన హామీ ప్రకారం.. జులై నెల నుంచి పింఛన్‌ను రూ.3 వేల నుంచి 4వేలకు పెంచి పంపిణీ చేస్తామంటోంది. దివ్యాంగులకు అయితే రూ.6వేలు పింఛన్ ఇస్తామని చెబుతోంది. అంతేకాదు పెంచిన పింఛన్ ఏప్రిల్ నెల నుంచి ఇస్తామని.. జులై నెలకు సంబంధించి రూ.4వేలు.. మూడు నెలలకు సంబంధించి పెంచిన పింఛన్ నెలకు వెయ్యి చొప్పున 3 వేలు కలిపి రూ.7 వేలు ఇస్తామని చెబుతుంది.

## 'జగన్ ప్రమాణస్వీకార తేదీలో మార్పు ఉండదు'

మొదటి పేజి తరువాయి

వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పకుండా మళ్లీ రాష్ట్రంలో వైసీపీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరూ ఊహించని రేంజ్‌లో సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎంత మంది కలిసి వచ్చినా.. ఎన్ని కూటములు ఏర్పడినా జగన్‌ను ఓడించడం సాధ్యం కాదని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే. జూన్ 9న రెండోసారి సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఉంటుంది. అందులో ఎలాంటి అనుమానం లేదని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. కౌంటింగ్ సమయంలో వైసీపీ నేతలంతా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అత్యంత అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ప్రత్యర్థి పార్టీ వాళ్ల ఆటలు సాగనివ్వకుండా చూడాలని చెప్పారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులే మనల్ని గెలిపిస్తారని అన్నారు. చంద్రబాబు హామీలపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. ఆయన అమలు చేసే ఉద్దేశం లేదుకనుకనే ఎలాంటి హామీలైనా ఇస్తాన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ పాలనకు ఏపీ ప్రజలు 100కు 200 వందల మార్కులు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ. 26వేల డ్వాక్రా రుణాలను సీఎం జగన్ రుణ మాఫీ చేశారన్నారు. ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే ప్రతి ఏటా రూ. 70 వేల కోట్లు అవుతుందన్నారు. అదే చంద్రబాబు చెప్పే హామీలు అమలు చేయాలంటే ప్రతి ఏటా రూ. 1.20 లక్షల కోట్లు అవుతుందని లెక్కలు చెప్పారు.

## పాకిస్థాన్ లో అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు.. 28 మంది మృత్యువాత!

మొదటి పేజి తరువాయి

ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 28 మంది మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. బలూచిస్థాన్‌లో బుధవారం తెల్లవారు జామున ఈ ఘటన చోటుచేసుకుంది. 54 మంది ప్రయాణికులతో బస్సు దక్షిణ బలూచిస్థాన్‌లోని టర్బాట్ నగరం నుంచి ఉత్తరాన 750 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజధాని క్వెట్టాకు బయల్దేరింది. ఈ క్రమంలో కొండ ప్రాంతంలో మలుపు వద్ద బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ సహా మొత్తం 28 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సుమారు 22 మంది వరకు ప్రయాణికులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హెలికాప్టర్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరోవైపు ఈ ఘటనపై ఆ దేశ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## వామ్మో.. చైనాలో కొత్త వైరస్.. 3 రోజులకే మరణం...

మొదటి పేజి తరువాయి

అలాంటి వార్తలు విన్నప్పుడల్లా ఒకింత ఉలిక్కిపడుతున్నాం. ముఖ్యంగా చైనా నుంచి అలాంటి వార్త వస్తే.. వామ్మో అనుకుంటున్నాం. తాజాగా చైనాలో మరో భయంకరమైన కొత్త వైరస్ వెలుగుజూసింది. ఎబోలా వైరస్‌ని పోలిన సింథటిక్ వైరస్‌ను చైనా సైంటిస్టులు తయారుచేసినట్లు తెలుస్తోంది. 10 చిట్టెలుకలకు దీన్ని ఇంజెక్ట్ చేశారు. దాంతో వాటి రకరకాల అవయవాలు దెబ్బతిన్నాయి. 3 రోజుల్లోనే ఆ ఎలుకలు చనిపోయాయి. మనిషిపై ఎబోలా ప్రభావం ఎలా ఉంటుంది? ఆ ఎబోలాను ఎలా కంట్రోల్ చెయ్యాలి అనేది తెలుసుకునేందుకే ఈ వైరస్‌తో ప్రయోగాలు చేస్తున్నారని తెలిసింది. చైనాలోని హెబే మెడికల్ యూనివర్సిటీ సైంటిస్టులు.. ఎబోలా వైరస్‌ని పోలిన వైరస్‌తో ప్రయోగాలు చేస్తున్నారు. ఎబోలా వైరస్ అనేది.. ఆఫ్రికాలో ఎక్కువగా వ్యాపిస్తోంది. దాని వల్ల చాలా మంది చనిపోతున్నారు. ప్రస్తుతం ఈ వైరస్ వ్యాప్తి జోరు బాగా తగ్గినా.. ఇప్పటికీ ఇది ప్రాణాంతక వైరస్‌గా ఉంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలన్నది పెద్ద సవాలుగా ఉంది. ఐతే.. చిట్టెలుకలపై సింథటిక్ వైరస్‌ని ప్రయోగించినప్పుడు కొన్నింటి కంటి చూపు దెబ్బతింది. కొన్నింటిలో ఇతర అవయవాలు పాడయ్యాయి. మొత్తంగా 3 రోజుల్లోనే ప్రాణం తీసిన ఈ వైరస్‌పై ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇదివరకు వుహాన్ ల్యాబ్ నుంచి కరోనా వైరస్ లీక్ అయ్యి ఉండొచ్చనే అంచనాలున్నాయి. ఇప్పుడు ఈ కొత్త వైరస్ కూడా లీక్ అయితే.. అది ప్రపంచ దేశాలకు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి ప్రయోగాలు అవసరమా అని ప్రపంచ దేశాలు ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటికీ కరోనాతో ప్రపంచ దేశాలు వణుకుతూనే ఉన్నాయి. అయినా చైనా మాత్రం ఇలాంటి ప్రయోగాలు ఆపకపోవడం షాకింగ్ విషయంగా ఉంటోంది.

## పిన్నెల్లి పై పుస్తకం.. విడుదల చేసిన టీడీపీ నేతలు

మొదటి పేజి తరువాయి




ఈ సంధర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ.. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ మారణహోమం సృష్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో ఫ్యాక్షనిజం నామరూపాలు లేకుండా పోయిందని, కాని వైసీపీ హయాంలో ఈవీఎంలు సైతం ధ్వంసం చేసే పరిస్థితికి మళ్లీ ఫ్యాక్షనిజం పురుడుపోసుకుందని మండిపడ్డారు. వైసీపీ నేతలు అన్నింటిలో దోపిడీయే పనిగా పెట్టుకున్నారని, ఎక్కడ ఏ చిన్న పని జరిగినా వాళ్లకు వాటా ఇవ్వాల్సిందేనని ధ్వజమెత్తారు. ప్రజలు పాస్‌పుస్తకాలు అప్లయ్ చేసినా,అప్లయ్ చేసినవాళ్ల వివరాలు వెంటనే పిన్నెల్లికి వెళ్లిపోతాయని, ఈ నేపథ్యంలో అభ్యర్థులు పిన్నెల్లికి నగదు ఇవ్వాలని ఆరోపించారు. ఆఖరికి పాస్‌పుస్తకాల్లో సైతం 15 వేలు దోచుకునే పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందంటే వైసీపీ నేతల రౌడీఇజం ఏ స్థాయికి చేరిందో అర్థమవుతుందని అన్నారు. కాగా పిన్నెల్లికి అరాచకాలతో నియోజకవర్గ ప్రజలు విసిగిపోయారని.. ప్రస్తుతం ప్రజల్లో చైతన్యం వచ్చిందని, అందుకే నేడు పిన్నెల్లి పారిపోయే పరిస్థితి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల్లో తిరుగుబాటు వచ్చేసరికి ఏం చేయాలో తెలియక పిన్నెల్లి పారిపోయారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లుగా వైసీపీ నేతలు రాష్ట్రంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, ఎదురుతిరిగిన వాళ్లపై వైసీపీ రైడీమూకలు మారణాయుధాలతో దాడులు చేశారని పేర్కొన్నారు. అయితే అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. ఉన్నన్నాళ్లు మంచి చేయాలని, మంచి చేయకపోతే అధికారం కోల్పోయేలా ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు.

# అక్కడ మోడీ...ఇక్కడ బాబు...

మొదటి పేజి తరువాయి



ఆయన ఏ దేశం వెళ్లారు అన్న దాని మీద చర్చోపచర్చలు జరుగుతున్నాయి. మరో వైపు చూస్తే చంద్రబాబు ఎక్కడ ఉన్నా ఏపీ సమస్యల మీద ఎప్పటికప్పుడు స్పందిస్తున్నారు. కంబోడియాకు మానవ అక్రమంగా మానవ రవాణా విశాఖ నుంచి సాగుతోందని వార్తలు వస్తున్న నేపథ్యంలో దాని మీద ఆయన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏపీలో సోంవరం జరిగిన వరస రోడ్డు ప్రమాదాల మీద సంతాపం తెలియచేశారు. బాధితులకు న్యాయం చేయమని ప్రభుత్వాన్ని కోరారు. ఇదిలా ఉంటే చంద్రబాబు తాజాగా చేసిన ఒక ట్వీట్ ఆసక్తికరంగానే కాదు సంచలనంగా మారింది. ఏపీలో ఎవరు అధికారంలోకి వస్తారు అని సర్వేల మీద సర్వేలు చేసినా ఎటూ ఫలితం తేలడం లేదు. ఎవరికి వారే తమదే గెలుపు అని అంటున్నారు. వైసీపీ అయితే ముహూర్తాల దాకా వెళ్ళింది. టీడీపీ క్యాడర్ లో అదే జోష్. అయితే మొదటిసారిగా చంద్రబాబు అదే ధీమాతో చేసిన ఒక ట్వీట్ మాత్రం బాగా వైరల్ అవుతోంది. నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా ఘన నివాళులు అర్పిస్తూ ఎన్టీఆర్ కలలు కన్న సమాజం కోసం పనిచేస్తాం అంటూ ట్వీట్ చేశారు. మోడీ ట్వీట్ పైన చంద్రబాబు ఆ వెంటనే స్పందించారు.? "నిజంగా ఎన్టీఆర్ గారు తెర మీద, తెర వెలుపల ఓ లెజెండ్. ప్రజా కేంద్రక పాలన, సంక్షేమం కోసం పోరాడేందుకు ఆయన ఓ ప్రేరణగా నిలుస్తారు. ఆయన నిస్వార్థ ప్రజాసేవ స్ఫూర్తి చిరస్థాయిగా మన హృదయాల్లో ఉండిపోతుంది, మన మార్గాలను ప్రకాశవంతం చేస్తుంది. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం మనం తప్పకుండా కలిసి పనిచేద్దాం మోదీ గారూ!" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. దీనిని బట్టి ఎవరు అర్థం చేసుకుంటే వారికి అంత విషయం అన్నట్లుగా ఉంది ట్వీట్ అంటున్నారు. ఈ ట్వీట్ లో కలసి పనిచేద్దాం మోడీ గారూ అని బాబు అనడంలోనే అసలైన మ్యాటర్ ఉంది అని అంటున్నారు. అక్కడ కేంద్రంలో మోడీ ప్రధానిగా ఏపీలో చంద్రబాబు సీఎం గా 2024 ఎన్నికలో గెలుస్తారు అన్నది దీని అర్థం. ఆ మీదట కలసి పని చేద్దామని బాబు అనడమూ అందులో భాగమే అని తాత్పర్యం చెబుతున్నారు. అంటే చంద్రబాబు అన్ని రకాలైన సర్వేలు నివేదికలు చూసిన మీదట పూర్తి ధీమాతో ఈ ట్వీట్ చేశారు అని అంటున్నారు. కర్నాటక తెలంగాణాలలో కాంగ్రెస్ విజయం వెనక ఉన్న ఒక వ్యూహకర్త ఏపీలో పోస్ట్ పోల్ సర్వేని చేసి పూర్తి నివేదికను బాబుని ఇచ్చారని అందులో టీడీపీ కూటమి గెలిచి తీరుతుందని ఉందని అంటున్నారు. దాంతో పూర్తి నమ్మకంతో బాబు అక్కడ మోడీ ఇక్కడ మనం అంటున్నారు అని చెబుతున్నారు. సో జూన్ 4న ఫలితాలలో అదే జరుగుతుంది అని టీడీపీ వర్గాలు పూర్తి విశ్వాసంతో ఉన్నారు అంటున్నారు.

# తెలంగాణ 'చిహ్నో'భిన్నం.. కాకతీయ తోరణం, చార్మినార్ తొలగింపు..!

మొదటి పేజి తరువాయి


రాష్ట్ర వ్యాప్తంగా కీరవాణిపై విమర్శలు రావడంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్న పళంగా వాటి నుంచి తప్పించుకోవటానికి, ఈ వివాదం మొత్తా న్ని చాక చక్యంగా అందెశ్రీపై నెట్టేసే ప్రయ త్నం చేస్తు న్నారని తెలంగాణ వాదులు మండిపడుతున్నారు. 'సంగీత దర్శకుడిని ఎంపిక చేసుకునే బాధ్యతను అందెశ్రీకే అప్పగించాను' అని ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందని సాహితీవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారికంగా గుర్తించినా.. గుర్తించకపోయినా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఈ జయ జయహే తెలంగాణ కంఠతా వచ్చునని వారు ఉదహరిస్తున్నారు. రాష్ట్రంలో అందెశ్రీపై ఉద్యమకారులకు, సాహితీకారులకు అపారమైన గౌరవం ఉందని, తమ స్వార్థప్రయోజనాల కోసం ఆయన గౌరవాన్ని తక్కువ చేసే పనికి ఎవరూ పూనుకోరని అంటున్నారు. వివాదం చెలరేగేసరికి దాన్ని అందెశ్రీపై తోసేయటం విమర్శలకు తావిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాడే, బ్యాండ్‌గా వాయించే గీతానికి సంగీతం సమకూర్చుకునే బాధ్యత గీత రచయితకే అప్పగించాను అని పేర్కొనటంపై పరిశీలకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అందెశ్రీకి సంగీత దర్శకుడిని ఎంపిక చేసుకునే బాధ్యత అప్పగించటం అంటే అందెశ్రీ అధికారికంగా ఏ హోదాలో ఉన్నారని ఆయనకు అప్పగించారు? రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి, సాంస్కృతికశాఖ అందెశ్రీ సారథ్యంలో పాటకు సంగీతాన్ని సమకూర్చేందుకు ఏదైనా కమిటీ వేసిందా? ఆ కమిటీ కీరవాణిని ఎంపిక చేసిందా? నిజంగా అందెశ్రీకే అన్ని బాధ్యతలు అప్పగిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీరవాణితో చర్చలెందుకు జరిపినట్టు? రికార్డింగ్ స్టూడియోకు ఎందుకు వెళ్లినట్టు? అని తెలంగాణ సమాజం ప్రశ్నిస్తున్నది. ఒకవేళ నిజంగా గీత రచయితకే బాధ్యతలు అప్పగించానని చెప్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఆ గీత రచయిత వ్యక్తం చేస్తున్న భావాలను అంగీకరించినట్టేనా? అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ వాదులపై తుపాకీ ఎక్కుపెట్టిన నాయకుడిగా సీఎం రేవంత్‌రెడ్డిని ఇప్పటికే రైఫిల్‌రెడ్డి అని, తెలంగాణ ఉద్యమం నుంచే కాకుండా కనీసం సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటిదాకా కనీసం ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అనని నాయకుడిగా సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలున్నాయి. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలోకానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదలైన తొలి అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందుకానీ గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించలేదనే విమర్శలను సీఎం రేవంత్‌రెడ్డి మూటగట్టుకున్నారు. కీరవాణిని ఎంపిక చేయటం తమను అవమానించటమేనని తెలంగాణలో ఉన్న సంగీతదర్శకులు ఆగ్రహంతో ఉన్నారు. 'తెలంగాణలో కవులు పూజ్యం' అని వ్యక్తం చేసిన ఆంధ్రా ఆధిపత్యంపై ఆగ్రహించిన సురవరం ప్రతాపరెడ్డి 354 మంది కవులు సృజించిన 'సాహిత్యం'తో గోల్కొండ కవుల సంచికను తెచ్చిన సందర్భం నాటి పరిస్థితులకు ప్రస్తుతం తెలంగాణ చుట్టూ ముసురుకున్న చీకటి నేపథ్యాన్ని తెలంగాణవాదులు గుర్తుచేసుకోవటం గమనార్హం.

సర్కారు తీరుపై పోటెత్తిన తెలం'గానం'

తెలంగాణ ఉద్యమంతో బంధం పెనవేసుకోనివాళ్లు.. కనీసం చారిత్రక, సాంస్కృతిక, వారసత్వ అంశాలపైనే కాకుండా కనీసం భౌతిక వాస్తవిక అంశాలతో సంబంధంలేని వాళ్లు పాలకులుగా ఉంటే ఇటువంటి పరిణామాలే సంభవిస్తాయని రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చరిత్రకారులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలకు గత పాలకులపై ఆధిపత్యం చెలాయించాలనే యావ తప్ప తెలంగాణ మూలాలపై కనీస అవగాహనలేదని వారు విమర్శిస్తున్నారు. కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను రాచరికపు ఆనవాళ్లుగా గుర్తించటమే భావదారిద్ర్యానికి నిదర్శనమని చరిత్రకారులు మండిపడుతున్నారు. సీఎం రేవంత్ చర్యలు తెలంగాణ సమాజాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని మండిపడుతున్నారు. 'చార్మినార్ అంటే.. ఒక కట్టడం కాద ని, విశ్వనగరంగా ఎదిగిన హైదరాబాద్‌కు ఐకాన్' అని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే 'కాకతీయ కళాతోరణం అంటే.. ఒక నిర్మాణం కాదు.. సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకం' అని అభివర్ణించా రు. వీటిని తొలగించటం అంటే తెలంగాణ చరిత్రను చెరిపేయటమేనని వ్యాఖ్యానించారు.

# టీడీపీ కీలక నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

మొదటి పేజి తరువాయి



అమరావతి : ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తర్వాత విశ్రాంతి కోసం విదేశాలకు వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తిరిగి వచ్చారు. రాష్ట్రంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఫలితాలకు ఏర్పాట్లు సాగుతున్న నేపథ్యంలో తిరిగి వచ్చిన చంద్రబాబు.. బుధవారం పార్టీలోని కీలక నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో ప్రధానంగా కౌంటింగ్ డే ప్లాన్‌పై నేతలతో ఆయన చర్చించడం జరిగింది. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయంలో అధికార వైసీపీ మాటల యుద్ధం సాగిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు నేతలు, కార్యకర్తలకు సూచించారు. కౌంటింగ్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాలని నేతల్ని చంద్రబాబు కోరారు. ఇందుకోసం శుక్రవారం 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజక వర్గాల చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం కావాలని ఆయన నిర్ణయించారు. అలాగే జూన్ 1న జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వబోతున్నారు. ఈ రెండు కార్యక్రమాలు చాలా కీలకమని చంద్రబాబు భావిస్తున్నారు. అంతేగాక పోస్టల్ బ్యాలెట్ విషయంలో నెలకొన్న భిన్నాభిప్రాయాలు, అంచనాల నేపథ్యంలో కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు నిబంధనలపై ఇప్పటికే వైసీపీ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు విమర్శల్ని తిప్పికొట్టాలని నేతల్ని చంద్రబాబు ఆదేశించారు. వైసీపీ నేతలు ఓటమికి కారణాలు వెతుక్కుంటున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. అందుకే ఈసీ, పోలీసులపై విమర్శలు చేస్తున్నారని గుర్తు చేశారు. అటు కౌంటింగ్ రోజు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఈసీ, డీజీపీకి లేఖ రాయనున్నారు. రాష్ట్రంలో 175 సీట్లకు గానూ, 130 ఎన్నికల పరిశీలకులనే నియమించడం పట్ల చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం నుంచి ఉండవల్లి ఇంట్లోనే ఉంటూ కౌంటింగ్ ప్లాన్‌ను టీడీపీ అధినేత పర్యవేక్షించనున్నారని తెలుస్తోంది.

## ముఖ్యమంత్రి దృష్టి మొత్తం ఎన్నికల ప్రచారంపైనే ఉంది

హైదరాబాద్ : 'ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి నిన్నటిదాకా గోస పడ్డ రైతులు నేడు విత్తనాల కోసం పడిగాపులు పడుతున్నారు.. ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 4 వరకు క్యూలో నిలబడ్డా విత్తనాలు దొరకక వెతలు పడుతున్నారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా.. లేదా..' అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి దృష్టి మొత్తం ఎన్నికల ప్రచారంపైనే ఉందని, రాష్ట్రంలో రైతులు గోస పడుతున్నా ఆయన పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రికి ముందుచూపు కొరవడిందని, రాష్ట్రంలో పాలన పడకేసిందని అన్నారు. విత్తనాల పంపిణీని పర్యవేక్షించాల్సిన వ్యవసాయ మంత్రి జాడలేదని, ఎన్నికల ప్రచారంలో తిరగడమే తప్ప రాష్ట్రంలో ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో సీఎంకు తెలియదని కేటీఆర్ మండిపడ్డారు. సాగునీరు అందించడం చేతకాక పంటలు ఎండగొట్టారని, ఇప్పుడు విత్తనాలు అందించే విజన్ కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు లేదని విమర్శించారు.

కాంగ్రెస్ వచ్చింది కాటగలిసినం..

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తాము కాటగలిసినమని రైతులు వాపోతున్నారని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో పండుగలా సాగిన వ్యవసాయాన్ని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ఆగం చేసిందని విమర్శించారు. తమ హయాంలో ఏనాడూ ఏ రైతూ విత్తనాల కోసం ఇంత అవస్థ పడలేదని గుర్తుచేశారు. రంగారెడ్డి నుంచి కామారెడ్డి దాకా రైతులకు ఏమిటీ కష్టాలు, ఇంకెన్నిరోజులు ఈ కన్నీళ్లు? దేశం కడుపునింపే స్థాయికి ఎదిగిన తెలంగాణలో అన్నదాతకే తిండీతిప్పలు లేకుండా చేస్తారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అన్నదాతలను ఇంకా అరిగోస పెట్టకుండా వెంటనే విత్తనాల స్టాక్ తెప్పించి, బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. లేదంటే రైతుల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చవిచూడక తప్పదని హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ కవితకు మరో షాక్.. ఈడీ అనుబంధ చార్జిషీట్ పరిగణలోకి



మొదటి పేజి తరువాయి

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన చార్జి షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. అలాగే జూన్ 3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెట్టున్నారు. కాగా ఈడీ, సీబీఐ కేర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా ఇవాళ ఈడీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై నిన్న ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్డు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం హాట్ టాపిక్ గా మారింది.


## భారత్‌తో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించాం

మొదటి పేజి తరువాయి

పాక్ ఉల్లంఘించిందని ఆ దేశ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అన్నారు. కార్గిల్ యుద్ధానికి అప్పటి జనరల్ పర్వేజ్ ముషారఫ్ కారణమని పరోక్షంగా పేర్కొన్నారు. పాక్ తొలి అణు ప్రయోగం జరిగి 25 ఏళు పూర్తయిన సందర్భంగా ఆయన పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవాజ్ షరీఫ్ 1999 నాటి లాహోర్ డిక్లరేషన్ గురించి ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలను పాక్ ప్రభుత్వ ఛానల్ ప్రసారం చేసింది. "1998 మే 28న పాకిస్థాన్ ఐదు అణుపరీక్షలను నిర్వహించింది. ఆ తరువాత వాజ్‌పేయి గారు ఇక్కడికొచ్చి మనతో ఒప్పందం (లాహోర్ డిక్లరేషన్ ) కుదుర్చుకున్నారు. కానీ ఆ ఒప్పందాన్ని మనం ఉల్లంఘించాం. అది మన తప్పే" అని ఆయన వ్యాఖ్యానించారు. లాహోర్ వేదికగా భారత్, పాక్ మధ్య 1999లో కుదిరిన శాంతి ఒప్పందాన్ని లాహోర్ డిక్లరేషన్ అని అంటారు. ఇందులో భాగంగా ఇరు దేశాలు.. శాంతి నెలకొల్పాలని, ప్రజల మధ్య సంబంధాలు పెంపొందించాలని నిర్ణయించారు. ఆ తరువాత కొన్ని నెలలకే పాక్ ప్రభుత్వం జమ్మూకశ్మీర్‌లో కార్గిల్ జిల్లాలో చొరబాట్లకు తెరతీసింది. ఫలితంగా జరిగిన యుద్ధంలో పాక్ ఓటమి చవి చూసింది. అణు పరీక్షలు నిర్వహించకుండా ఉండేందుకు అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ పాక్ కు 5 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం ఇస్తానని ఆశ చూపినట్టు నవాజ్ షరీఫ్ అన్నారు. కానీ ఆ ఆఫర్ ను తాను తిరస్కరించినట్టు చెప్పారు. తన స్థానంలో ఇమ్రాన్ ఖాన్ ఉండి ఉండే బిల్ క్లింటన్ ప్రతిపాదనకు అంగీకరించి ఉండేవారని అభిప్రాయపడ్డారు. తనను పదవీచ్యుతుడిని చేసేందుకు దేశ నిఘా సంస్థ ఐఎస్ఐ పన్నిన కుట్రలో భాగంగానే అప్పట్లో కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఇమ్రాన్ ఖాన్ కు పీఎం పదవి కట్టబెట్టేందుకు ఐఎస్ఐ ఈ కుట్రకు తెరలేపిందన్నారు.


## ఎన్నికల తర్వాత ఫస్ట్ టైమ్ భేటీ కానున్న బాబు, పవన్..!

మొదటి పేజి తరువాయి



జూన్ 4వ తేదీన ఏపీలో ఏ పార్టీ అధికారం పీఠం దక్కించుకుంటుందో తెలియనుంది. దీంతో జూన్ 4న వెలువడనున్న ఫలితాలపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది..? నెక్స్ట్ ఏపీ ముఖ్య మంత్రి ఎవరూ అవుతారు..? వైసీపీ అధికారాన్ని నిలబెట్టు కుని జగన్ రెండో సారి ఏపీ సీఎం అవుతారా..? ఎన్డీఏ కూటమి పవర్‌లోకి వస్తుందా..? కూటమి గెలిస్తే సీఎం చంద్రబాబు అవుతారా..? పవన్ కల్యాణ్ అవుతారా..? అన్న చర్చలు ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా సాగుతున్నాయి. ఇదిలా ఉంటే, గెలుపు ఇటు వైసీపీ, అటు ఎన్డీఏ కూటమి ధీమాగా ఉన్నాయి. మేమే గెలుస్తామని.. ప్రమాణ స్వీకారాల తేదీలను సైతం పార్టీలు ఖరారు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఏపీ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకునుంది. ఈ నెల 31న టీడీపీ చీఫ్ చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భేటీ కానున్నారు. పోలింగ్ జరిగిన తీరు, ఎన్నికల అనంతరం రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలపై ఇరువురు నేతలు సమీక్షించనున్నారు. వీరితో పాటు 31న బీజేపీ నేతలు కూడా చంద్రబాబుని కలిసే అవకాశం ఉంది. దీంతో 31వ తేదీపై రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ భేటీలో బాబు, పవన్ కూటమి గెలిస్తే సీఎం ఎవరూ ఇతర ముఖ్య విషయాలు చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక, ఎన్నికల అనంతరం విదేశ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు ఇవాళ ఉదయమే హైదరాబాద్‌కు చేరుకున్నారు. 31న కీలక భేటీ ఉండటంతో నేడు (గురువారం) రాత్రికి అమరావతికి బాబు వెళ్లనున్నారు.

## శ్రీ మహా విష్ణు సమేత శ్రీ నాగలక్ష్మి అమ్మవారి కళ్యాణ మహోత్సవం






నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** శ్రీ మహా విష్ణు సమేత శ్రీ నాగలక్ష్మి అమ్మవారి కళ్యాణ మహోత్సవం మాజీ మార్కెటింగ్ యార్డ్‌చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బుధవారం ఉదయం 7 గంటలకు గణపతి పూజ, పుణ్య హవాచనం, రక్షక బంధన, అఖండ దీపారాధన, దీక్షాధారణ నవగ్రహ ఆరాధన మరియు.. శ్రీనాగలక్ష్మి అమ్మవారికి అభిషేకం, అలంకరణ, హారతి తధానంతరం శ్రీ సూక్త సహిత సర్వదైవత్వ పరమాత్మక హెూమం తో పాటు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించరు అనంతరం మహావిష్ణు సమేతశ్రీ నాగలక్ష్మి అమ్మవారి శాంతి కళ్యాణ మహెూత్సవం జరిగింది అనంతరం ఆలయ ప్రాంగణం నందు పెద్ద ఎత్తున ఉదయం 11 గంటల నారాయణ సేవ తో పాటు..అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించరు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు గ్రామ ప్రజలు తరలించి వచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు అమ్మవారి కరుణ కటాక్ష మోక్షాంతోపాటు అమ్మవారి కృపకు పాత్రులు శ్రీ మహావిష్ణు సమేత శ్రీ నాగలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు.. ఏఎంసీ మాజీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ అండ్ బ్రదర్స్

## ముంపు ప్రాంతాల రక్షణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.






ఏటూరునాగారం(ప్రాజెక్ట్ నగర్)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: జిల్లాలోని ముంపు ప్రాంతాల రక్షణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం గోవిందరావు పేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి షభరిష్ తో కలిసి సందర్శించి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత వర్షం కాలంలో కురిసిన భారీ వర్షాలను అంచనా వేసి ప్రాజెక్ట్ నగర్ గ్రామం ముంపుకు గురి కాకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై గ్రామస్తులతో మాట్లాడారు, వాటికి సంబంధించిన పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేసి తమకు వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం వెంటనే పనులు ప్రారంభం ఔతాయని, ఎవరు అదోళన చెద్దవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ కే.నారాయణ, గోవిందరావు పేట మండల డి ఈ సి హెచ్ శ్రీనివాస్ , తాడ్వాయి మండల డి ఈ సదయ్య , ఏ ఈ హర్షద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు .

## ప్రాథమిక ఆరోగ్య2కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



ఏటూరునాగారం(మంగపేట) **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: జిల్లా వ్యాప్తంగా టీకాల నిర్వహణ, అనంతరము ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారాంతపు రివ్యూ మీటింగ్ నిర్వహించాల్సిందిగా, డిఎంఅండ్ హెచ్వోఆదేశాలుఉన్నందున, మంగపేటలో నిర్వహిస్తున్న వీక్లీ మీటింగ్ కి,డి ఎం అండ్ హెచ్ వో కమలాపూర్లో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి, ఆశలకు ప్రోగ్రామ్స్ సంబంధించి తగు సూచనలు చేసిన తర్వాత మీటింగ్ కి హాజరైనారు. మీటింగ్లో ముఖ్యంగా ఈరోజు అప్డేట్ చేయాల్సిన 29 టీకా లబ్ధిదారుల వివరాలను సబ్ సెంటర్ వారిగా రివ్యూచేయగా,18 మందికి అప్డేట్ చేసినట్లు మిగతా 11 మందికి ఇంకా డ్యూటీ ఉన్నదని అందరూ ఏఎన్ఎంలు తెలియపరిచారు. అదే విధంగా గర్భిణీ స్త్రీలు నమోదు ప్రతి సబ్ సెంటర్ ఏఎన్ఎం టార్గెట్ కూడా 32 కు గాను 34 మంది గర్భిణీ స్త్రీలను నమోదు చేయడం జరిగింది అనితెలియపరిచారు. తర్వాత టీ బి, బీపీ అసంక్రమిత వ్యాధులకు సంబంధించిన పేషెంట్ల కు అందుతున్న ట్రీట్మెంట్ వివరాలను కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది. సాధారణంగా



మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య సిబ్బంది తమ, తమ జాబ్ చార్ట్ కు అనుసంధాణంగా విధులు నిర్వహించాలి అని సూచించడం జరిగింది. అలాగే ఇంకొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభమయ్యే అవకాశంఉన్నందున,సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీస్ తో కోఆర్డినేట్ చేసుకొని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని సిబ్బందికి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైశాలి, డాక్టర్ వేణు, సిహెచ్ఓ సత్యవతి, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వనపర్తి లో ప్రారంభమైన రోడ్ల విస్తరణ పనులు!!

### ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** వనపర్తి పట్టణంలో సుమారు ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న రోడ్ల విస్తరణ పనులకు మోక్షం కలిగింది. ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాలతో బుధవారం జిల్లా కేంద్రంలో విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. గతంలో రోడ్ల విస్తరణలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో అసంపూర్తిగా పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో పట్టణ ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయని గుర్తించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు. కాంట్రాక్టర్లకు బకాయి సొమ్ము ఇప్పించేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేయడంతో ఈ మేరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్లకు డబ్బును మంజూరు చేసింది. మొత్తం రూ 25 కోట్ల డబ్బులను కాంట్రాక్టర్లకు ఇప్పించడంతో ఈ మేరకు బుధవారం వనపర్తిలో పెండింగ్ ఉన్నచోట్ల విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. త్వరలోనే పట్టణ ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలు ఇబ్బందులు ఎమ్మెల్యే కృషితో తొలగనున్నాయి. ఎన్ని రోజులు ఎమ్మెల్యే మెఘారెడ్డి విస్తరణ పనులు చేపట్టడం లేదని వాదించిన ఇతండవాదులకు ఇదో చెంపపెట్టు నిదర్శనం ఈ పనులను వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ పరిశీలించారు వనపర్తి లో అసంపూర్తిగా ఉన్న రోడ్ల విస్తరణ పనులను పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు ,ప్రజల ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అందరూ మెచ్చేలా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తికానున్నాయని తెలిపారు,



# కీర్తిశేషులు మాజీ బీసీ ఎమ్మెల్యేల పట్ల చిన్నచూపు తగదు

## అఖిలపక్ష ఐక్యవేదిక ఆరోపణ



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** వనపర్తి నియోజకవర్గం లోని మాజీ ఎమ్మెల్యే లు, మాజీ మంత్రులు ఒకే వర్గానికి జయంతి వేడుకలు వర్ధంతి వేడుకలు నిర్వహించడం విడ్డూరకరంగా ఉందని వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆరోపించారు, వనపర్తి నియోజకవర్గానికి మాజీ శాసనసభ్యులుగా కీర్తిశేషులు ఎమ్మెల్యేల అయ్యప్ప తో పాటు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బాలకృష్ణయ్య స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు బిసి వెనుకపడ్డ కులానికి చెందిన ముగ్గురు శాసనసభ్యులు ఈ నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేశారని అలాంటి బీసీ మాజీ శాసనసభ్యుల వర్ధంతి వేడుకలు జయంతి వేడుకలను ఎందుకు చేయడం లేదని సతీష్ యాదవ్ ప్రశ్నించారు, బిసి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు జయరాములు వర్ధంతి రోజు అఖిలపక్ష ఐక్యవేదిక స్వయాన ఆహ్వానం పంపించినప్పటికీ ఎందుకు ఎందుకు ఆ కార్యక్రమానికి వనపర్తి ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. బీసీ ఎమ్మెల్యేల పట్ల చిన్నచూపు చూస్తూ వారి జయంతి వర్ధంతి వేడుకలకు గైరాజా కావడం పట్ల యావత్ బీసీ సమాజం గాంర్రిస్తుందని ఆయన అన్నారు, జయరాములు వర్ధంతి రోజు వనపర్తి లో జరిగిన బీసీ సదస్సు విజయవంతం కావడంతో జీర్ణించుకోలేకపోతున్న ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు ఈనెల 28న మంగళవారం రోజు జరిగిన వనపర్తి మొట్టమొదటి ఎమ్మెల్యే సూరవరం ప్రతాపరెడ్డికి నివాళులు అర్పించిన తర్వాత ఒకరు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు జయరాములు వర్ధంతి చేసుకోవడం అనవసరమని ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నట్లు ఉందని అనడం చాలా విడ్డూరకరంగా ఉంది అని ఆయన ఆరోపించారు, ఇంకొకరు తమ అధ్యక్షుడు నివాళి అర్పించారని తెలిసి, ఎందుకు వెళ్లావు ఎవరు వేయమన్నారు పూల దండలు అని చేడా మడ ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు, అయితే ఐక్యవేదిక తరపున ప్రతి ఒక్కరికి జయంతి వేడుకలు వర్ధంతి వేడుకలు నిర్వహిస్తామని సతీష్ యాదవ్ పేర్కొన్నారు,. మేము వనపర్తి ఎమ్మెల్యేలను అందరిని సమానంగా చూస్తామని మాకు వర్గాలు బేధాలు ఉండవన్నారు, కానీ మాజీ ఎమ్మెల్యేల ను కనీసం గుర్తుంచుకోలేని మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఆయన ఈ సందర్భంగా అన్నారు, నిన్న మొన్న సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం మాత్రమే పెట్టి ఆయనకు ఒక్కరికి మాత్రమే వర్ధంతి వేడుకలు జయంతి వేడుకలు వేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు,ఆయన తో పాటు మిగతా కీర్తిశేషులు అయిన ఎమ్మెల్యేల విగ్రహాలు పెట్టి వారికి కూడా నివాళులు అర్పించడం మీ బాధ్యత కాదా..? మీరు గుర్తించని ఎమ్మెల్యేల బాధ్యత మేము తీసుకుని వారి విగ్రహాలు పెట్టాలని వారికి నివాళులర్పించాలని కోరితే అది తప్పా? అని ఆయన సూటిగా అడిగారు,నీతి నిజాయితీపరులైన బీసీ మాజీ ఎమ్మెల్యేలు స్వర్గీయ అయ్యప్ప , మరియు జయ రాములు , డాక్టర్ బాలకృష్ణయ్య . వనపర్తికి ఎంతో సేవ చేశారని ఆ విగ్రహాలు పెట్టాలని గత నాలుగు సంవత్సరాలుగా మేము పోరాడుతుంటే పార్టీలు అంటగట్టి వారిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు, డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహం ఒక్కరిదే పెట్టి మీ కుహనా బుద్ధిని ప్రదర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జయ రాములు పేరు మీద ఉన్న గెస్ట్ హౌస్ తీసివేసి మీయొక్క అహంకారాన్ని నిరూపించుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, పేద ఎమ్మెల్యే, నిజాయితీగల ఎమ్మెల్యే, తాను తప్ప తన వారిని ఎవరిని రాజకీయంలోకి రాకుండా నిజాయితీ ప్రదర్శించుకున్న స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బీసీ నాయకుడు జయరాములు వర్ధంతి చేసుకోవడమే తప్పా? మీరు గుర్తించని, మీరు చేయలేని పనిని మేము అఖిలపక్షం తరపున నిర్వహిస్తే అక్కసు వెలబుచ్చుతారా? అని ఆయన తీవ్రంగా విమర్శించారు, లేదా బీసీలు ఏకమవుతున్నారని భయపడుతున్నారా? అన్నారు, వనపర్తికి సేవ చేస్తే మంచిదే కానీ వనపర్తి నాశనం చేస్తే మంచిది కాదు కదా? ప్రజలేమి పిచ్చోళ్ళు కారు అన్ని చూస్తున్నారు అన్నిటికీ ఎప్పటికప్పుడు కర్రు కాల్చి వాత పెడుతున్న సంగతి గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు, ఎన్నికలలో బీసీలను వాడుకుని వారిపై పెత్తనం చేసే సహించేది లేదని హెచ్చరించారు, బీసీలను కించపరిస్తే మాత్రం ఊరుకునేదే లేదని అన్నారు, ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు అంతా అగ్రవర్ణాల ఉన్నారని, కాబట్టి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలకు ముందే కుల గణన చేసి దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని, ఉమ్మడి జిల్లాలోని ఐదు జడ్పీ చైర్మన్లు ఇతర జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎక్కువ శాతం బీసీల కేటాయించాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ లకు ,అగ్రవర్ణాలలో కోమటి, రెడ్డి, బ్రాహ్మణ, కులస్తులకు కూడా వారి దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు,

# కాచనపల్లి అమరవీరుల ఆశయ సాధనలో అంకితమవుదాం

### గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ.





బయ్యారం**(గౌతమ్ న్యూస్ ):** భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం రక్త తర్పణ చేసిన కాచనపల్లి అమరవీరుల ఆశయ సాధనలో అంకితం అవుతామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. కాచనపల్లి అమరవీరుల 33 వ వర్ధంతి సందర్భంగా గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి కాచనపల్లి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం పూలతో నివాళులు అర్పించడం జరిగింది.

**ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌని వారు మాట్లాడుతూ.......**

రాజ్యం బూటకపు ఎన్కౌంటర్లు చేయిస్తుందనటానికి సజీవ ఉదాహరణే గొందిగూడెం, కాచనపల్లి లలో చేసిన బూటకపు ఎన్కౌంటర్లని, ఆ ఎన్కౌంటర్లో వృద్ధుడిగా ఉన్న కోటన్న,




గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉన్న చింతా లక్ష్మి, టేకులపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా ఉన్న నోముల పరశురాములు, రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా ఉన్న నంబూరి సీతారామారావు, గర్భవతి అయిన తన భార్య సుశేనా లను అత్యంత కిరాతకంగా, దుర్మార్గంగా చిత్రహింసలకు గురి చేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. కాచనపల్లి ఎన్కౌంటర్ జరిగి 33 ఏళ్ళు అవుతున్నా ఇప్పటికీ తమ త్యాగాలు మన బాధ్యతను గుర్తు




చేస్తున్నాయని వారు అన్నారు. అంతకంటే ముందు, 1969లో ఇదే రోజున నక్సల్బరీ పొలికేకతో ముందుకొచ్చిన భారత విప్లవోద్యమ తొలి అమరులు బత్తుల వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, బిజ్జ వెంకన్న లను కూడా బూటకపు ఎన్కౌంటర్లో రాజ్యం హత్య చేసిందని వారు తెలిపారు. త్యాగానికి కొలమానం బలిదానం మాత్రమేనని, ఆ కోవలోకి కాచినపల్లి అమరవీరులు, గొందిగూడెం అమరవీరులు, ముస్మీ, లడాయి గడ్డ, రోల్లగడ్డ, అనేకమంది అమరవీరులు వస్తారని వారు కీర్తించారు. ఇటువంటి త్యాగాలతో దేశ విముక్తిని వారు కోరుకున్నారని, ఈ విముక్తి కోసం జరిగే పోరులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాల్సిన సందర్భం ఆసన్నమైందని వారు తెలిపారు. విప్లవద్యమంలో అమరులైన కాచన పల్లి అమరవీరులకు, గొందిగూడెం అమరవీరులకు విప్లవ జోహార్లు వారు తెలియజేశారు. వారి ఆశయ సాధనలో పయనించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు రామగిరి బిక్షం, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం,పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ నాయకులు బీరెడ్డి సంగన్న, కూనూరి యుగేందర్, వీరబోయిన ఐలయ్య,ఏనుగుల మురళి, కొదుమూరి నాగేశ్వరరావు, చల్ల సత్యం, సోమారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశానంటిన కూరగాయల ధరలు

## సామాన్యుడికి కూరగాయలు చేదు




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** మండుతున్న ఎండలకు ఆకుకూరలు కూరగాయల ధరలు ఆకాశానంటాయి మార్కెట్లో ధరలు విపరీతంగా పెరగడంతో రేకార్డు తే తేగాని డొక్కాడని సామాన్య ప్రజలు వ్యవసాయ కూలీలు ఆకుకూరలు కూరగాయలు తినడానికి భయపడుతున్నారు, వనపర్తి కొత్తకోట ,పెబ్బేర్, నాగర్ కర్నూల్ కొల్లాపూర్, సింగోటం, పెద్దకొత్తపల్లి, తదితర ప్రాంతాలలో వారాంత పు సంతలో వ్యాపారస్తులు ఎండిపోయిన ఆకుకూరలు కూరగాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు, ఇందుకు కారణం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం ఒక సమస్య అయితే మరో పక్క కూరగాయల తోటలు ఎండకు నీళ్లు లేక ఎండిపోతున్నాయని రైతులు వ్యాపారస్తులకు మొరపెట్టుకుంటున్నారు, రైతులు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి ఆకుకూరలు కూరగాయల తోటలు పెట్టుకొని



జీవిస్తున్న తరుణంలో ఒకపక్క మండుతున్న ఎండలతో ఆకుకూరలు కూరగాయల సాగుకు అవసరమైన సాగునీరు సకాలంలో అందకపోవడంతో ఆకుకూరలు కూరగాయల తోటలు ఎండకు మాడి మసైపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సరైన ధర లేకపోవడమే కాక క్రిమిసంహారక మందులు పెట్టుబడులు రోజురోజుకు పెరిగిపోవడం మూలంగా ఆకుకూరల కూరగాయల తోటల పెంచుతున్న రైతులు మార్కెట్లో వ్యాపారస్తులకు ఎక్కువ ధరకు విక్రయించుకోవలసిన పరిస్థితి వస్తుందని అందుకే మార్కెట్లో కూరగాయలు ఆకుకూరలు కలలు విపరీతంగా పెరుగుతున్నాయని వ్యాపారస్తులు అంటున్నారు, అమ్మడానికి పోతే అడవి కొనడానికి పోతే కొరివి అనే విధంగా రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైంది, ఈ మధ్యకాలంలో మార్కెట్లో కూరగాయలు ఆకుకూరల ధరలు ప్రజలకు అందరిని ద్రాక్షగా తయారయ్యాయి, వారం రోజుల వ్యవధిలో కూరగాయల ధరల వివరాలు ఒకసారి చూస్తే కిలో టమాట 20 రూపాయల ఉన్న టమాట అమాంతం కేజీ 50 రూపాయలకు పెరిగింది, అదేవిధంగా 50 రూపాయలు ఉన్న పచ్చిమిర్చి 120 రూపాయలకు కేజీ ధర పలుకుతుంది, అదేవిధంగా బంగాళదుంప కేజీ 40 రూపాయలు ఉండగా 80 రూపాయల ధర మార్కెట్లో పలుకుతుంది, వీటితోపాటు బీరకాయ, దొండకాయ, క్యాలీఫ్లవర్, క్యాప్సికం, క్యారెట్, బీట్రూట్ ధరలు కూడా కేజీ ?100 కు తక్కువ లభించడం లేదు, ధరల మీద ధరలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం ధరల నియంత్రణ కోసం ఆకుకూరల కూరగాయల తోటల వ్యవసాయ దారులకు రైతులకు సరైన ప్రోత్సహి ఇవ్వకపోవడమే మార్కెట్లో కూరగాయల ధరలకు డిమాండ్ పెరుగుతుంది, ప్రతి సంవత్సరం సామాన్యుడు తినడానికి తిండికి నోచుకోలేకపోతున్నారు, ఒకపక్క కూరగాయల ధరలతో పాటు మార్కెట్లో చికెన్ ధరలు కూడా అమాంతం పెరిగి ప్రజల నడ్డి విరుస్తున్నాయి, ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలకు త్రాగునీరు సాగునీరు దొరకక ప్రజలు తల్లడిల్లుతున్న సమయంలో పండ్ల తోటలు కూరగాయల తోటలు సాగునీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు, పండించిన పంటకు డిమాండ్ పెరగడం వల్లనే మార్కెట్లో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారస్తులు అంటున్నారు, దీనికి తోడు వారాంత సంతల్లో కూరగాయలు వ్యాపారస్తులు తూకాలలో మోసాలకు పాల్పడుతున్నారని సంబంధిత తూనికల కొలతల అధికారులు అక్రమంగా మామూళ్లు దండుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ప్రతి వారంతా సంతల్లో వ్యాపారస్తులు నిలువు దోపిడికి గురి చేస్తున్నా కూడా సంబంధిత అధికారులు తూకాల్లో జరుగుతున్న మోసాలను అరికట్టలేకపోతున్నారని విమర్శలుస్తున్నాయి, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంతల్లో జరుగుతున్న మోసాలను అరికట్టాలని పెరుగుతున్న కూరగాయల ధరలను తగ్గించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.

## గడువు లోపు ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండాలి.



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, గడువులోపు ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డీఈవో పాణిని, ఐటీడీఏ డీడబ్ల్యూ పొంచం లోతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత గడువులోపు పూర్తిచేయాలని , ఏకరూప దుస్తులు గడువులోపు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, సుందరీకరణ పనులు పూర్తయ్యాయని, మిగతా పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతుల పనులను సకాలంలో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రధానంగా పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశం లో డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన్, డిసిపిఓ ఓంకార్, ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

## పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి.





ఏటూరునాగారం(కన్నాయిగూడెం) (**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఉపాధి హామీ పథకం పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేసి పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కన్నాయిగూడెం మండలం ఐలాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరు పట్టిక, పని



ప్రదేశంలో త్రాగునీరు, నీడ, తదితర మౌలిక సదుపాయాల కల్పన పైవివరాలు అడిగితెలుసుకున్నారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఐలాపురం గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులకు జీవన ఆర్థిక పరిస్థితి ఏవిధంగామెరుగుపరచుకోవాలో పలు సూచనలు చేశారు. ఐలాపురం గ్రామంలోని భీమ్ చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న గిరిజన పాఠశాలను, ఐటీడీఏ ఆశ్రమం పాఠశాలల పరిస్థితులను పరిశీలించి వచ్చే విద్యా సంవత్సరంలోపు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని, గ్రామంలో పారిశుధ్య పనులు నిరంతరం జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ఏటూరునాగారం(ఊరట్టం)(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఊరట్టం గ్రామ సమీపంలో ఉన్న తూముల వాగు వద్ద కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ తో కలిసి ముంపు ప్రాంతమైన ఉరట్టం గ్రామాన్ని పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని ఊరటం గ్రామ సమీపంలో ఉండే తూముల వాగు కోతకు గురి అవుతుండడంతోఈప్రాంతంలో సిసి వాల్ నిర్మించాలని వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట కరకట్ట నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ కార్యనిర్వాహక అధికారి కె నారాయణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, తాడ్వాయి మండల డి ఈ సదయ్య, ఏ ఈ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అభయ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం హనుమాన్ జయంతి ఆహ్వానం

నందిగామ(**గౌతమ్ న్యూస్ ):** హనుమాన్ జయంతి సందర్భంగా 31-05-2024/01-06-2024 కార్యక్రమాలు సుప్రభాతం సాముహిక హనుమాన్ చాలీసా పారాయణం తీర్థ ప్రసాదం





వినియోగం 108 కలశాభిషేకం బాలభోగ వినియోగం హెూమాద్రి కత్రవు గోపూజ వేద పండితుల అర్చక స్వాముల ఆధ్వర్యంలో అభయ వీరాంజనేయ స్వామి వారికి సహస్రనామాలతో లక్ష మల్లెల అర్చన జరుగును ఇట్లు శ్రీ అవయ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం కమిటీ ఆంజనేయాది పల్లగిరిగట్టు నందిగామ ఎన్టీఆర్ జిల్లా

# అసైన్డ్ భూముల సంగతి ఏమైనట్టు

## యాజమాన్య హక్కులకు రైతుల డిమాండ్!!

## నిషేధిత జాబితా నుంచి తొలగించండి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో 1950 నుంచి అసైన్డ్ భూముల సమస్యలను పాలక ప్రభుత్వాలు పరిష్కరించకపోవడం తో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది అసైన్డ్ భూముల రైతులు యజమాని హక్కులతో పాటు భూములు అమ్మడం కొనడం వంటి వెసలు బాటు కల్పించకపోవడంతో రైతులు బ్యాంకులనుంచి కూడా రుణాలు పొందలేక అష్ట కష్టాలకు గురవుతున్నప్పటికీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలపాటు అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ పేరుతోన రైతులకు పూర్తిగా యజమాని హక్కులు కల్పిస్తామని అసెంబ్లీ సమావేశాలలో చట్ట సవరణ చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికీ ఒక్క



అడుగు కూడా ముందుకు పడలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాలయాపన చేస్తూ మొక్కుబడిగా క్యాబినెట్ సమావేశాలలో అసెంబ్లీ సమావేశాలలో అసైన్డ్ భూముల పైన నిరుపేద రైతులకు పూర్తి సర్వ అధికారాలు కల్పిస్తామని ఎందుకోసం ఇతర చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు నీటి బుడగల్లాగా మిగిలిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు, 1977 సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ ఎంతో సంకల్పంతో భూమిలేని నిరుపేద రైతులకు మిగులు భూములను అసైన్డ్ భూములను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అప్పట్లో పి ఓ టి యాక్ట్ 1977 చట్టం ప్రకారం అసైన్డ్ భూములను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు ఎలాంటి భూమి లేని నిరుపేద రైతులకు భూముల కేటాయింపులకు జరిగింది, 1954 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో 13 లక్షల మందికి 22 లక్షల ఎకరాల భూమి అసైన్డ్ పట్టాలు జారీ చేశారు, అసైన్డ్ కమిటీల ద్వారా దశలవారీగా పంపిణీ జరిగినప్పటికీ అట్టి భూములపైన రైతులకు పూర్తి హక్కులు లేకుండా మంజూరు చేసిన అసైన్డ్ భూములకు ఇప్పటివరకు ప్రభుత్వాలు సర్వ అధికారాలు హక్కులు కల్పించలేకపోతున్నాయని విమర్శలు వస్తున్నాయి, అసైన్డ్ చట్టం ప్రకారం 20 సంవత్సరాల పాటు పూర్తిగా అనుభవించిన రైతులకు అట్టి అసైన్డ్ భూముల పై పూర్తి యజమాని హక్కులు ఉంటాయని అట్టి భూములను అమ్మడం కొనడం చేసే అధికారం కూడా ఉన్నట్లు ఆ చట్టంలో ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చట్టాలు చెత్తబుట్టిలో మగ్గుతున్నాయని విమర్శలు వస్తున్నాయి, పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు కూడా సర్వ అధికారాలు కల్పిస్తామని సమాన పరిహారం అందిస్తామని మాది ముఖ్యమంత్రి కేసీఆర్ పదే పదే చెప్పినప్పటికీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు చెందిన నాలుగు లక్షల 79 వేల మంది రైతులకు ఐదు లక్షల 63 వేల ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించారు, అదేవిధంగా ఎస్టీలకు మూడు లక్షల ఎనిమిది వేల మంది రైతులకు ఆరు లక్షల 67 వేల అసైన్ భూములను కేటాయించారు, బిసి కులాలకు చెందిన రైతులకు 6 లక్షల14 వేల మంది రైతులకు 7,90,000 ఎకరాల భూమి పంపిణీ చేశారు, మైనార్టీల విషయానికొస్తే 37వేల మంది రైతులకు 54 వేల 625 ఎకరాలు అసైన్డ్ భూములు పంపిణీ చేశారు, ఓసీ లకు లక్ష ఐదువేల మంది రైతులకు గాను 1,42,000 ఎకరాల భూములు కేటాయించినట్లు ప్రభుత్వ లెక్కల ప్రకారం తేలింది, ఇందులో 84 వేల ఎకరాల భూమి చేతులు మారి ఇతరుల చేతుల్లో ఉన్నట్లు ప్రభుత్వం లెక్కల ద్వారా తెలుస్తుంది, రాష్ట్రంలో అసైన్డ్ భూముల పై గత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి నిర్భేదలకు కల్పించాలని ఆలోచనతో అసైన్డ్ భూముల పగలయింపు నిషేధిత చట్టం 1977 పిఓపి యాక్ట్ చట్టాన్ని కచ్చితంగా సవరణ చేయాలని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టడం జరుగుతుందని చెప్పడం వరకే తప్ప ఆచరణలో అమలు కాలేదని రైతులు అంటున్నారు, రోజురోజుకు భూముల ధరలు రెక్కలు రావడంతో భూములపై అనుభవించే హక్కు సాగు హక్కులు కల్పించకపోతే ఎలాంటి ప్రయోజనం రైతులకు ఉండదని రైతులు భావిస్తున్నారు, భూమి లేని నిరుపేద రైతులు అసైన్డ్ భూములను నమ్ముకుని వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నప్పటికీ ఇతర రాష్ట్రాలలో అసైన్డ్ భూములపై పూర్తి సర్వ అధికారాలు కల్పించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం రైతుల సమస్యలు అసైన్డ్ భూముల సమస్యల పై మీనా వేషాలు లెక్కిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, 9 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా నిలబడిన అసైన్డ్ భూముల సమస్యను ప్రసంగాలు ప్రకటన వరకే పరిమితం చేసిందని గత ప్రభుత్వం అసమర్థత వల్ల అసైన్డ్ భూముల రైతులు తమ తమ భూములపై బ్యాంకుల పంట రుణాలు కూడా మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తెలిసి తెలియక కొనుగోలు చేసిన అసైన్డ్ భూములను భూమిలేని నిరుపేద రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని చెప్పిన గత ప్రభుత్వం ఆచరణలో అమలు చేయలేదు, గత ప్రభుత్వ అసమర్థత వల్లనే అసైన్డ్ భూములు ఇతరుల చేతులు అన్యాక్రాంతానికి గురైనట్లు రెవెన్యూ అధికారులు అంటున్నారు, రాష్ట్రంలో భూమి లేని నిరుపేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో ప్రభుత్వ భూములను మిగులు భూములతో పాటు ఇనాం భూములను కూడా పేద రైతులకు పంపిణీ చేయాలని గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూములపై సర్వ అధికారాలు కల్పించాలని రైతులకు డిమాండ్ చేస్తున్నారు, ఇటీవల రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి ముఖ్యంగా రాష్ట్రంలో తరతరాలుగా అనుభవిస్తున్న అసైన్డ్ భూముల పైన సర్వ అధికారాలు కల్పించాలని తెలిసి తెలువక కొనుగోలు చేసిన పేద రైతులకు అసైన్డ్ పట్టాలు జారీ చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అసైన్డ్ భూములు ధరణి పోర్టల్ లో నిషేధిత జాబితాలో ఉన్నాయని బ్యాంకులు కూడా రుణాలు ఇవ్వకపోవడం వల్ల పేద రైతులు భూమిని నమ్ముకుని జీవిస్తున్నా వేలాది మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు, అసైన్డ్ భూములతో పాటు రెవెన్యూ కార్యాలయంలో గత పాత రికార్డులు కనుమరుగైపోయాయని సేత్వార్, పహానిలు, గ్రామ నక్ష, టిప్పన్, తోపాటు ఆరో ఓ ఆర్ రికార్డులు కూడా అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు భూముల సమస్యల పట్ల ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ చివరకు ప్రాణాలు బలి కొంటున్నారని విమర్శలు వస్తున్నాయి, రెవెన్యూ అధికారుల అసమర్థత నిర్లక్ష్యం అవినీతి మూలంగా రాష్ట్రంలోని రెవెన్యూ కార్యాలయంలో పాత రికార్డులు కనిపించకుండా చేశారని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా ప్రభుత్వం అసైన్డ్ భూముల సమస్యతో పాటు పట్టా భూముల సమస్యలను రైతు సమస్యలపై ప్రత్యేక చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు,

# దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వెంటనే మూసివేయాలి

## ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్ ):** స్థానిక ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర మరియు పర్యావరణ ఉద్యమకారుడు గత పది సంవత్సరాలుగా సిమెంట్ ఫ్యాక్టరీ అరాచకాల మీద గల్లి నుండి ఢిల్లీ దాకా పోరాడుతున్న యువ నాయకులు పసుపులేటి సురేష్ బాబు మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి ట్రెజరర్ కేంద్ర ప్రభుత్వ ఆహార పంపిన సలహా మండలి సభ్యులు రిజ్వాన్ అహ్మద్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ తదితరులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పూర్తిగా పర్యావరణ పరిరక్షణ చట్టాలను ఉల్లంఘిస్తూ అధికార పార్టీలు అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటే ఈ మాత్రం పర్మిషన్ లేకుండా పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 అటవీ పరిరక్షణ చట్టాలను ఉల్లంఘిస్తూ గత పది సంవత్సరాలుగా డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ హుజూర్నగర్ నియోజకవర్గంలో పాలకీడు మండలం మహంకాళి గూడెం గ్రామంలో గ్రామ శివారులోని ఫారెస్టులో ఏమాత్రం అనుమతులు పాటించకుండగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కాలుష్య నియంత్రణ మండలి మరియు జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ గత పాలకుల అండకండతో అధికారులు పూర్తిగా అవినీతిపరులకు వత్తు పలుకుతూ పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతున్న పసుపులేటి సురేష్ ని చంపడానికి అనేక రకాల కుట్రలు పన్నారు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పర్యావరణ పరిరక్షణ కోసం ముందు వరుసలో ఉంటానని అందుకోసం ప్రకృతి నా పరిపాలన సహకరిస్తుంది అనేక సందర్భాలలో ప్రకటించడం జరిగింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసి ఇప్పటివరకు డెక్కన్ సిమెంట్ సంస్థ చేసిన దోపిడీ అక్రమాలు అన్యాయాల మీద సమగ్ర విచారణ జరిపించి సంస్థలు వెంటనే మూసివేసి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు కూడా ఆలోచించి సమస్త పరిధిలోని జీవవైవిధ్యం మరొక 100 సంవత్సరాలకు అయినా కూడా బాగుపడని విధంగా పూర్తిగా సర్వనాశనం చేశారు వేలాది కోట్ల రూపాయలు సంపాదిస్తూ పర్యావరణ ఉద్యమకారులను చంపేయాలని చూస్తున్నాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కాలుష్య పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి భవిష్యత్తులో తెలంగాణ కాలుష్య కసార సమాధిగా మారకుండా ఉండడానికి సంపన్నమైన తెలంగాణ నిర్మాణం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సిమెంట్ ఫ్యాక్టరీల అనుమతులపైన సమగ్ర విచారణ జరిపించి రాష్ట్రంలో జీవవైవిధ్యాన్ని భూసారవంతాన్ని పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవలసిందిగా పర్యావరణ పరిరక్షకుడు నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక తెలంగాణ అమరవీరుల సాధకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకొని భూములు కోల్పోయిన రైతులకు మరియు అటవీ భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనపరచుకొని డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ మీద తగిన చరిమానాన్ని విధించి ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజలకు ప్రభుత్వం జవాబుసారధనంగా ఉండాలని ఇంతటి అవినీతికి కారకులైన దీనికి సహకరించిన రాష్ట్ర అటవీశాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులందరి తక్షణమే అరెస్టు చేసి సమగ్ర న్యాయ విచారణ జరిపించి వారి అక్రమ ఆస్తులు మొత్తం కూడా జప్తి చేసి తక్షణమే వారి ఆస్తుల మీద సిబిఐ ఎంక్వయిరీ చేయించి పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందు వరుసల నిలవాలని ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం విజ్ఞప్తి చేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయనట్లయితే భవిష్యత్తులో మేధావులను న్యాయ నిప్పులను పర్యావరణ ఉద్యమకారులను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని సిమెంట్ ఫ్యాక్టరీ ఎదురుగా భారీ ధర్నాలు చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు ఇందుకోసం మీడియా మిత్రులు తెలంగాణ సమాజం అన్ని రాజకీయ పార్టీలు పర్యావరణ ఉద్యమ సంస్థలు పర్యావరణ ప్రేమికులు ప్రజలు ప్రతి ఒక్కరూ మాకు సహకరించవలసిందిగా పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నారు సురేష్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక భద్రత కల్పించి వారి కుటుంబానికి సరైన రక్షణ కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

# గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (**గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం కలెక్టరేట్ : ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి సంబంధిత అధికారులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 8875 మంది పరీక్షలు హాజరుకానున్నారని, ఇందు కుగాను జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోఅభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని





అధికారులను ఆదేశించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను తరలించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎటువంటి గందరగోళానికి గురి కాకుండా కాకుండా ఒక ప్రధాన గేటు ద్వారానే పరీక్షా కేంద్రం లోపలకు వెళు ్ళ విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు.జూన్ 9 న 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించాలని, 10 గంటలకి పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు ముసివేయ్యాలని ఆదేశించారు. అభ్యర్థులు బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ ఫోన్లు మరియు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు పరీక్ష కేంద్రాలలోనికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తే ఎలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పటిష్టమైన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, కేంద్రాల వద్దకు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల కిటికీలు వద్ద నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఈ విధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజ్ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపర్డెంట్లు సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీందర్ నాథ్, టి జి పి ఎస్ సి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జగన్మోహన్ రాజు, డి.ఎస్.పి రెహమాన్, కలెక్టరేట్ సూపర్డెంట్ తిరుమల చారి, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్పాట్ బృందాలు మరియు రూట్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

# విభజన గోస

## (విశ్లేషణ)

సుదీర్ఘ ప్రజా ఉద్యమాలతో సిద్ధించిన తొలి భాషా ప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ విభజన స్వాతంత్ర్యానంతర దేశ చరిత్రలో విషాదంకాగా, నాడు కేంద్రం ఇచ్చిన విభజన హామీలు పదేళ్లయినా ఇప్పటికీ పెండింగ్‌లోనే మగ్గడం పార్లమెంట్‌కు, చట్టానికి పాలకులు చేసిన అవమానం. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తీరని ద్రోహం. పునర్వ్యవస్థీకరణ చట్టంలో పొందుపర్చిన హామీలకు పదేళ్ల కాలపరిమితి విధించగా, ఆ గడువు జూన్ 2 తో ముగుస్తోంది. అప్పటితో చట్టంలోని ఆ భాగం చెల్లని చీటీ అవుతుందా, లేదంటే గడువు పొడిగిస్తారా అనేది కేంద్రం చేతిలో ఉంది. ఇప్పుడున్న మోడీ కేబినెట్ అత్యవసర ఉత్తర్వు (ఆర్డినెన్స్)తో గడువు పొడిగించొచ్చు. లేదంటే కొత్త ప్రభుత్వం కొలువుతీరాకైనా ఆర్డినెన్స్, పార్లమెంట్‌లో బిల్లు ద్వారా కాలపరిమితి పొడిగించొచ్చు. అన్ని విధాలుగా నష్టపోయిన విభజిత రాష్ట్రం కాలు కూడదీసుకొని నిలబడటం కోసమే పలు హామీలిచ్చారన్న వాస్తవాన్ని విస్మరించడం ద్రోహమే. హామీల్లో అతి ప్రధానమైనది ప్రత్యేక హోదా. అది ముగిసిన అధ్యాయమని మోడీ సర్కారు తేల్చేసింది. చట్టంలోనే జాతీయ హోదా కల్పించిన పోలవరం ప్రాజెక్టుపై కేంద్రానిది అన్నీ కిరికిరీలే. రెవెన్యూలోటు సర్దుబాటు తీరిగ్గా తొమ్మిదేళ్లకు క్లియర్ చేసింది. ఫీజిబులిటీ లేదని కడప ఉక్కుకు ఎగనామం పెట్టింది. రైల్వే జోన్ గాలిలో ఉంది. విద్యాసంస్థల ఏర్పాటు అరకొరే. పారిశ్రామిక కారిడార్లు, పెట్రో కెమికల్ ప్రాజెక్టులు, మెట్రో రైళ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు..అన్నీ దిగదుడుపే. చివరికి విభజన జరిగి దశాబ్దం గడిచినా రాజధాని లేని రాష్ట్రంగా 'ఖ్యాతి'కెక్కడం ఢిల్లీ ఏలికల చలవేనన్నది దాచినా దాగని సత్యం. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంచాయితీ పదేళ్లయినా పేరబెట్టడం కేంద్రంలో బిజెపి సర్కారు, రాష్ట్రంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాల వైఫల్యమే. విభజన చట్టంలోని తొమ్మిది, పది షెడ్యూళ్లలో పొందుపర్చిన 196 సంస్థల్లో పలు సంస్థలకు చెందిన ఆస్తుల పంపిణీ ఇంకా జరగలేదు. వందలాది ఉద్యోగుల పంపిణీ పెండింగ్‌లో ఉంది. ఆర్‌టిసి వంటి పెద్ద సంస్థల వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదు. దాదాపు రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎ.పి.కి రావాల్సి ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. రూ.8 వేల కోట్ల విద్యుత్ బకాయిలు తెలంగాణ నుంచి రావాలని ఎ.పి. సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. నీటి గొడవలు తెలిసిందే. కృష్ణా, గోదావరి ప్రాజెక్టులకు నీటి పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య తరచు ఉద్రిక్తతలు నెలకొంటున్నాయి. కానీ కేంద్రం సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించే బదులు విద్వేషాలు రెచ్చగొడుతోంది. పెత్తనాన్ని తన గుప్పెట్లోకి తెచ్చుకొని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. ఇది అత్యంత హేయమైనది. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం. అంతర్జాతీయ జల న్యాయ సూత్రాలలోని లోయర్ రైపేరియన్ రైట్స్ ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతాయి. వాటిని పరిరక్షించాల్సిందే. ఎ.పి. విభజన కాంగ్రెస్, బిజెపి కూడబలుక్కొనే చేశాయి. కాబట్టి హామీలు నెరవేర్చే విషయంలో ఆ రెండు పార్టీలకూ బాధ్యత ఉంటుంది. ఈ పదేళ్లూ కేంద్రంలో బిజెపినే అధికారం వెలగబెట్టింది. ఆ ప్రభుత్వమే విభజన హామీల తాత్సారానికి ప్రధాన ముద్దాయి. బిజెపి వంచనను నిలదీసి ప్రశ్నించే విషయంలో రాష్ట్రంలో తొలి ఐదేళ్లూ అధికారంలో ఉన్న టిడిపి, తర్వాతి ఐదేళ్లూ పాలన చేసిన వైసిపి అవకాశవాదంతో వ్యవహరించాయి. అందుకే విభజన జరిగి పదేళ్లయ్యాక కూడా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. ఎ.పి., తెలంగాణ మధ్య నీటి పంపకాలు, ఉద్యోగుల కేటాయింపులు, ఆస్తుల పంపిణీ.. ఇవన్నీ ఇరువురి మధ్య చర్చల ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని చట్టంలో పేర్కొన్నారు. మరికొన్ని రోజుల్లోనే ఆ గడువు ముగుస్తుందన్న ఆందోళనను కొందరు లేవదీశారు. ఈ విషయంలో బిజెస్తానని మొన్ననే తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఎన్నికల అనంతరం త్వరలో పి సహజంగానే ముందుంటుంది. రెండు రాష్ట్రాల మధ్య సమస్యలపై సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి చేఎ.పి.లో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం కూడా అటువంటి పంథానే అమలు చేయాలి. మాటల్లో మాత్రమే గాక చేతల్లోనూ అదే స్ఫూర్తితో రెండు రాష్ట్రాలూ కేంద్ర బిజెపి కుయుక్తులను తిప్పికొట్టాలి. తెలుగు ప్రజల ఐక్యతను నిలబెట్టాలి.

# ఏడో దశలో. 199 మంది అభ్యర్థులు నేరచరితులే !

## కోటీశ్వరులు 299 మంది



న్యూఢిల్లీ : లోక్‌సభకు జూన్ 1వ తేదీన జరిగే ఏడవ, చివరి విడత ఎన్నికల్లో 904 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) నివేదిక ప్రకారం వీరిలో 22% మంది%శొ% అంటే 199 మందికి నేర చరిత్ర ఉంది. ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో జరిగే ఏడో విడత ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థుల అఫిడవిట్లను ఎడిఆర్, నేషనల్ ఎలక్షన్ వాచ్ విశ్లేషించాయి. తుది దశలో బీహార్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, ఒడిషా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లోని 57 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

కేసుల స్వభావం

తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని 151 మంది (17%) అభ్యర్థులు తమ అఫిడవిట్లలో ప్రకటించారు. ఈ తరహా కేసుల్లో నేరం రుజువైతే ఐదు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల జైలుశిక్ష పడుతుంది. ఇవి నాన్ బెయిలబుల్ కేసులు. ఏడో దశలో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 13 మందికి శిక్షలు పడ్డాయి. తమపై హత్య కేసులు నమోదై ఉన్నాయని నలుగురు తెలిపారు. 27 మందిపై హత్యాయత్నం కేసులు, 25 మందిపై విద్వేష ప్రసంగాల కేసులు ఉన్నాయి. మహిళలపై నేరాలకు సంబంధించి 13 మంది అభ్యర్థులపై కేసులు ఉన్నాయి. వీరిలో ఇద్దరిపై అత్యాచారానికి సంబంధించిన ఆరోపణలు ఉండడం గమనార్హం.

పార్టీల వారీగా%శొ

%పార్టీల విషయానికి వస్తే%శొ% మిగతా పార్టీల కంటే బిజెపి నుంచే నేరచరితులు ఎక్కువగా బరిలో ఉన్నారు. బిజెపికి చెందిన 51 మంది అభ్యర్థుల్లో 23 మందిపై క్రిమినల్ అభియోగాలు ఉన్నాయి. వీరిలో 18 మందిపై మోపిన ఆరోపణలు తీవ్రమైనవి. ఆమ్‌ఆద్మీ తరఫున పోటీ చేస్తున్న 13 మందిలో ఐదుగురిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన తొమ్మిది మంది అభ్యర్థుల్లో ఏడుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. తృణమూల్ కాంగ్రెస్ తరఫున తొమ్మిది మంది పోటీ చేస్తుండగా, వారిలో ఏడుగురిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వీరిలో ముగ్గురిపై తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి.

సిపిఎంకు చెందిన ఎనిమిది మంది అభ్యర్థుల్లో ఐదుగురు, శిరోమణి అకాలీదళ్‌కు చెందిన 13 మందిలో ఎనిమిది మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 31 మంది కాంగ్రెస్ అభ్యర్థుల్లో 12 మందిపై, సిపిఐకి చెందిన ఏడుగురిలో ఇద్దరిపై, బిఎస్‌పికి చెందిన 56 మందిలో 13 మందిపై కేసులున్నాయి.

కోటీశ్వరులు వీరే

ఏడో దశలో పోటీ పడుతున్న 904 మంది అభ్యర్థుల్లో 299 మందికి కోటి, అంతకంటే ఎక్కువ విలువ కలిగిన ఆస్తులు ఉన్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు చెందిన 13 మంది, అమ్‌ఆద్మీకి చెందిన 13 మంది, బిజెడికి చెందిన ఆరుగురు, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన 9 మంది, కాంగ్రెస్‌కు చెందిన 30 మంది, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఎనిమిది మంది, బిజెపికి చెందిన 44 మంది, సిపిఎంకు చెందిన నలుగురు, బిఎస్‌పికి చెందిన 22 మంది అభ్యర్థులు కోటీశ్వరులే. వీరిలో అత్యంత ధనవంతుడైన శిరోమణి అకాలీదళ్ అభ్యర్థి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ ఆస్తుల విలువ రూ.198 కోట్లు. బిజెపికి చెందిన వైజయంత్ పాండా రూ.148 కోట్లు, హిందూత్వ పార్టీకి చెందిన సంజరు టాండన్ రూ.111 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఉత్కళ్ సమాజ్ పార్టీ అభ్యర్థి భానుమతి దాస్ తన ఆస్తుల విలువను కేవలం రూ.1,500గా చూపారు.

# పేదల సొమ్ముపై స్టాక్ పంజా

-కుప్పకూలితే అతలాకుతలం

-ఆర్థికవ్యవస్థకు ప్రమాదఘంటిక



న్యూఢిల్లీ : 'కారులో షికారు కెళ్లే పాల బుగ్గల పసిడి దానా.. బుగ్గ మీద గులాబి రంగు ఎలా వచ్చెనో చెప్పగలవా..' అంటూ సాగే పాత సినిమా పాట గుర్తుందా? ఆ తరువాత చరణంలో గులాబి రంగు రావడానికి కారణమేమిటో రచయిత చెప్తాడు. అలా ప్రశ్న మీద ప్రశ్న వేసుకుంటూ చివరకు 'చాకిరొకరిది.. సౌఖ్యమొకరిది సాగదింక తెలుసుకో' అంటూ పాట ముగుస్తుంది. భారతీయ స్టాక్ మార్కెట్ పరిస్థితి కూడా ప్రస్తుతం ఇంతే! శత కోటీశ్వర్లకు నిమిషాలు, గంటల్లోనే వందల కోట్లలో లాభాన్ని ఆర్జించిపెడుతున్న స్టాక్ మెరుపుల వెనుక పేద, మధ్యతరగతి ప్రజల కష్టార్జితం ఉంది. ఒక వ్యూహం ప్రకారం పంజా విసిరి వారి నుండి గుంజుకుంటున్న సంపద వుంది. షేర్ మార్కెట్ లాభాల వెనుక రోజురోజుకి పెరుగుతున్న సామాన్యుల ఆశలు, కష్టాలు, కన్నీళ్లు ఉన్నాయి. తాజా గణాంకాల ప్రకారం స్టాక్ మార్కెట్లో సామాన్యుల పెట్టుబడులు ఏడాదికేడాదికి పెరుగుతున్నాయి. సాంప్రదాయ పొదుపు విధానాలకు చెల్లుచీటి ఇస్తూ షేర్ల మాయాజాలంలో చిక్కుకుంటున్న వారి సంఖ్య ప్రతి సంవత్సరం భారీగా పెరుగుతోంది. నయా ఉదారవాద విధానాల్లో భాగంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే దీనికి కారణం. విచ్చలవిడిగా పెరుగుతున్న యాప్‌లు, సోషల్ మీడియా ప్రచారాలు సామాన్యుల కష్టార్జితానికి గాలం వేస్తున్నాయి. మరోవైపు పెన్షన్ ఫండ్‌ను ఎల్‌ఐసి నిధులను ప్రభుత్వం ఈ మాయా జూదంలో పెడుతోంది.


పొదుపు సొమ్ముకు రెక్కలు ఇలా%శొ

%ఆర్థిక మంత్రిత్వశాఖ అందించిన తాజా గణాంకాల ప్రకారం భారతీయ కుటుంబాలు 2020-21లో 22.8 లక్షల కోట్ల మేర నికర ఆర్థిక ఆస్తులను (నెట్ ఫైనాన్షియల్ అసెట్స్) జోడించాయి. 2022లో ఈ మొత్తం 17 లక్షల కోట్ల రూపాయలకు, 2023లో 13,8 లక్షల కోట్ల రూపాయలకు ఈ మొత్తం తగ్గింది. సాధారణంగా బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు, లేదా ఆస్తుల కొనుగోళ్ల రూపంలో చేసే పొదుపు కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్‌కు తరలిపోతోంది. స్వల్ప కాలంలో అధికాదాయం సంపాదించవచ్చన్న ఆశతో కొందరు స్టాక్ మార్కెట్ వైపు పరుగులు తీస్తున్నారు. షేర్లలో పెట్టుబడులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటుందంటూ చేసే నామమాత్రపు హెచ్చరికల కన్నా సోషల్ మీడియా ప్రచార ప్రభావం ఎక్కువగా ఉంటోంది. దీనిని నియంత్రించడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదు. దీంతో స్టాక్ మార్కెట్‌లో జరగరానిది జరిగి పతనం చోటుచేసుకుంటే దాని ప్రభావం అసంఖ్యాకంగా ఉన్న వీరందరిపైనా తీవ్రంగా పడనుంది. ప్రతి సంవత్సరం ఇలా స్టాక్ మార్కెట్లోకి వస్తున్న వారి సంఖ్య భారీగా పెరుగుతుండటంతో అటువంటి పతనం ఆర్థిక వ్యవస్థను సైతం అతలాకుతలం చేసే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

నాలుగేళ్లలో మూడు రెట్లు

ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య నాలుగేళ్లలో మూడు రెట్లు పెరిగింది. ఎన్‌ఎస్‌ఇ, రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం 2020లో సుమారుగా 3 కోట్లగా ఉన్న వీరి సంఖ్య 2024 ఏప్రిల్ నాటికి 9 కోట్లకు చేరింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య 2020 డిసెంబర్ నాటికి 2.1 కోట్లుగా ఉండగా, 2024 ఏప్రిల్ నాటికి ఆ సంఖ్య 4.5 కోట్లకు చేరింది. 2023లో సిఎంఎస్ విడుదల చేసిన నివేదిక ప్రకారం 20192023 మధ్య దేశవ్యాప్తంగా 1.50 కోట్ల మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టారు. వీరిలో సగానికిపైగా సోషల్‌మీడియాను పెద్దఎత్తున అనుసరించే వారే కావడం గమనార్హం. 2023లో వీరి మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడుల్లో దాదాపు 90శాతం ఈక్విటీ విభాగంలో పెట్టారు. 201314లో 25 వేల కోట్ల రూపాయలుగా ఉన్న స్టాక్ పెట్టుబడులు , 202223 నాటికి 2లక్షల కోట్ల రూపాయలకన్నా ఎక్కువకు చేరుకున్నాయి. ఒకవైపు ఈ పెరుగుదలపై ఆందోళన వ్యక్తమవుతుండగా, మరోవైపు పెద్ద సంఖ్యలో ప్రజలను ఈ రొంపిలోకి దించడానికి షేర్ మార్కెట్ వర్గాలు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాయి.

# త్రైపాక్షిక సహకారం కీలకం



సియోల్ : ప్రాంతీయ సంక్షేమ, సౌభాగ్యాలకు, సుస్థిరతకు దోహదపడేలా చైనా-జపాన్-దక్షిణ కొరియా దేశాల మధ్య సహకారాన్ని పునరుద్ధరించుకోవాలని చైనా ప్రధాని లీ కియాంగ్ పిలుపునిచ్చారు.. సియోల్‌లో మూడు దేశాల అగ్ర నేతల 9వ త్రైపాక్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు. సహకారాన్ని పెంపొం దించుకోవాలన్న స్ఫూర్తికి కట్టుబడి, ఆ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కలసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు. ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక మార్పిడుల రంగాల్లో త్రైపాక్షిక సహకారాన్ని పునరుద్ధరించాలని సమావేశం తీర్మానించింది. ఈ రంగాల్లో మూడు దేశాలు ఉమ్మడి ప్రయోజనాలను కలిగి వున్నాయి. చారిత్రక, సార్వభౌమాధికార అంశాలతో సహా క్లిష్టమైన ఇంతర అంశాలపై నెలకొన్న విభేదాలను, అలాగే సైద్ధాంతిక అభిప్రాయ బేధాలను పక్కనబెట్టి ఐక్యంగా కృషి చేయాలని భావిస్తున్నాయి. మూడు దేశాలు సమాన భాగస్వాములుగా పరస్పరం భావిస్తూ, గౌరవించుకోవాల్సి వుందని లీ పేర్కొన్నారు. అభివృద్ధి కోసం పాటు పడుతూ ఆర్థిక సార్వజనీనకరణను, స్వేచ్ఛా వాణిజ్యాన్ని పరిరక్షించాలని కోరారు. సుస్థిర అభివృద్ధి, ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ, విపత్తునిర్వహణ వంటి రంగాల్లో కూడా సహకారాన్ని పెంపొదించుకోవాలని మూడు దేశాలు భావిస్తున్నాయి. క్రమం తప్పకుండా త్రైపాక్షిక సమావేశాలను, మంత్రిత్వ స్థాయి సమావేశాలను నిర్వహించడం ద్వారా త్రైపాక్షిక సహకారాన్ని వ్యవస్థీకృతం చేయడానికి నేతలు అంగీకరించారు. ఈ సమావేశం అనంతరం ముగ్గురు నేతలు కొరియా వాణిజ్య, పారిశ్రామిక మండలిలో జరిగిన వ్యాపార సదస్సుకు హాజరయ్యారు.


ద్వైపాక్షిక సంబంధాలపై చైనా, దక్షిణ కొరియా చర్చలు

ఇరు దేశాల మధ్య స్నేహ బంధాన్ని, పరస్పర విశ్వాసాన్ని పెంచుకుంటూ, పరస్పర ప్రయోజనాలు, ఆందోళనలపై గౌరవించుకోవాలని చైనా ప్రధాని లీ కియాంగ్ ఆదివారం దక్షిణ కొరియాను కోరారు. చైనా-దక్షిణ కొరియా సంబంధాలు సుస్థిరమైన అభివృద్ధి దిశగా సాగాలని ఆకాంక్షించారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌తో ఆయన ఆదివారంసమావేశమయ్యారు. 30ఏళ్ళ క్రితం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు నెలకొన్నాయి. కాలంతోపాటు సంబంధాలు కూడా బలపడుతూ ముందుకు సాగాయని లీ పేర్కొన్నారు. ఆర్థిక వాణిజ్య సహకార రంగాల్లో సాధించిన ప్రగతి ఇరు దేశాల ప్రజలకు ఉపయోగపడిందని అన్నారు. పరస్పర గౌరవం, పారదర్శకత, కలుపుకుని పోవడం, పరస్పర ప్రయోజనాలు వంటి విలువలు, ఆదర్శాలకు రెండు దేశాలు కట్టుబడి వున్నాయని చెప్పారు.



### ఎలుగుబంటి దాడి నుంచి పుతిన్‌ను కాపాడి..

# పవర్‌ఫుల్ పోస్ట్‌కు ఎంపికై..!



మాస్కో: రష్యా అధినేత పుతిన్ పాలనలో ఆయన సన్నిహితులే కీలక పదవుల్లో కొలువుదీరుతుంటారు. తాజాగా అదే దారిలో ఒకప్పటి ఆయన బాడీగార్డ్ అలెక్సీ డ్యూమిన్.. స్టేట్ కౌన్సిల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈమేరకు అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. అది దేశవిదేశాంగ విధానానికి సంబంధించి వ్యూహాత్మక లక్ష్యాలు, కార్యాచరణను రూపకల్పన చేస్తుంది. అందుకోసం క్రెమ్లిన్, చట్టసభ సభ్యులు, ప్రాంతీయ నేతలతో కలిసి పనిచేస్తుంది. పుతిన్ ఇటీవలే ఐదోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఈ తర్వాత పలు కీలక పదవుల్లో మార్పులు చేర్పులు చేశారు. దాంతో తుల రీజియన్ గవర్నర్‌గా ఉన్న అలెక్సీని అధ్యక్ష కార్యాలయానికి తీసుకువచ్చారు. ఆయన 1999 నుంచి పుతిన్ రక్షణ వలయంలో పని చేశారు. తర్వాత కాలంలో ఆయన అత్యంత సన్నిహిత బాడీగార్డ్‌గా మారారు. ఒకసారి పుతిన్‌ను ఎలుగుబంటి దాడి నుంచి కాపాడారనే కథనం ప్రచారంలో ఉంది. అలాగే అధ్యక్షుడితో ఐస్ హాకీ ఆడే అంతర్గత సభ్యుల్లో డ్యూమిన్ కూడా ఒకరు. ఉక్రెయిన్ నుంచి క్రిమియాను స్వాధీనం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించిన రష్యాకు చెందిన ఇంటిలిజెన్స్ విభాగంలో ఉన్నతస్థాయి బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే రక్షణశాఖ సహాయ మంత్రిగా పనిచేసిన ఆయన.. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య విషయంలో అంతర్జాతీయ ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. సుదీర్ఘకాలం తన దగ్గర పనిచేసిన సెర్గీ షోయిగును రక్షణమంత్రిగా తొలగించిన తరుణంలో డ్యూమిన్‌కు ప్రమోషన్ లభించింది. ఆర్థికవేత్త, మాజీ ఉప ప్రధాని ఆండ్రీ బెలౌసోవ్ రక్షణమంత్రిగా నియమితులయ్యారు.

## మోదీ 'కోడ్' ఉల్లంఘించారంటూ ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు




న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్యాకుమారి పర్యటనలో భాగంగా ఈనెల 30వ తేదీ సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ సాయంత్రం వరకూ 'ధ్యానం'లో ఉండనున్నట్టు ప్రకటించడంపై ఎన్నికల కమిషన్ కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని కాంగ్రెస్ ప్రతినిధి బృందం ఎన్నికల అధికారులకు తెలియజేసింది. ఈమేరకు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందించింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రతినిధి బృందంలో ఒకరైన సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వి మీడియాకు తెలిపారు. ''48 గంటల సైలెన్స్ పీరియడ్‌లో ప్రత్యక్షం కానీ పరోక్షంగా కానీ ఎవరినీ ఎలాంటి ప్రచారానికి అనుమతించరాదని ఎన్నికల కమిషన్‌కు విన్నవించాం. ఎవరు ఎలా ఉండాలనుకున్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మౌన వ్రతం పాటించవచ్చు, ఇంకేదైనా చేసుకోవచ్చు. కానీ సైలెన్స్ పీరియడ్‌లో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగానీ ఎలాంటి ప్రచారం సాగించరాదు. మే 30వ తేదీ నుంచి మౌన వ్రతంలో కూర్చుంటానని మోదీ ప్రకటించడంపై మేము ఫిర్యాదు చేశాం. మే 30వ తేదీ 7 గంటల నుంచి జూన్ 1వ తేదీ వరకూ సైలెన్స్ పీరియడ్ ఉంటుంది. మోదీ ప్రకటన ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధం. తనను తాను ప్రచారంలో ఉంచునేందుకు, పతాక శీర్షికల్లో ఉండేందుకు వేసిన ఎత్తుగడ ఇది. జూన్ 1 తేదీ సాయంత్రం తర్వాత మౌన వ్రతం చేసుకునేలా ఆయనను ఆదేశించాల్సిందిగా ఈసీని మేము కోరాం. అలాకాకుండా మే 30వ తేదీ ఉదయం నుంచే మౌనవ్రతం ప్రారంభిస్తానని ఆయనపట్టుబడితే అందుకు సంబంధించిన సమాచారం ప్రింట్, ఆడియో, విజువల్ మీడియాలో టెలికాస్ట్ కాకుండా నిషేధం విధించాలని ఈసీకి విన్నవించాం' అని అభిషేక్ మను సింఘ్వి తెలిపారు. మోదీపై కాంగ్రెస్ ఫిర్యాదు నేపథ్యంలో ఈసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది.

## ఎన్నికల ఫలితాలకు ముందు తిరుమలకు అమిత్ షా




తిరుమలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వస్తున్నట్లు రాష్ట్ర బీజేపీ వర్గాలు తెలిపాయి. గురువారం రాత్రి ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీ నుంచి తిరుమలకు చేరుకోనున్నట్లు తెలుస్తోంది. తర్వాత అదే రోజున అదే రాత్రి తిరుమల వకుళామాత గెస్ట్ హౌస్‌లో ఆయన బస చేయనున్నారు. శుక్రవారం ఉదయం 8.30 నిమిషాలకు తిరుమల వెంకన్నను దర్శించుకున్న అనంతరం అమిత్ షా తిరుపతి విమానాశ్రయం నుంచి రాజ్ కోట్ బయల్దేరి వెళ్లనున్నారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. కౌంటింగ్ సమయంలో అమిత్ షా రాష్ట్రానికి వస్తుండటంతో ఆయన పర్యటనపై ఆసక్తి నెలకొంది. ఇక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కూటమిగా బీజేపీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పోటీ చేశాయి. ఈ ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రాబోతున్నట్లు ఇటీవల అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

# పాలస్తీనాను అధికారికంగా గుర్తించిన స్పెయిన్, ఐర్లాండ్, నార్వేలు

### క్యాబినెట్ల ఆమోద ముద్ర- ఆచరణాత్మక చర్యలతో ప్రపంచ దేశాలకు కీలక సందేశమని వ్యాఖ్య

### గత 24 గంటల్లో 46మంది పాలస్తీనియన్ల మృతి




గాజా : మధ్య ప్రాచ్యంలో శాంతిని శాశ్వతంగా నెలకొల్పడానికి ఏకైక మార్గం పాలస్తీనా దేశాన్ని గుర్తించడమేనని స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ వ్యాఖ్యానించారు. నార్వే, ఐర్లాండ్తో పాటూ స్పెయిన్ కూడా పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ నిర్ణయానికి ఆమోద ముద్ర వేసేందుకై క్యాబినెట్ సమావేశం జరగడానికి ముందుగా మంగళవారం నాడు శాంచెజ్ మాట్లాడారు. నార్వే, ఐర్లాండ్లు తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. శాంతిని సాధించే క్రమంలో పాలస్తీనియన్లకు, ఇజ్రాయిలీలకు సాయపడాలన్నదే తమ లక్ష్యమని స్పానిష్ ప్రభుత్వ ప్రతినిధి పిలార్ అల్జీరియా ప్రకటించారు. చారిత్రక న్యాయానికి సంబంధించిన అంశమిదని స్పానిష్ ప్రధాని వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్తో కలిసి మెలిసి సహ జీవనం సాగించడమే ఈ సమస్య పరిష్కారానికి గల ఏకైక మార్గమని అన్నారు. వెస్ట్ బ్యాంక్, గాజాలతో వున్న పాలస్తీనాకు తూర్పు జెరూసలేం రాజధానిగా వుండాలన్నారు. 1967కి ముందు నాటి సరిహద్దుల్లో మార్పులను స్పెయిన్ గుర్తించదని చెప్పారు.ఐర్లాండ్ క్యాబినెట్ కూడా పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తూ ఆమోద ముద్ర వేసింది. డబ్లిన్లో పాలస్తీనా పతాకాన్ని ఎగురవేశారు. ఇదొక కీలకమైన ఘట్టమని, పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తూ ఆచరణాత్మకంగా తీసుకునే చర్యలు ప్రపంచ దేశాలకు ఒక సంకేతం పంపుతాయని, రెండు దేశాల ఏర్పాటు పరిష్కారం అమల్లోకి వస్తుందనే ఆశ నెలకొంటుందని ఐర్లాండ్ ప్రధాని సిమన్ హారిస్ వ్యాఖ్యానించారు. ప్రపంచం ఏం కోరుకుంటోందో ఒక్కసారి వినాలని నెతన్యాహును ఆయన కోరారు. పాలస్తీనా దేశాన్ని గుర్తించాలనే దేశాల్లో నార్వే కూడా వుందని,ఇప్పటికి 30ఏళ్లకు పైగా ఇదే వైఖరిని కొనసాగిస్తూ వచ్చామని విదేశాంగ మంత్రి ఎస్పెన్ బర్త్ చెప్పారు. నార్వే, పాలస్తీనా సంబంధాల్లో ఇదొక మైలురాయని వ్యాఖ్యానించారు. తక్షణమే కాకపోయినా తాము కూడా ఈ దిశగా చర్యలు తీసుకుంటామని మాల్టా, స్లొవేనియాలు పేర్కొన్నాయి. ఇప్పటివరకు పాలస్తీనాను 144 దేశాలు గుర్తించాయి. ఇయులో 27 దేశాలు వుండగా, ఇప్పటికి 8 దేశాలు గుర్తించాయి. తాము ఈ ప్రతిపాదనపై ఆలోచిస్తున్నామని బ్రిటన్, ఆస్ట్రేలియాలు తెలిపాయి. ఫ్రాన్స్ ఇది సరైన సమయం కాదని వ్యాఖ్యానించింది. కాగా ఈ దేశాల తాజా ప్రకటనలన్నీ ఇజ్రాయిల్ ఆగ్రహానికి కారణాలయ్యాయి. యూదుల ఊచకోతను రెచ్చగొట్టడానికి స్పానిష్ ప్రధాని శాంచెజ్ చేతులు కలుపుతున్నారని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ ఆరోపించారు.

### 46మంది పాలస్తీనియన్ల మృతి

గత 24 గంటల్లో గాజావ్యాప్తంగా జరిగిన దాడుల్లో 46మంది పాలస్తీనియన్లు మరణించారు. 110మంది గాయపడ్డారు. ఇజ్రాయిల్ దాడుల కారణంగా రఫాలో మిగిలిన రెండు ఆస్పత్రుల్లో ఒకటైన కువైట్ ఆస్పత్రిని మూసివేశారు. ఇప్పటివరకు 36,096మంది పాలస్తీనియన్లు మరణించగా, 81,136మంది గాయపడ్డారు. గాజాలో కీలకమైన మానవతా సాయం అందకపోవడం పట్ల జపాన్ తీవ్రంగా ఆందోళన చెందుతోందని ఆ దేశ విదేశాంగ మంత్రి యోకో కామికవా తెలిపారు. అంతర్జాతీయ న్యాయస్థానం జారీ చేసిన ఆందోళనలను తక్షణమే అమలు చేయాల్సిందిగా ఆయన కోరారు. సోమవారం ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రితో ఫోన్లో మాట్లాడిన ఆయన జపాన్ వైఖరిని స్పష్టం చేశారు.

# సాక్షులను బెదిరించారు. ఆధారాలూ చెరిపేశారు

### లిక్కర్ స్కాం కేసులో కవితకు బెయిలివ్వొద్దు- ఢిల్లీ హైకోర్టు ముందు దర్యాప్తు సంస్థల వాదనలు..తీర్పు రిజర్వ్



న్యూఢిల్లీ ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సాక్షులను బెదిరించారని, కీలక ఆధారాలను చెరిపేశారని ఢిల్లీ హైకోర్టు ముందు దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీలు తమ వాదనలు వినిపించాయి. అలాగే ఆమె ఈ కేసులో ప్రధాన లబ్దిదారులుగా ఉన్నారని, పలువురితో కలిసి ఈ స్కాం చేశారని ఆరోపించాయి. ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని, ఆధారాలను ధ్వంసం చేస్తుందని ఆరోపించాయి. అందువల్ల సెక్షన్ 439 ప్రకారం కవితకు బెయిల్ మంజూరు చేయకూడదని విజ్ఞప్తి చేశాయి. లిక్కర్ స్కాంలో ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు, అలాగే కవిత అరెస్టు ట్రయల్ కోర్టు సీబీఐకి అనుమతి, కస్టడీ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సోమవారం కవిత తరపు వాదనలు విన్న జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఏక సభ్య ధర్మాసనం, మంగళవారం ఈడీ, సీబీఐ వాదనలను విన్నది. తొలుత ఈడీ తరపు సీనియర్ న్యాయవాది జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. 2022 నవంబర్ 11న కవితకు వ్యతిరేకంగా అరుణ్ పిళ్లై స్టేట్మెంట్ ఇచ్చారని కోర్టుకు తెలిపారు. అయితే స్టేట్మెంట్ ఇచ్చిన 118 రోజుల తరువాత కవిత ఒత్తిడితో పిళ్లై ఆ స్టేట్మెంట్ను వెనక్కి తీసుకున్నారని తెలిపారు. మనీలాండరింగ్ కేసులో సెక్షన్ 50 ప్రకారం కవితకు నోటీసులు ఇచ్చిన తరువాత ఈ కీలక పరిణామం జరిగిందన్నారు. కవిత ప్రాక్సీగా సౌత్ గ్రూప్నకు చెందిన ఇండో స్పిరిట్లో అరుణ్ పిళ్లైకి 33 శాతం వాటాలున్నాయ న్నారు. ఇలా పిళ్లై ద్వారా కవిత దాదాపు రూ. 35 కోట్లు లబ్ది పొందే ప్రయత్నం చేశారని ఆమె మాజీ ఆడిటర్ బుచ్చిబాబు వాంగ్మూలం ఇచ్చారన్నారు. ఈ రూ.32 కోట్లు కవిత కోసం, మరో రూ. 4.75 కోట్లు ఇండియా ఎహెడ్ సంస్థకు మళ్లించినట్లు పేర్కొన్నారు. ఇండియా ఎహెడ్ కవితకు హౌసింగ్ కంపెనీగా ఉందన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు, వాట్సాప్ చాట్లు తమ వద్ద ఉన్నాయని, ఈ కంపెనీకి కవిత ఫండింగ్ చేస్తోన్న సమాచారాన్ని కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. ఇక పిటిషనర్ పేర్కొన్నట్లు, కవిత అరెస్టు సంబంధించి సుప్రీంకోర్టులో ఎలాంటి అండర్ టేకింగ్ ఇవ్వలేదని కోర్టుకు తెలిపారు.

### ఆమె పవర్ ఫుల్ లేడీ: సీబీఐ

అనంతరం సీబీఐ వాదనలు కొనసాగించింది. కేసు ప్రారంభంలో సాక్షిగా ఉన్న కవిత, తరువాత నిందితురాలిగా పేర్కొనడానికి తమ వద్ద ఆధారాలున్నాయని సీబీఐ తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి మార్చి మధ్యలో అప్రూవర్లు, సాక్షులుగా ఉన్న ముగ్గురిని సీబీఐ విచారించిం దన్నారు. కవితకు బెయిల్ ఇస్తే కేసు దర్యాప్తుపై ప్రభావం పడుతుందని, మహిళైనంత మాత్రాన బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని వారించారు. ఈ వాదనలకు కవిత న్యాయవాది నితేశ్ రాణా అభ్యంతరం తెలిపారు. అరెస్టు గల కారణాలు చూపించకుండానే సీబీఐ కవితను అరెస్టు చేసిందన్నారు. కవిత ఎలాంటి ఆధారాలను ధ్వంసం చేయలేదని, ఈడీ కోరినట్లు కవిత ఫోన్లు సమర్పించిందని చెప్పారు. ఇరువైపు వాదనలు ముగించిన జస్టిస్ స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వ్ చేశారు. కాగా, వేసవి సెలవులకు ముందే కవిత బెయిల్ పిటిషన్లపై తీర్పు వెలువరిస్తామని న్యాయమూర్తి తెలిపారు. దీంతో ఈనెల 30, 31 తేదీల్లో కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు తీర్పు వెల్లడించే అవకాశం ఉంది.

# ఫోన్ ట్యాపింగ్ పై పోలీసులకు పూర్తి స్వేచ్ఛ

### ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ అంశంపై రివ్యూ చేయలేదు- బీఆర్ఎస్ ఎందుకు సీబీఐ దర్యాప్తునకు డిమాండ్ చేయట్లేదు?

### కాళేశ్వరం ప్రాజెక్టు నిపుణుల సూచనలతోనే ముందుకెళ్తాం

### తెలంగాణ పోరాటాలు, త్యాగాల గుర్తులతో రాష్ట్ర చిహ్నం, గీతం : ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ : ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. మంచి ఆఫీసుర్లుగా పేర్లున్న అధికారులు ఈ కేసు విచారిస్తున్నారని, ఇందులో తన ప్రమేయం అవసరం లేదని అభిప్రాయపడ్డారు. అయితే, ప్రస్తుతం ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ కేసు విషయంపై సీఎం హోదాలో ఎలాంటి సమీక్షా సమావేశం నిర్వహించలేదన్నారు. ఒకవేళ ఫోన్ ట్యాపింగ్ విచారణ తీరుపై తాను పట్టించుకుంటే, సీఎం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారనే విమర్శలతో బీఆర్ఎస్ పార్టీ ఆయుధంగా మలుచుకుంటుందని అన్నారు. అయితే, అన్నింటిపై సీబీఐ విచారణ కోరే కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావులు, ఫోన్ ట్యాపింగ్పై సీబీఐతో విచారణ చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాదిరిగా తమ ప్రభుత్వం చేయదని, కేవలం ప్రజా పాలన అందించే దిశలో తాము ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కేరళలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి సోమవారం అర్ధరాత్రి తరువాత ఢిల్లీ చేరుకున్నారు. మంగళవారం ఉదయం తుగ్లక్ రోడ్ లోని సీఎం అధికారిక నివాసాన్ని మీడియా మిత్రులతో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడే తొలిసారి ఢిల్లీలో మీడియాతో చిట్చాట్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తాను సీఎంగా బాధ్యతలు చేపట్టాక డిసెంబరు నెలాఖరులో అధికారుల బదిలీలు చేపట్టినప్పుడు ఎస్ఐబీలో కంప్యూటర్లు, ల్యాప్టాప్లు అదృశ్యమైనట్టు ఆ శాఖ అధికారులు గుర్తించినట్లు చెప్పారు. అలా దొంగతనం పేరుతో నమోదైన కేసు కాస్తా, ఫోన్ ట్యాపింగ్ కేసుగా మారిందని వివరించారు. ఫోన్ ట్యాపింగ్కు తాను పాల్పడనని, ఐఎస్ఐ టెర్రరిస్టు, దేశరక్షణకు ముప్పు కలిగించే వ్యక్తులపై ఫోన్ ట్యాపింగ్ జరుగుతూ ఉండవచ్చని, ఆ విషయం తనకు తెలియ దని అన్నారు. హార్డ్ డిస్కు, సర్వర్లు ధ్వంసం చేయడంతో తీవ్రవాదులకు సంబంధించిన విలువైన సమాచారం పోయినట్లు తాను విన్నానని చెప్పారు. అయితే ఇంకా ఈ విషయంపై స్పష్టత రాలేదన్నారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగాయని, ఏ ఒక్క సంఘటనా జరగలేదని అన్నారు. అలాగే కాంగ్రెస్ అధికారం చేపట్టాక రాష్ట్రంలో ఎలాంటి శాంతి భద్రతా సమస్యలు తలెత్తలేదని, ఇది తన పాలన తీరుకు నిదర్శనమని తెలిపారు. అయితే పక్క రాష్ట్రం ఏపీలో చాలామంది అధికారులను ఈసీ బదిలీ చేసిందని, తెలంగాణలో ఇలాంటి ఒక్క ఘటన కూడా నమోదు కాలేదని గుర్తుచేశారు. ఎన్నికల వ్యవహారంలో ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు కూడా ఆరోపణలు చేయలేదన్నారు. కానీ అదే పక్క రాష్ట్రంలో 100 మంది అధికారులపై గోడలకు ఏసీ కొట్టారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరోపణలకు కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలులేవన్నారు. గతంలో 100 యూనిట్లు వాడితే ఇప్పుడు 140 యూనిట్ల దాకా విద్యుత్ వినియోగం పెరిగిందని వివరించారు. ప్రకృతి వైపరీత్యాలతో చెట్లు వైర్లపై తెగిపడడం, వాడకం పెరగడం వల్ల ట్రాన్స్ఫార్మర్లపై భారం పెరగడం వంటి పలు కారణాల వల్ల అత్యవసర పరిస్థితుల్లో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.


### తెలంగాణ అంటే పోరాటాలు.. త్యాగాలు

తెలంగాణ అంటే పోరాటాలు, త్యాగాలని, ఈ గుర్తులే ఇకపై తెలంగాణ చిహ్నం(రాజముద్ర)లో ఉంటాయని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ అంటే రాజులు, రాజరికాలు గుర్తు రావని, ఆ రాజులకు వ్యతిరేకంగా ఎల్లప్పుడూ కొట్లాడిన చరిత్ర తెలంగాణదని అన్నారు. అదే రాజరిక ఆనవాళ్లు చిహ్నంలో ఉంటే పాలకుల మనస్తత్వం కూడా అలాగే ఉంటుందని చెప్పారు. అందువల్ల కాకతీయ తోరణంతో సహా రాజరికానికి సంబంధించిన గుర్తులేవీ ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డారు. పోరాటాలు, త్యాగాలను స్మరించుకునేలా, రాష్ట్రంలో సమ్మక్క-సారక్క, నాగోబా జాతర, పిల్లల మర్రి లాంటివి ఎన్నో చిహ్నాలు ఉన్నాయన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న ఆవిష్కరించబోయే అధికారిక రాష్ట్ర చిహ్నంలో ఈ పోరాటాలు, త్యాగాలే ఉంటాయని చెప్పారు. మనమేంటో కనిపించేలా రాజముద్ర ఉంటుందని, ఆ చిహ్నం రూపకల్పన బాధ్యతలు కళాకారులకే వదిలేశానన్నారు. తానేమీ 80 వేల పుస్తకాలు చదవలేదన్నారు. ఇక రాష్ట్ర గీతాన్ని రూపొందించే బాధ్యతలు కవి అందెశ్రీకి వదిలేశానని, మ్యూజిక్ కంపోజింగ్ ఎవరితో చేయించుకుంటారో ఆయనిష్టమని తేల్చిచెప్పారు. కీరవాణి విషయంలో విమర్శలు ఎదుర్కొం టారో, సమర్థించుకుంటారో అందెశ్రీ చూసుకుంటారన్నారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించడమే తన కర్తవ్యమని చెప్పారు. జూన్ 2లోపు గీతాన్ని పూర్తి చేయమని చెప్పానని, ఆయనేలా చేయాలో కూడా తానే చెప్తే, అది కాళేశ్వరం స్టోరీగా మారుతుందన్నారు. తెలంగాణ తల్లి, లోగోను రూపొందించే బాధ్యతలు ఫైన్ఆర్ట్స్ కాలేజీకి చెందిన వ్యక్తి, నిజామాబాద్ బిడ్డకు అప్పగించానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆనాలోచితంగా కేసీఆర్ ఎందుకు వ్యవహరించారో లై డిటెక్టర్ పరీక్ష చేస్తే తప్ప అసలు విషయాలు బయటికి రావన్నారు. ఈ విషయంలో కేసీఆర్ ని విచారణ చేయాలేమో అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈ ప్రాజెక్ట్ పై అసెంబ్లీకి వచ్చి చెబుతారేమో అనుకుంటే ఆయన రావట్లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జియో ఫిజికల్, జియో టెక్నికల్ సర్వేలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఆ సర్వేలు చేసే సామర్థ్యమున్న రెండు ఏజెన్సీలను సంప్రదించినట్లు చెప్పారు. మట్టి నాణ్యత పరీక్షలు కూడా వేరే దగ్గర చేసి ప్రాజెక్టు వేరే చోట కట్టారన్నారు. ఈ విషయాలేవీ రికార్డులో లేవన్నారు. ఈఎన్సీ మురళీధర్ రావు పోతూపోతూ అన్ని పట్టుకెళ్లాడని విమర్శించారు. ఇంకేమైనా ఉంటే ఆయన మనషులతో తెప్పించుకుంటున్నారని, సంబంధిత ఫైళ్లను చింపివేయాలని చెబుతున్నాడన్నారు. తప్పు జరిగిందని చర్యలు తీసుకోబోతే, ఇంజనీరింగ్ శాఖలోని ఆఫీసుర్లు ఒకరినొకరు కాపాడుకుంటున్నారని, ఎవరు ఏ విషయం చెప్పట్లేదన్నారు.

### విరిగింది కేసీఆర్ పన్ను కాదు, కాళేశ్వరం వెన్నెముక

మేడిగడ్డ బ్యారేజీలో జరిగింది కేసీఆర్ 32 పళ్లలో ఒక పన్ను విరగడం కాదని, మొత్తం ప్రాజెక్ట్ వెన్నెముకనే విరిగిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో నిపుణులు సూచనల మేరకే ముందుకెళ్తామని తేల్చి చెప్పారు. అయితే రాజకీయాలకు పోకుండా నీళ్లను తాత్కలికంగా లిఫ్ట్ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీ. గేట్లన్నీ తెరిచిపెట్టాలని నేషనల్ డ్యాం సేఫ్టీ(ఎన్డీఎస్ఏ) అధికారులు చెబుతున్నారన్నారు. అలాకాకుండా గేట్లు క్లోజ్ చేస్తే బ్యారేజ్ మొత్తం కూలిపోయే పరిస్థితులున్నాయని చెబుతున్నారన్నారు. మేడిగడ్డలో నీళ్లు ఎత్తి అన్నారంలో పోయాలని కేసీఆర్ అంటున్నారని, అన్నారంలో ఉన్న నీళ్లనే సముద్రంలోకే వదిలామని గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచే నీళ్లు ఎత్తిపోస్తే అన్నారం గేట్లు ఎత్తినందున మళ్ళీ మేడిగడ్డకే నీళ్లు వస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు 30 రోజులు ఎత్తిపోశాక, 31వ రోజు వర్షం పడితే నీళ్లన్నీ సముద్రంలోకి వదలాల్సిన పరిస్థితి అని చెప్పారు. కేసీఆర్ ఈ లాజిక్ మిస్ అయ్యారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక ఇప్పటివరకు 52 టీఎంసీల నీళ్లు ఎత్తిపోశారని, వీటికి కట్టిన కరెంట్ బిల్లులు సముద్రంలోకి వదిలినట్లు అయిందన్నారు. జ్యుడీషియల్ విచారణ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకే పరిమితమన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులను తక్షణమే చేపట్టాలని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రాజెక్టు నిర్మాణ అంచనాలను పెంచడంపై దష్టి పెడితే రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు ముందుకు సాగదన్నారు. విచారణ చేపడితే పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల పనులు చేయించలేని, బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దగ్గర భూమిలో ఏముందో పరీక్షలు జరిపితే తప్ప ఏమీ చెప్పలేని పరిస్థితులున్నాయన్నారు. పన్నెండున్నర మీటర్లకు ఆరు మీటర్లు ఉంటే రెండున్నర మీటర్లు.. మేడిగడ్డ బ్యారేజీ ఇసుకమీద కట్టారన్నారు. బ్లాక్లు వేటికవే ఉండడంతో ఒక్కో బ్లాక్ మీద భారం పడిందన్నారు. నిశ్చితమైన అభిప్రాయం సలహాలను పాటిస్తానని తేల్చి చెప్పారు.

## వామ్మో.. చైనాలో కొత్త వైరస్.. 3 రోజులకే మరణం...



ఢిల్లీ : కరోనా కల్లోలాన్ని కళ్లారా చూసిన మనం.. అలాంటి వార్తలు విన్నప్పుడల్లా ఒకింత ఉలిక్కిపడుతున్నాం. ముఖ్యంగా చైనా నుంచి అలాంటి వార్త వస్తే.. వామ్మో అనుకుంటున్నాం. తాజాగా చైనాలో మరో భయంకరమైన కొత్త వైరస్ వెలుగుజూసింది. ఎబోలా వైరస్‌ని పోలిన సింథటిక్ వైరస్‌ను చైనా సైంటిస్టులు తయారుచేసినట్లు తెలుస్తోంది. 10 చిట్టెలుకలకు దీన్ని ఇంజెక్ట్ చేశారు. దాంతో వాటి రకరకాల అవయవాలు దెబ్బతిన్నాయి. 3 రోజుల్లోనే ఆ ఎలుకలు చనిపోయాయి. మనిషిపై ఎబోలా ప్రభావం ఎలా ఉంటుంది? ఆ ఎబోలాను ఎలా కంట్రోల్ చెయ్యాలి అనేది తెలుసుకునేందుకే ఈ వైరస్‌తో ప్రయోగాలు చేస్తున్నారని తెలిసింది. చైనాలోని హెబే మెడికల్ యూనివర్శిటీ సైంటిస్టులు.. ఎబోలా వైరస్‌ని పోలిన వైరస్‌తో ప్రయోగాలు చేస్తున్నారు. ఎబోలా వైరస్ అనేది.. ఆఫ్రికాలో ఎక్కువగా వ్యాపిస్తోంది. దాని వల్ల చాలా మంది చనిపోతున్నారు. ప్రస్తుతం ఈ వైరస్ వ్యాప్తి జోరు బాగా తగ్గినా.. ఇప్పటికీ ఇది ప్రాణాంతక వైరస్‌గా ఉంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలన్నది పెద్ద సవాలుగా ఉంది. ఐతే.. చిట్టెలుకలపై సింథటిక్ వైరస్‌ని ప్రయోగించినప్పుడు కొన్నింటి కంటి చూపు దెబ్బతింది. కొన్నింటిలో ఇతర అవయవాలు పాడయ్యాయి. మొత్తంగా 3 రోజుల్లోనే ప్రాణం తీసిన ఈ వైరస్‌పై ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇదివరకు వుహాన్ ల్యాబ్ నుంచి కరోనా వైరస్ లీక్ అయ్యి ఉండొచ్చనే అంచనాలున్నాయి. ఇప్పుడు ఈ కొత్త వైరస్ కూడా లీక్ అయితే.. అది ప్రపంచ దేశాలకు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి ప్రయోగాలు అవసరమా అని ప్రపంచ దేశాలు ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటికీ కరోనాతో ప్రపంచ దేశాలు వణుకుతూనే ఉన్నాయి. అయినా చైనా మాత్రం ఇలాంటి ప్రయోగాలు ఆపకపోవడం షాకింగ్ విషయంగా ఉంటోంది.

## ఇండియా మరియు చైనా సైన్యం.. 'టగ్ ఆఫ్ వార్'లో విజయం మనదే




ఖార్టూమ్: భారత సైన్యం మరోసారి తమ శక్తిని చాటింది. పట్టుదలతో కలిసికట్టుగా ఏదైనా సాధించగలమని నిరూపించింది. బృందస్ఫూర్తిని, పోటీతత్వాన్ని ప్రదర్శించింది. సూడాన్‌లో చైనా సైనికులతో ఇటీవల జరిగిన 'టగ్ ఆఫ్ వార్'లో భారత జవాన్లు విజయం సాధించారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది నిజమేనని భారత సైనిక వర్గాలు సైతం ధ్రువీకరించాయి. 'ఐక్యరాజ్య సమితి పీస్‌కీపింగ్ మిషన్'లో భాగంగా భారత్‌కు చెందిన కొంత మంది సైనికులు సూడాన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న చైనా సైనికులతో స్నేహపూర్వకంగా 'టగ్ ఆఫ్ వార్' ఆటను నిర్వహించగా మనవాళ్లు విజయం సాధించి తమ పోరాట పటిమను చాటారు. 2005 మార్చిలో ఐరాస భద్రతా మండలి 'యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ సూడాన్ (%ఖచీవీ×ూ%)'ను నెలకొల్పింది. సూడాన్ ప్రభుత్వం, 'సూడాన్ పీపుల్స్ లిబరేషన్ మూవ్‌మెంట్' మధ్య కుదిరిన సమగ్ర శాంతి ఒప్పందంలో భాగంగా దీన్ని ఏర్పాటు చేశారు. దీంట్లో భాగంగా అక్కడ మోహరించిన దళాలు మానవతా సహాయ కార్యక్రమాలు, మానవ హక్కుల పరిరక్షణ, ఆఫ్రికన్ యూనియన్ కార్యకలాపాలకు మద్దతుతో పాటు సామాన్యుల భద్రత కోసం పనిచేయాల్సి ఉంటుంది.

రాధికా సేన్‌కు ఐరాస అవార్డు

భారత్, చైనా సైనికుల మధ్య 2020లో సరిహద్దుల్లో గల్వాన్ లోయలో తీవ్ర ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఈ పోరులో చైనా సైనికుల దుందుడుకు చర్యలకు భారత దళాలు గట్టిగా బదులిచ్చాయి. అటువైపు పెద్ద ఎత్తున ప్రాణనష్టం సంభవించినప్పటికీ.. చైనా ప్రభుత్వం మాత్రం అధికారికంగా అంగీకరించలేదు. ఈ ఘర్షణల్లో వీరోచితంగా పోరాడిన భారత దళాల్లో 20 మంది సైనికులు అమరులయ్యారు. వీరిలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు కూడా ఉన్నారు. ఈ ఘటన తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించాయి.

## 'ఉగ్ర' సంబంధీకులకు ఉద్యోగాలు రావు

### రాళ్లు రువ్వినా అంతే: అమిత్ షా



న్యూఢిల్లీ: కశ్మీర్‌పై కమ్ముకున్న 'ఉగ్ర' మబ్బులను చెల్లాచెదురు చేస్తున్నామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. "కశ్మీర్‌లో ఎవరైనా ఉగ్రవాద సంస్థల్లో చేరితే వారి కుటుంబ సభ్యులు ఎన్నటికీ ప్రభుత్వోద్యోగాన్ని పొందలేరు. రాళ్లు రువ్వే ఘటనల్లో పాల్గొనే వ్యక్తుల కుటుంబాలకూ ఇదే వర్తిస్తుంది. అయితే అలాంటి వారి గురించి స్వచ్ఛందంగా ప్రభుత్వానికి వెల్లడించే కుటుంబానికి మినహాయింపు దక్కుతుంది. ఉగ్రవాదుల మృతదేహాన్ని వారి కుటుంబానికి అప్పగిస్తే అంతిమయాత్రకు అనవసర ప్రాధాన్యం లభిస్తోంది. అందుకే ఆ ట్రెండ్‌కు ఫుల్‌స్టాప్ పెట్టాం. కేవలం కుటుంబసభ్యులు, ఆప్తుల సమక్షంలో అంత్యక్రియలు జరుగుతాయి. ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినప్పుడు లొంగిపోవడానికి చాన్సిస్తాం. తల్లిదండ్రులు, భార్య, పిల్లలతో చెప్పిస్తాం. వింటే సరేసరి. లేదంటే ప్రాణాలు పోవడం ఖాయం. కేరళలో పురుడుపోసుకున్న పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియావంటి ముస్లిం అతివాద సంస్థలను నిషేధించి వేర్పాటువాద సిద్ధాంతాల వ్యాప్తిని అడ్డుకుంటున్నాం" అని చెప్పారు.

## కోర్టులో ఎంపీ కన్నీరు

### విచారణ సందర్భంగా స్వాతి కంటతడి, బిభవ్‌కు దక్కని బెయిల్



న్యూఢిల్లీ: కొద్ది రోజులుగా తనకు విపరీతంగా బెదిరింపులు వస్తున్నాయని ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతీ మలివాల్ వాపోయారు. ఆమెపై దాడి కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై సోమవారం తీస్ హజారీ కోర్టులో విచారణ జరిగింది. ఈ ఉదంతంలో ఎంపీ కావాలనే సమస్యలు సృష్టించారని బిభవ్ న్యాయవాది వాదించారు. సీఎం నివాసంలో సీసీ కెమెరాలు లేనిచోట తనపై దాడి జరిగిందని ఆమె చెప్పడంలో దురుద్దేశం దాగుందన్నారు. దాంతో ఎంపీ కన్నీటి పర్యంతమయ్యారు. ఆప్ ట్రోల్ ఆర్మీ తనను తీవ్రంగా వేధిస్తోందని కోర్టుకు తెలిపారు. బిభవ్‌కు బెయిలిస్తే తనకు, తన కుటుంబానికి ప్రమాదమని వాదించారు. ఈ ఉదంతంలో నిబంధనలను ఉల్లంఘించింది బిభవ్ కుమారేనని ఢిల్లీ పోలీసుల తరఫు న్యాయవాది కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేజ్రీవాల్ నివాసంలో బిభవ్ ఈనెల 13న తనపై దాడి చేసి విచక్షణారహితంగా కొట్టాడని స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఈ కేసులో బిభవ్ అరెస్టయ్యారు. ఫోన్‌ను ఫార్మాట్ చేసి, సీసీటీవీ ఫుటేజిని తొలగించిన బిభవ్ అమాయకుడు కాదని స్వాతి తరఫు లాయర్ వాదించారు. అనంతరం బిభవ్‌కు బెయిల్‌ను నిరాకరిస్తున్నట్టు అడిషనల్ సెషన్స్ జడ్జి సుశీల్ అనూజ్ త్యాగి పేర్కొన్నారు.

# అమెరికా, చైనా ఎలక్ట్రిక్ వార్!

### విద్యుత్ వాహనాల్లో చైనా ఆధిపత్యంఇది ప్రపంచ భద్రతకు ముప్పంటున్న అమెరికా

### తాజా జీ-7 మంత్రుల సదస్సులో ఆందోళన

### చైనాపై ఆర్థిక ఆంక్షలకు పిలుపు

### యుద్ధాల కాలంలో... మరో యుద్ధం ఊపందుకుంటోంది.




### అదే అమెరికా సారథ్యంలోని పాశ్చాత్య దేశాలకు... చైనాకు మధ్య ఎలక్ట్రిక్ యుద్ధం!

ఢిల్లీ: ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో చైనా తిరుగులేని ఆధిపత్యం... ఈ సంఘర్షణకు కారణం! ఇప్పటికే చైనాను సుంకాలతో కట్టడి చేయాలని చూస్తున్న అమెరికా... ఇతర అగ్రదేశాలూ, ఐరోపానూ చైనాతో పోరులోకి దించుతోంది. తాజాగా ఇటలీలో ముగిసిన జీ-7 దేశాల ఆర్థికమంత్రుల సమావేశంలో చైనా తీరుపై ఆందోళన వ్యక్తమైంది. తక్షణమే మేలుకోకుంటే... తమతమ అంతర్గత ఆర్థిక వ్యవస్థలు, ఉద్యోగాలకే కాకుండా.. ప్రపంచానికీ చైనా 'అతి' వల్ల అరిష్టం తప్పదని అమెరికా వాదించింది. చైనాను కట్టడి చేయటానికి చర్యలు తీసుకోవాలని కోరింది. జీ-7లోని ఇతర పాశ్చాత్య దేశాలూ దీనికి అంగీకరించటం గమనార్హం!

2009 నాటికే...

చైనా మాల్... అంటే ప్రపంచవ్యాప్తంగా చవక వస్తువులనే పేరు! ఆటవస్తువుల్లోనే కాకుండా... కార్లలాంటి విలాసవస్తువుల్లోనూ అదే 'చవక బ్రాండ్' కొనసాగించటానికి నిర్ణయించుకున్న చైనా... ఇతర దేశాలకంటే ముందే కళ్లు తెరిచింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ విషయంలో ముందుచూపుతో కదిలింది. వాటికి అవసరమైన ముడిపదార్థాలు కూడా ఆ దేశంలో పుష్కలంగా లభించటం... చైనా కమ్యూనిస్టు పార్టీ నిర్ణయాలు చైనాకు కలసి వచ్చాయి. 2001లోనే విద్యుత్ వాహనాల పాలసీపై ఓ కచ్చితమైన ప్రణాళిక తయారు చేసిన కమ్యూనిస్టు ప్రభుత్వం... 2009కల్లా బీవైడీ, ఎస్ఏఐసీ, ఎన్ఐఓలాంటి దేశీయ కంపెనీలకు ఆర్థిక సబ్సిడీలు ఇవ్వటం ఆరంభించి... టెస్లాలాంటి కంపెనీలనూ ఆకర్షించింది. 2023లో టెస్లా కంపెనీ తయారు చేసిన ఈవీల్లో సగానికిపైగా చైనాలోని షాంఘై ఫ్యాక్టరీ నుంచి వచ్చినవే. 2023లో ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల్లో 95% అమెరికా, ఐరోపా యూనియన్, చైనాల్లో జరగ్గా... వాటిలో ఒక్క చైనా వాటానే 60శాతం! ఐరోపాది 25%, అమెరికా 10%! 2023లో... చైనా కంపెనీలు ఉత్పత్తి సామర్థ్యంలో 70శాతంకంటే తక్కువ పనిచేసినా... స్వదేశీ మార్కెట్ అవసరాలకు మించి ఉత్పత్తి చేశాయి. లాభాలను పెంచుకునేందుకు ఇప్పుడు విదేశీ మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. తాజాగా... అమెరికా పక్కనే మెక్సికోలో ఉత్పత్తి ఆరంభించాలని చైనా కంపెనీ బీవైడీ యోచిస్తోంది. అదే అమెరికా, ఐరోపాలను భయపెడుతోంది. తక్కువ ధరకు లభించే చైనా ఈవీ ఉత్పత్తులు వచ్చిపడితే... అంతర్గతంగా తమ దేశాల్లోని పరిశ్రమలు దెబ్బతింటాయని... తద్వారా ప్రజల ఉపాధి దెబ్బతింటుందనే ఆందోళన మొదలైంది. అందుకే చైనా ఈవీ ఉత్పత్తులపై ఇంతకుముందున్న 25శాతం దిగుమతి సుంకాన్ని 100శాతానికి పెంచాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిర్ణయించారు. అంతేగాకుండా... ఇలా అవసరానికి మించి చైనా చేస్తున్న అతి ఉత్పత్తి కారణంగా ప్రపంచ భద్రతకూ ముప్పువాటిల్లుతుందని అమెరికా ఆర్థిక మంత్రి ఎలెన్ ఆందోళన వ్యక్తంచేయటం విశేషం.

ఐరోపాలో ఆందోళన ఉన్నా...

ఐరోపా యూనియన్ కూడా చైనా ఈవీ విధానంపై అధ్యయనం చేస్తోంది. తమకు కలిగే ముప్పుగురించి భయపడుతున్నా... ఐరోపాలోని అన్ని దేశాలూ... చైనాతో సంఘర్షణకు సిద్ధంగా లేవు. ఉక్రెయిన్‌లో యుద్ధం కారణంగా ఆర్థికంగా దెబ్బతిన్న ఐరోపా దేశాలతో చైనా కూడా ఆచితూచి వ్యవహరిస్తోంది. తాయిలాలు వేస్తూ వారిని ఊరిస్తోంది. తాజాగా... జర్మనీలో చైనా కంపెనీ ఒకటి బ్యాటరీ తయారీ ఫ్యాక్టరీలో భారీగా పెట్టుబడులతో ముందుకొచ్చింది. ఐరోపాలోనే ఇది అత్యంత పెద్దదని చెబుతున్నారు. అడుగుపెట్టడానికి చోటిస్తే... చైనా మొత్తానికే మింగేస్తుందనే భయం యూరోపియన్ యూనియన్‌లో లేకపోలేదు. గతంలో వోల్వోను చైనా కంపెనీ అలాగే తినేసిందని గుర్తు చేసుకుంటున్నారు. అదే సమయంలో... అమెరికాలా తక్షణం... చైనాతో ఘర్షణకు దిగలేని అశక్తత ఈయూ దేశాలది. మొత్తానికి... అటు అమెరికా, ఇటు చైనా ఎలక్ట్రిక్ వార్‌లో ఎవరికి వారే పైచేయి సాధించటానికి ఎత్తులు వేస్తున్నారు. సోలార్ పీవీలు, పవన విద్యుత్, బ్యాటరీల్లాంటి కార్బన్ సాంకేతిక ఉత్పత్తుల్లో 60శాతంబీ ఎలక్ట్రోలైసర్ తయారీ (హైడ్రోజన్ ఉత్పత్తి)లో 40%బీ ప్రపంచ పునరుత్పాదక ఇంధన వాడకంలో 30-35శాతం చైనాదే! ప్రపంచ వ్యాప్తంగా ఈవీల్లో వాడే బ్యాటరీల తయారీలో 83% చైనా చేతుల్లో ఉంది. ఎలక్ట్రిక్ ఉత్పత్తుల తయారీలో అత్యంత విలువైన ఖనిజసంపదపై చైనా ఆధిపత్యం అగ్రరాజ్యాలను ఆందోళనలో పడేస్తోంది. 65% లిథియం, 35% నికెల్, 75%పైగా కోబాల్ట్, 90%పైగా శుద్ధ మాంగనీస్, 95%పైగా గ్రాఫైట్ చైనా చేతుల్లో ఉంది. 2030నాటికి ప్రపంచవ్యాప్తంగా అవసరమైన బ్యాటరీ ఉత్పత్తిలో 70శాతం చైనాలోనే తయారవుతోంది. విద్యుత్ వాహన వ్యవస్థలోని సప్లయ్ చెయిన్ చైనా చేతుల్లోనే ఉంది. ఫలితంగా బ్యాటరీ సెల్ తయారీకయ్యే ఖర్చు అమెరికాలో కంటే చైనాలో 20% చవక!

# పాలస్తీనాను గుర్తిస్తున్నాం

### అధికారికంగా ప్రకటించిన స్పెయిన్, నార్వే, ఐర్లాండ్‌రఫాపై మళ్లీ ఇజ్రాయెల్ దాడి

### 37 మంది మృతి

### ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో దక్షిణ గాజాలోని రఫా నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్న పాలస్తీనీయులు





బార్సిలోనా/జెరూసలెం: గాజాలో సంక్షోభం తారస్థాయికి చేరిన వేళ, పాలస్తీనాను స్వతంత్ర దేశంగా మంగళవారం నుంచి అధికారికంగా గుర్తిస్తున్నట్లు స్పెయిన్, నార్వే, ఐర్లాండ్ ప్రకటించాయి. పాలస్తీనీయన్లు, ఇజ్రాయెలీలు శాంతిని సాధించాలన్న ఏకైక లక్ష్యంతోనే ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని మంగళవారం స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ తెలిపారు. ఐర్లాండ్ కూడా ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది. ఆ దేశ పార్లమెంటు భవనంపై పాలస్తీనా జెండా ఎగరవేశారు. నార్వే కూడా అధికారికంగా గుర్తిస్తున్నట్లు పేర్కొంది. ఐరోపా దేశాలు తీసుకున్న ఈ నిర్ణయంపై ఇజ్రాయెల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యూదులకు వ్యతిరేకంగా నరమేధానికి పాల్పడుతున్న శక్తులకు ఊతమివ్వడంపై మండిపడింది. పాలస్తీనాను ఇప్పటికే 140కి పైగా దేశాలు గుర్తించాయి. ఐరోపాలోని కీలక దేశాలైన ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ తదితర దేశాలు మాత్రం ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

కొనసాగుతున్న రక్తపాతం

రఫాలో రక్తపాతం కొనసాగుతోంది. సోమవారం రాత్రి, మంగళవారం మరో 37 మంది పాలస్తీనీయన్లు ఇజ్రాయెల్ దాడిలో మృతి చెందారు.

మరో నౌకపై దాడి

ఎర్రసముద్రంలో మరో వాణిజ్య నౌకపై మంగళవారం క్షిపణి దాడి జరిగింది. దీంతో ఆ నౌకకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అందులో సిబ్బంది సురక్షితంగా ఉన్నారని యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ తెలిపింది. దాదాపు మూడు క్షిపణులు ఈ నౌకను తాకాయని తెలుస్తోంది. హూతీ తిరుగుబాటుదారులే దాడి చేసి ఉంటారని అనుమానిస్తున్నారు.

నేనొస్తే వాళ్లు ఇంటికే: ట్రంప్

పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనలను చేపట్టిన విదేశీ విద్యార్థులను అధికారంలోకి వచ్చిన తర్వాత వారి స్వదేశాలకు పంపించేస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. న్యూయార్క్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ కార్యక్రమంలో దాతలతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వారి ప్రవర్తనకు మూల్యం చెల్లించుకొంటారని హెచ్చరించారు.

## ఎవరిని ఎన్నుకుందాం?!

### హిమాచల్‌లో తొలి ఓటర్ల డైలమా

### విద్య, ఉద్యోగావకాశాలు, భద్రతే ప్రాథమ్యాలు



ఢిల్లీ: 400కు పైగా అని ఒక కూటమి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని మరో కూటమి. హోరాహోరీగా సాగిన సార్వత్రిక ఎన్నికల పోరు తుది అంకానికి చేరుతోంది. జూన్ 1న చివరిదైన ఏడో విడతతో దేశవ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ముగియనుంది. చివరి విడతలో పోలింగ్ జరుగుతున్న రాష్ట్రాల్లో హిమాచల్‌ప్రదేశ్ ఒకటి. అక్కడి తొలి ఓటర్లు పలు అంశాలపై చురుగ్గా స్పందిస్తున్నారు. నాణ్యమైన విద్య, ఉద్యోగావకాశాలు, మహిళా భద్రత తదితరాలకే తమ ప్రాధాన్యత అని చెబుతున్నారు. అయితే అధికార ఎన్డీఏ, విపక్ష ఇండియా కూటముల్లో ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేని డైలమాలో ఉన్నామని ఈ యంగ్ ఓటర్స్‌లో పలువురు అంటున్నారు. నోటాకే తమ ఓటని పలువురు చెబుతుండటం విశేషం. రాష్ట్రంలో 4 లోక్‌సభ సీట్లతో పాటు ఉప ఎన్నికలు జరుగుతున్న 6 అసెంబ్లీ స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనుంది.


ఉచితాలు అనుచితాలే...!

కొన్నేళ్లుగా పార్టీలన్నీ పోటాపోటీగా ప్రకటిస్తున్న పలు ఉచిత హామీలపై, అమలు చేస్తున్న ఉచిత పథకాలపై యువ ఓటర్లలో మిశ్రమ స్పందన వ్యక్తమవుతుండటం విశేషం. ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాల భారమంతా అంతిమంగా పన్నులు చెల్లిస్తున్న మధ్యతరగతి ప్రజానీకంపైనే పడుతోందని వారంటున్నారు. అధికారంలోకి వచ్చే పార్టీ ఏదైనా హిమాచల్‌లో ఉచితాలను నిలిపివేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. "అభివృద్ధి పనులకు ఉపయోగించాల్సిన నిధులు ఉచితాల కారణంగా పక్కదారి పడుతున్నాయన్నది నిస్సందేహం" అంటున్నారు సోలన్‌కు చెందిన రియా. ఆమె ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటేస్తున్నారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపైనా యువత నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. పదేళ్ల బీజేపీ పాలనను కొందరు విమర్శిస్తుంటే మరికొందరు ప్రశంసిస్తున్నారు. "బీజేపీ సారథ్యంలోని నియంతృత్వమా? విపక్ష ఇండియా కూటమి సంకీర్ణమా? కేంద్రంలో ఎవరికి మద్దతివ్వాలో తేల్చుకోలేకపోతున్నా. ఏమైనా రాజకీయాల్లో సానుకూల మార్పు మాత్రం కోరుకుంటున్నా" అంటున్నాడు మరో ఓటరు నితీశ్. బీజేపీ సర్కారు అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని, రాజ్యాంగ సంస్థలన్నింటినీ దుర్వినియోగం చేస్తోందని డిగ్రీ ఫస్టియర్ విద్యార్థి రోహిత్ విమర్శిస్తున్నారు. "మోదీకి ఓటేయడమంటే నియంతృత్వాన్ని సమర్థించడమే. అయితే సంకీర్ణ ప్రభుత్వాలు కూడా దేశానికి మంచివి కావు. కనుక ఇండియా కూటమికి ఓటేయడం కూడా సరికాదు" అంటున్నాడతను!

ఔత్సాహిక జర్నలిస్టు...

సంజౌలీ ప్రభుత్వ పీజీ కాలేజీలో జర్నలిజం చదువుతున్న అన్షుల్ ఠాకూర్ ఈసారి ఓటేయాలని ఉత్సాహంతో ఉన్నాడు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు కల్పించి, మహిళలకు భద్రతను పెంచేవారికే తన ఓటని స్పష్టంగా చెబుతున్నాడు. పారిశ్రామికవేత్త కావాలన్నది తన కల అని మరో పీజీ విద్యార్థి పరీక్షిత్ అంటున్నాడు. ఆధునిక సాంకేతికతను, స్టార్టప్ సంస్కృతిని, యువతను ప్రోత్సహించే వారికే తన ఓటని చెబుతున్నాడు. "ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఉమ్మడి పౌరస్మృతి, నూతన విద్యా విధానాలను సమర్థంగా అమలు చేయాలి. ఈశాన్య ప్రాంతాలతోపాటు లద్దాఖ్ వంటి ప్రదేశాలపై దృష్టి పెట్టాలి. భారత సంస్కృతిని పరిరక్షించాలి. తొలిసారి ఓటరుగా ఇది నా ఆకాంక్ష" అని సంజౌలీ పీజీ కాలేజీకి చెందిన మరో విద్యార్థి వశిష్ట్ శర్మ చెప్పాడు. అభ్యర్థులెవరూ నా అంచనాలకు తగ్గట్టుగా లేరు. అందుకే నా తొలి ఓటు నోటాకే" అని మండీకి చెందిన అదితి ఠాకూర్ చెప్పుకొచ్చింది.

## ఏపీ పాలిటిక్స్‌లో మరో కీలక పరిణామం..
## ఎన్నికల తర్వాత ఫస్ట్ టైమ్ భేటీ కానున్న బాబు, పవన్..!



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు ఈ నెల 13 ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. జూన్ 4వ తేదీన ఏపీలో ఏ పార్టీ అధికారం పీఠం దక్కించుకుంటుందో తెలియనుంది. దీంతో జూన్ 4న వెలువడనున్న ఫలితాలపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది..? నెక్స్ట్ ఏపీ ముఖ్యమంత్రి ఎవరూ అవుతారు..? వైసీపీ అధికారాన్ని నిలబెట్టుకుని జగన్ రెండో సారి ఏపీ సీఎం అవుతారా..? ఎన్డీఏ కూటమి పవర్‌లోకి వస్తుందా..? కూటమి గెలిస్తే సీఎం చంద్రబాబు అవుతారా..? పవన్ కల్యాణ్ అవుతారా..? అన్న చర్చలు ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా సాగుతున్నాయి. ఇదిలా ఉంటే, గెలుపు ఇటు వైసీపీ, అటు ఎన్డీఏ కూటమి ధీమాగా ఉన్నాయి. మేమే గెలుస్తామని.. ప్రమాణ స్వీకారాల తేదీలను సైతం పార్టీలు ఖరారు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఏపీ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకునుంది. ఈ నెల 31న టీడీపీ చీఫ్ చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భేటీ కానున్నారు. పోలింగ్ జరిగిన తీరు, ఎన్నికల అనంతరం రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలపై ఇరువురు నేతలు సమీక్షించనున్నారు. వీరితో పాటు 31న బీజేపీ నేతలు కూడా చంద్రబాబుని కలిసే అవకాశం ఉంది. దీంతో 31వ తేదీపై రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ భేటీలో బాబు, పవన్ కూటమి గెలిస్తే సీఎం ఎవరూ ఇతర ముఖ్య విషయాలు చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక, ఎన్నికల అనంతరం విదేశ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు ఇవాళ ఉదయమే హైదరాబాద్‌కు చేరుకున్నారు. 31న కీలక భేటీ ఉండటంతో రేపు (గురువారం) రాత్రికి అమరావతికి బాబు వెళ్లనున్నారు.

## ఢిల్లీలో కారును కడిగితే రూ.2,000 జరిమానా



ఢిల్లీ : దేశ రాజధానిలో తీవ్ర నీటి కొరత ఏర్పడిన నేపథ్యంలో వృథాను అరికట్టడానికి కీలక చర్యలను తీసుకుంటామని మంత్రి అతిషి ప్రకటించిన ఒకరోజు తర్వాత ఢిల్లీ జల్ బోర్డ్ నుంచి తాజాగా కొత్త ఆదేశాలు జారీ అయ్యాయి. ఇళ్లకు సరఫరా అయ్యే నీటిని వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం, పైపులతో కార్లను కడగడం, ట్యాంకులు పొంగిపొర్లడం ద్వారా నీళ్లను వృథా చేసినట్లయితే రూ.2000 జరిమానా విధించనున్నారు. నగరంలో నీటి సరఫరాను మెరుగుపరచడానికి అలాగే, వృధాను అరికట్టడానికి పర్యవేక్షణ కోసం మంత్రి అతిషి 200 బృందాలను ఏర్పాటు చేయాలని ఢిల్లీ జల్ బోర్డ్ %జజూ% ఎ అన్బరసుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ బృందాలు నివాస ప్రాంతాలను సందర్శించి తాగునీరు వృధా అవుతున్నాయో లేదో తనిఖీ చేస్తారు. పైప్‌ల నీటితో కార్లను కడగడం, నీటి ట్యాంకులు పొంగిపొర్లడం, గృహావసరాల కోసం ఉద్దేశించిన నీళ్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం, నిర్మాణ స్థలాల వద్ద తాగునీటిని ఉపయోగించడం వంటి కార్యకలాపాలు తనిఖీ చేస్తారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నీటిని వృధా చేసినట్లయితే రూ.2000 జరిమానా విధిస్తారు. ఢిల్లీలో ఉష్ణోగ్రత 48 డిగ్రీలకు పైగా నమోదవడం, మే ప్రారంభం నుంచి ఢిల్లీకి యమునా నీటి విడుదలను హర్యానా నిలిపివేయడంతో నీటి సంక్షోభం మరింత తీవ్రమైందని మంత్రి పేర్కొన్నారు. దక్షిణ ఢిల్లీలోని అనేక పరిసర ప్రాంతాలకు ఇప్పుడు రోజుకు రెండు సార్లు బదులుగా ఒకసారి మాత్రమే నీళ్లు సరఫరా చేస్తున్నారు. గ్రేటర్ కైలాష్, లజ్‌పత్ నగర్, పంచశీల్ పార్క్, హౌజ్ ఖాస్, చిత్తరంజన్ పార్క్ వంటి ఏరియాల్లో రోజులో ఒక్కసారి మాత్రమే నీళ్ల సరఫరా జరుగుతుంది. రోజుకు రెండుసార్లు నీరు సరఫరా అవుతున్న చోట రోజుకు ఒక్కసారైనా నీటిని నిలిపివేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని తెలుసు, అయితే నగరంలోని ఇతర ప్రజలకు నీళు సరఫరా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

## బీజేపీ విధానాలతో చిరు వ్యాపారులకు భారీ నష్టం
## : కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ



ఢిల్లీ : బీజేపీ అనుసరిస్తున్న విధానాలతో చిన్న వ్యాపారులు భారీగా నష్టపోయారని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ ఆరోపించారు. హర్యానాలోని మండిలో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ.. నోట్ల రద్దు, జీఎస్టీ వంటి చర్యలు దేశంలోని చిన్న వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపాయన్నారు. మోడీ హయాంలో ఉపాధి అవకాశాలు తగ్గాయని, గత 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగి పోయిందని తెలిపారు. అంతేగాక పర్యాటక రంగం కూడా నష్టాల్లోనే ఉందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చిరు వ్యాపారులను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ రంగం ద్వారానే ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుందని స్పష్టం చేశారు. దేశంలోని సంపదంతా కొద్దిమంది బిలియనీర్లకు నెమ్మదిగా అందజేస్తున్నారని ఆరోపించారు. దేశంలోని బొగ్గు, గనులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, అన్నీ మోడీ స్నేహితులకే అప్పగిస్తున్నారని తెలిపారు. దీనివల్ల దేశానికి చాలా నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపిల్ ధరను అదానీ నిర్ణయించే స్థాయికి దేశం వెళ్లిపోయిందనన్నారు.'హిమాచల్‌కు చెందిన చాలా మంది యువకులు సైన్యంలో చేరి దేశాన్ని కాపాడుతున్నారు. కానీ మోడీ తీసుకొచ్చిన అగ్నిపథ్ స్కీమ్‌తో యువకులకు అన్యాయం జరుగుతోంది. ఎందుకంటే ఏదైనా ఘటనలో అగ్నివీర్ మరణిస్తే.. అతనికి అమరవీరుడు హోదా రాదు. అంతేగాక వారి తల్లిదండ్రులకు పింఛను కూడా రాదు' అని వ్యాఖ్యానించారు. ఈ స్కీమ్‌ను కాంగ్రెస్ రద్దు చేస్తుందన్నారు.


## 'జగన్ ప్రమాణస్వీకార తేదీలో మార్పు ఉండదు'



అమరావతి : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ ఏపీ ప్రభుత్వ సలహాదారు, వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పకుండా మళ్లీ రాష్ట్రంలో వైసీపీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరూ ఊహించని రేంజ్‌లో సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎంత మంది కలిసి వచ్చినా.. ఎన్ని కూటములు ఏర్పడినా జగన్‌ను ఓడించడం సాధ్యం కాదని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే. జూన్ 9న రెండోసారి సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఉంటుంది. అందులో ఎలాంటి అనుమానం లేదని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. కౌంటింగ్ సమయంలో వైసీపీ నేతలంతా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అత్యంత అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ప్రత్యర్థి పార్టీ వాళ్ల ఆటలు సాగనివ్వకుండా చూడాలని చెప్పారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులే మనల్ని గెలిపిస్తారని అన్నారు. చంద్రబాబు హామీలపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. ఆయన అమలు చేసే ఉద్దేశం లేదుకనుక అన్నారు. చంద్రబాబు హామీలపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. ఆయన అమనే ఎలాంటి హామీలైనా ఇస్తాన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ పాలనకు ఏపీ ప్రజలు 100కు 200 వందల మార్కులు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ. 26వేల డ్వాక్రా రుణాలను సీఎం జగన్ రుణ మాఫీ చేశారన్నారు. ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే ప్రతి ఏటా రూ. 70 వేల కోట్లు అవుతుందన్నారు. అదే చంద్రబాబు చెప్పే హామీలు అమలు చేయాలంటే ప్రతి ఏటా రూ. 1.20 లక్షల కోట్లు అవుతుందని లెక్కలు చెప్పారు.

# కోల్‌కతా మే సవాల్

### తృణమూల్ కోటపై కమలం గురి!
### బెంగాల్లో 9 స్థానాలకు జూన్ 1న పోలింగ్




పోలింగ్ జరిగే లోక్‌సభ స్థానాలు డమ్ డమ్, బారాసత్, బసీర్హాట్, జయనగర్, మథురాపూర్, డైమండ్ హార్బర్, జాదవ్‌పూర్, కోల్‌కతా దక్షిణ్, కోల్‌కతా ఉత్తర్ పశ్చిమ బెంగాల్‌లో సార్వత్రిక ఎన్నికల ఘట్టం తుది అంకానికి చేరింది. ఆరు విడతల్లో 33 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయి. మిగతా 9 స్థానాల్లో జూన్ 1న చివరిదైన ఏడో విడతలో పోలింగ్ జరగనుంది. వీటిలో చాలా సీట్లు కోల్‌కతా నగర పరిధిలో ఉన్నవే. ఇవన్నీ అధికార తృణమూల్ ఖాతాలోని స్థానాలే. ఈసారి వాటిపై కమలనాథులు కన్నేశారు. దాంతో బీజేపీ, తృణమూల్ మధ్య హోరాహోరీ సాగుతోంది. బెంగాల్లో ఇండియా కూటమికి మమత దూరంగా ఉండటంతో కాంగ్రెస్–సీపీఎం కలిసి పోరాడుతున్నాయి. ఈ నేపథ్యంలో కీలక సీట్లపై ఫోకస్... – సాక్షి, నేషనల్ డెస్క్

డైమండ్ హార్బర్... అభిషేక్ హ్యాట్రిక్ గురి

బ్రిటిషర్ల కాలంలో నిర్మించిన డైమండ్ హార్బర్ పోర్టు యూరప్‌కు ముడి సరుకుల రవాణా హబ్‌గా వెలుగు వెలిగింది. ఈ నియోజవర్గంలో 2009లో తృణమూల్ జెండా పాతింది. గత రెండు ఎన్నికల్లోనూ మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీ గెలిచారు. ఈసారి హ్యాట్రిక్‌పై గురిపెట్టారు. బీజేపీ ఇక్కడ గత ఎన్నికల్లో రెండో స్థానలో నిలిచినా పోయినసారి 4.7 లక్షల పైగా ఓట్లు దక్కించుకుంది. ఈసారి అభిజిత్ దాస్ (బాబీ)ను రంగంలోకి దించింది. సీపీఎం నుంచి ప్రతీకుర్ రెహ్మాన్ పోటీలో ఉన్నారు.

కోల్‌కతా ఉత్తర్.. తృణమూల్ వర్సెస్ మాజీ

తృణమూల్‌కు మరో కంచుకోట. 2009లో ఉనికిలోకి వచ్చింది. తృణమూల్ సీనియర్ నేత సుదీప్ బందోపాధ్యాయ్ హ్యాట్రిక్ కొట్టారు. ఈసారీ బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి తృణమూల్ మాజీ నేత తపస్ రాయ్ పోటీ చేస్తున్నారు. తృణమూల్ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, పార్టీ డిప్యూటీ చీఫ్ విప్‌గా ఉన్న ఆయన ఇటీవల తన ఇంట్లో ఈడీ సోదాలు జరిగిన కొద్ది రోజులకే బీజేపీ తీర్థం పుచ్చుకోవడం విశేషం! లెఫ్ట్ మద్దతుతో కాంగ్రెస్ తరపున ప్రదీప్ భట్టాచార్య బరిలో ఉండటంతో ముక్కోణపు పోరు నెలకొంది. 20 శాతం పైగా ఉన్న ముస్లిం ఓటర్లు ఇక్కడ కీలకం.

జాదవ్‌పూర్... బరిలో బెంగాలీ నటి

ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోట. కోల్‌కతా పరిధిలోని ఈ స్థానంలో 2009 నుంచీ తృణమూల్ వరుస విజయాలు సాధిస్తోంది. సిట్టింగ్ ఎంపీ, ప్రముఖ నటి మిమి చక్రవర్తి ఇటీవలే తృణమూల్‌కు, లోక్‌సభ సభ్యత్వానికి గుడ్‌బై చెప్పారు. దాంతో ఈసారి మరో బెంగాలీ నటి, తృణమూల్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సయానీ ఘోష్‌కు దీదీ టికెటిచ్చారు. బీజేపీ నుంచి అనిర్బన్ గంగూలీ, సీపీఎం నుంచి శ్రీజన్ భట్టాచార్య బరిలో ఉన్నారు.

కోల్‌కతా దక్షిణ్... దీదీ అడ్డా

ఇది మమత కంచుకోట. 1991, 1996ల్లో కాంగ్రెస్ తరపున గెలిచిన ఆమె తర్వాత 2009 దాకా సొంత పార్టీ తృణమూల్ తరపున నెగ్గారు. ఆమె సీఎం అయ్యాక కూడా ఇక్కడ తృణమూల్ జెండాయే ఎగురుతోంది. ఈసారి కూడా సిట్టింగ్ ఎంపీ మాలా రాయ్ బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి దేబశ్రీ చౌదరి, సీపీఎం అభ్యర్థిగా సైరా షా హలీం రేసులో ఉన్నారు. పోటీ ప్రధానంగా తృణమూల్, బీజేపీ మధ్యే నెలకొంది.

జయనగర్...టఫ్ ఫైట్

అపార అటవీ సంపదకు నెలవైన ఎస్సీ రిజర్వుడ్ స్థానం. సజ్నేఖాలీ పక్షుల సంరక్షణ కేంద్రం, సుందర్బన్ మాగ్రూవ్ నేషనల్ పార్క్ దీని పరిధిలోవే. 2004 దాకా ఆరెస్పీ కంచుకోట. 2014 నుంచి తృణమూల్ పాగా వేసింది. ఆ పార్టీ సిట్టింగ్ ఎంపీ ప్రతిమా మండల్ హ్యాట్రిక్‌పై గురి పెట్టారు. బీజేపీ నుంచి గత ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చిన అశోక్ కందారీయే మళ్లీ బరిలో ఉన్నారు. 2019లో ఆయనకు 4.5 లక్షల ఓట్లు వచ్చాయి! కాంగ్రెస్ దన్నుతో సీపీఎం సమేంద్రనాథ్ మండల్‌ను పోటీలో నిలిపింది.

మథురాపూర్.. హోరాహోరీ

ఈ కూడా ఎస్సీ రిజర్వుడ్ స్థానంలో కమ్యూనిస్టులదే ఆధిపత్యం. 94 శాతం మంది గ్రామీణ ప్రజలే. 30 శాతం మంది ఎస్సీ ఓటర్లు. 2009 తర్వాత ఇక్కడ తృణమూల్ జెండా పాతింది. ఆ పార్టీ నుంచి బపీ హల్దార్ పోటీలో ఉన్నారు. బీజేపీ అశోక్ పురకాయిత్‌ను బరిలోకి దించింది. కాంగ్రెస్ దన్నుతో సీపీఎం శరత్ చంద్ర హల్దర్‌ను పోటీలో నిలిపింది. దీంతో త్రిముఖ పోరు ఆసక్తికరంగా మారింది.

# ఫైనల్ పంచ్ ఎవరిదో!

### బిహార్లో 8 స్థానాలకు జూన్ 1న పోలింగ్

### బిహార్‌లో లోక్‌సభ ఎన్నికలు తుది అంకానికి చేరుకున్నాయి. 40 సీట్లకు గాను ఆరు విడతల్లో 32 చోట్ల ఎన్నికలు ముగిశాయి.



ఢిల్లీ : చివరిదైన ఏడో దశలో 8 లోక్‌సభ స్థానాల్లో పోలింగ్‌కు రంగం సిద్ధమైంది. వీటిలో బీజేపీ 5 సిట్టింగ్ స్థానాలు. 2 జేడీ(యూ), 1 రాష్ట్రీయ లోక్ మోర్చా చేతిలో ఉన్నాయి. ఎన్డీఏకు ఈసారి రెబల్స్‌తో పాటు ఇండియా కూటమి నుంచి గట్టి సవాల్ ఎదురవుతోంది.

ఈ నేపథ్యంలో కీలక స్థానాలపై ఫోకస్...

నలంద... జేడీయూ కంచుకోట

అలనాటి విఖ్యాత నలంద విశ్వవిద్యాలయ చరిత్రకు సాక్ష్యంగా నిలిచే నియోజకవర్గం. సారవంతమైన గంగా పరీవాహక ప్రాంతంలో ఉంటుంది. ఇది జేడీయూ కంచుకోట. బీజేపీ ఇక్కడ ఖాతాయే తెరవలేదు. గత ఎన్నికల్లో కౌసలేంద్ర కుమార్ జేడీ(యూ) నుంచి హ్యాట్రిక్ విజయం నమోదు చేశారు. ఈసారీ ఆయనే బరిలో ఉన్నారు. ఇండియా కూటమి తరపున సీపీఐ (ఎంఎల్) నుంచి సందీప్ సౌరవ్ పోటీ చేస్తున్నారు. కమ్యూనిస్టులు గతంలో ఇక్కడ మూడుసార్లు గెలిచారు.

ఆరా... రైట్ వర్సెస్ లెఫ్ట్

మొదట్లో దీని పేరు షాబాద్. 1977లో ఆరాగా మారింది. ఆర్కే సింగ్ 2014లో తొలిసారి ఇక్కడ కాషాయ జెండా ఎగరేశారు. 2019లోనూ నెగ్గిన ఆయన ఈసారి హ్యాట్రిక్ కోసం ఉవ్విళ్లూరుతున్నారు. ఇండియా కూటమి తరపున సీపీఎం (ఎంఎల్) అభ్యర్థి సుధామా ప్రసాద్ బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో సీపీఐ (ఎంఎల్)కు ఇక్కడ 4 లక్షల పైగా ఓట్లొచ్చాయి! రైట్, లెఫ్ట్ పార్టీల వార్ ఇక్కడ ఉత్కంఠ రేపుతోంది.

పట్నా సాహిబ్... రవిశంకర్‌కు సవాల్

సిక్కుల మత గురువు గురు గోవింద్‌సింగ్ జన్మస్థలం. 2008లో ఏర్పాటైంది. 2009, 2014ల్లో బాలీవుడ్ షాట్‌గన్ శత్రుఘ్న సిన్హా బీజేపీ తరపున గెలిచారు. 2019లో ఎన్నికల ముందు శత్రుఘ్న బీజేపీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. దాంతో 20 ఏళ్లుగా రాజ్యసభకు ప్రాతినిధ్య వహిస్తున్న సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్‌ను బీజేపీ బరిలో దించింది. శత్రుఘ్నను ఆయన 2.8 లక్షల పైగా ఓట్ల మెజారిటీతో ఓడించారు. ఈసారి కూడా బీజేపీ నుంచి ఆయనే బరిలో ఉన్నారు. ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ తరపున లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ తనయుడు అన్షుల్ అవిజిత్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్, ఆర్జేడీలకు మంచి ఓటు బ్యాంకు ఉండటంతో బీజేపీ గట్టి పోటీ ఎదుర్కొంటోంది.

పాటలీపుత్ర... లాలుకు ప్రతిష్టాత్మకం

గత రెండు ఎన్నికల్లోనూ ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మీసా భారతిని బీజేపీ నేత రామ్ కృపాల్ యాదవ్ ఓడించారు. 2009లో లాలు కూడా ఇక్కడ ఓటమి చవిచూశారు. లాలుకు ఒకప్పటి నమ్మినబంటు రాంకృపాల్ బీజేపీ అభ్యర్థిగా ఉన్నారు. బీజేపీ తరపున రెండుసార్లు వరుసగా గెలిచిన ఆయన 2004లో ఇక్కడ ఆర్జేడీ అభ్యర్థిగా బీజేపీని ఓడించడం విశేషం. ఆర్జేడీ నుంచి మీసా భారతి మళ్లీ పోటీ చేస్తున్నారు. కుమార్తెను ఎలాగైనా లోక్‌సభకు పంపాలని కలలుగంటున్న లాలుకు ఈ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. కాంగ్రెస్ దన్ను ఆర్జేడీకి కలిసొచ్చే అంశం.

కరాకట్.. బీజేపీకి పవన్ గండం

ఇక్కడ కుష్వాహా (కోయెరి) సామాజికవర్గానిదే ఆధిపత్యం. గత మూడు ఎన్నికల్లోనూ ఆ వర్గం నేతలే గెలుస్తున్నారు. కుష్వాహాలు, రాజ్‌పుత్‌లు, యాదవులు ఇక్కడ రెండేసి లక్షల చొప్పున ఉంటారు. గతేడాది బీజేపీలో చేరిన భోజ్‌పురి స్టార్ పవన్ సింగ్ ఇప్పుడు పార్టీకి కొరకరాని కొయ్యగా మారారు. ఇక్కడ టికెట్ ఆశించి భంగపడి ఇండిపెండెంట్‌గా బరిలో దిగారు. ఇండియా కూటమి తరపున సీపీఐ (ఎంఎల్) నుంచి రాజారాం సింగ్ కుష్వాహా బరిలో ఉన్నారు. ఎన్డీయే నుంచి రాష్ట్రీయ లోక్ మోర్చా వ్యవస్థాపకుడు ఉపేంద్ర కుష్వాహా పోటీ చేస్తున్నారు. పవన్ సింగ్ నామినేషన్‌కు జనం భారీగా వచ్చారు. త్రిముఖ పోటీలో ఎన్డీఏ ఎదురీదుతోంది.

జహానాబాద్... జేడీయూ వర్సెస్ ఆర్జేడీ

'రెడ్ కారిడార్'లో అత్యంత సున్నితమైన నక్సల్స్ ప్రభావిత నియోజకవర్గం. కమ్యూనిస్టులకు కంచుకోట. 1998 నుంచీ ఆర్జేడీ, జేడీయూ మధ్య చేతులు మారుతోంది. 2014లో రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ నెగ్గింది. 2019లో జేడీ(యూ) నేత చందేశ్వర్ ప్రసాద్ కేవలం 1,751 ఓట్ల తేడాతో ఆర్జేడీ అభ్యర్థి సురేంద్ర ప్రసాద్ యాదవ్‌ను ఓడించారు. ఈసారి కూడా వారిద్దరే బరిలో ఉన్నారు.

# ప్రపంచ న్యాయస్థానం తీర్పుని సమర్థించిన భారత న్యాయమూర్తి!




ఢిల్లీ: ఇజ్రాయెల్ సైన్యం (మే 26, 2024) రఫా నగరంపై బాంబు దాడలతో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఐతే గత శుక్రవారమే అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఇజ్రాయెల్‌ని రఫా నగరంపై సైనిక దాడులను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సమర్థించారు అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) లోని భారత ప్రతినిధి, న్యాయమూర్తి దల్వీర్ భండారీ. ఆయన అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా ఓటు కూడా వేశారు. భండారీ 2012 నుంచి ఐసీజే సభ్యుడిగా ఉన్నారు. ఆయన న్యాయమూర్తిగా తన కెరీర్‌లో అనేక గొప్ప మైలురాయి కేసులను వాదించారు. ఆయన అక్టోబర్ 28, 2005న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ప్రజావాజ్యం, రాజ్యాంగ చట్టం, క్రిమినల్ చట్టం, సివిల్ ప్రొసీజర్, అడ్మినిస్ట్రేటివ్ లా, ఆర్బిట్రేషన్, ఫ్యామిలీ లా, కార్మిక- పారిశ్రామిక చట్టం, కార్పొరేట్ చట్టం వంటి అంశాలలో ఆయన అనేక తీర్పులు ఇచ్చారు. అంతర్జాతీయ న్యాయస్థానంకి సంబంధించిన సముద్ర వివాదాలు, అంటార్కిటికాలో తిమింగలం వేట, మారణహోమం, కాంటినెంటల్ షెల్ఫ్ డీలిమిటేషన్, అణు నిరాయుధీకరణ, ఉగ్రవాదానికి ఆర్థిక సహాయం, సార్వభౌమ హక్కుల ఉల్లంఘన వంటి అన్ని కేసులతో భండారీ సంబంధం కలిగి ఉన్నారు. న్యాయమూర్తి భండారీ అనేక సంవత్సరాలు ఇంటర్నేషనల్ లా అసోసియేషన్ ఢిల్లీ సెంటర్‌కు అధ్యక్షత వహించారు. సుప్రీంకోర్టుకు జడ్జిగా రాకముందు బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. విడాకుల కేసులో అతడిచ్చిన తీర్పుతో హిందూ వివాహ చట్టం, 1955ను సవరించేలా కేంద్రాన్ని ప్రేరేపించింది. కాగా, ఇజ్రాయెల్ ఇజ్రామారణహోమా చర్యలపై దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన దరఖాస్తుకు ప్రతి స్పందనగా ఐసీజే ప్రిసైడింగ్ జడ్జి నవాఫ్ సలామ్ ఇజ్రాయెల్ దాడులను నిలిపివేయాలంటూ తీర్పుని ప్రకటించడం జరిగింది. అంతేగాదు ఇజ్రాయెల్ తక్షణమే ఎటువంటి అవరోధం లేని మానవతా సహాయాన్ని అందించాలని, అలాగే మారణహోమం ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న యూఎన్ సంస్థలకు సహకరించాలని ఈ తీర్పులో నొక్కి చెప్పింది ఐసీజే. అయితే ఈ తీర్పుకి ఉగాండాకు చెందిన న్యాయమూర్తులు జూలియా సెబుటిండే, ఇజ్రాయెల్ హైకోర్టు మాజీ అధ్యక్షుడు జడ్జి అహరోన్ బరాక్ మాత్రమే భిన్నాభిప్రాయాలతో వ్యతిరేకంగా ఓటు వేశారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ అభ్యర్థులకు బిగ్ అప్‌డేట్..!




గ్రూప్-1 ప్రిలిమ్స్ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక అప్‌డేట్ ఇచ్చింది. జూన్ ఒకటో తేదీ మధ్యాహ్నం నుంచి హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జరుగనున్న విషయం తెలిసిందే. పరీక్ష కోసం టీజీపీఎస్సీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్రంలోని 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు దరఖాస్తులు స్వీకరించారు. జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహిస్తున్నది. జూన్ ఒకటి నుంచి టీజీసీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ tspsc.gov.in లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నది.

## నల్గొండ బైపాస్ పై అధికారులతో మంత్రి చర్చలు..



నల్గొండ రూపురేఖలను మార్చేసే నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో రూ.524.85 కోట్లతో నిర్మించ తలపెట్టిన ప్రతిష్టాత్మకమైన ఈ బైపాస్ రోడ్డుకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాలుగు లేన్లుగా 14 కి.మీ నిర్మిస్తున్న ఈ రోడ్డును ఎలక్షన్ కోడ్ ముగియగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా పూర్వపనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి "స్టాండింగ్ ఫైనాన్స్ కమిటి" లో అనుమతులు ప్రక్రియ రెండు మూడు రోజుల్లో పూర్తవుతుందని.. వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా అలసత్వం లేకుండా పనులు ముందుకు సాగాలని ఆయన సూచించారు. గత పదేండ్లలో ప్రభుత్వం రోడ్ల నిర్మాణంపై నిర్లక్ష్యం వహించడం వల్ల రోడ్లన్ని పాడై రోజు ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా బైపాస్ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## కేంద్రం.. గుట్టు చప్పుడు కాకుండా




దేశవ్యాప్తంగా కొన్ని నెలల పాటు హింసాత్మక పరిస్థితులు, దాడులు, నిరసన ప్రదర్శనలకు దారి తీసిన అత్యంత వివాదాస్పద యాక్ట్.. జాతీయ పౌరసత్వ సవరణ చట్టం. ఇది మరోసారి తెర మీదికి వచ్చింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తుదిదశకు చేరుకున్న వేళ.. వివాదాలకు తెర తీసినట్టయింది. జూన్ 1వ తేదీన చివరి విడత అంటే ఏడో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగాల్సిన ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం.. గుట్టు చప్పుడు కాకుండా పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చింది. కేంద్రంలో అధికారంలో భారతీయ జనతా పార్టీకి ఏ మాత్రం కొరుకుడు పడని విధంగా తయారైన పశ్చిమ బెంగాల్‌లో దీన్ని మొట్టమొదటిసారిగా అమలు చేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీ చేసింది. జాతీయ పౌరసత్వ సవరణ చట్టం రూల్స్ 2024 ప్రకారం ధృవీకరణ పత్రాలను మంజూరు చేసే ప్రక్రియ పశ్చిమ బెంగాల్ ప్రారంభించినట్లు వెల్లడించింది. పశ్చిమ బెంగాల్ నుంచి దాఖలైన తొలి సెట్ దరఖాస్తులకు నేడు పశ్చిమ బెంగాల్ సాధికార కమిటీ సర్టిఫికెట్లను మంజూరు చేసినట్లు పేర్కొంది. హర్యానా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల సాధికార కమిటీలు కూడా సీఏఏ రూల్స్ ప్రకారం- దరఖాస్తుదారులకు పౌరసత్వ సర్టిఫికెట్లను మంజూరు చేశాయి. క్రమంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇది అమలులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణ, తమిళనాడు, కేరళ వంటి కొన్ని రాష్ట్రాలు దీన్ని తాము అమలు చేయబోమంటూ అసెంబ్లీలో తీర్మానించిన విషయం తెలిసిందే పౌరసత్వ సవరణ చట్టాన్ని ఈ ఏడాది మార్చి 11వ తేదీన నోటిఫై చేసిన విషయం తెలిసిందే. దీని ప్రకారం- సీఏఏ నిబంధనల కింద దాఖలయ్యే దరఖాస్తులను పరిశీలించడానికి, వాటిని ప్రాసెస్ చేయడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జిల్లా, రాష్ట్ర స్థాయి సాధికార కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ద్వారా ఆ దరఖాస్తులను పరిశీలించి పౌరసత్వ సర్టిఫికెట్లను మంజూరు చేయొచ్చని సిఫారసు చేస్తాయి. దరఖాస్తుల ప్రాసెసింగ్ పూర్తిగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా జరుగుతుంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందూ, సిక్, జైన, బౌద్ధ, పార్సీ, క్రైస్తవ సామాజిక వర్గాలకు పౌరసత్వాన్ని కల్పించడం దీని ఉద్దేశం. ఆయా దేశాల నుంచి భారత్‌కు వచ్చిన ముస్లింలకు ఇది వర్తించదు.

## వందేభారత్ లో భారీ పేలుడు.. భయాందోళనలో ప్రయాణికులు



దేశంలోనే ఆధునిక రైలు వందే భారత్‌కు మధ్యప్రదేశ్‌లోని మోరెనా జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. ఇక్కడ మొరెనా స్టేషన్ సమీపంలో రైలులో పెద్ద పేలుడు సంభవించింది. రైలు ఆగిపోయింది. పేలుడు సంభవించిన వెంటనే ప్రయాణికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. వందే భారత్‌కు వెల్డింగ్ బెల్ట్ ట్యూమర్ తగిలిందని ఆ తర్వాత తేలింది. అది ఢీకొన్న తర్వాత పెద్ద శబ్దంతో పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటన తర్వాత.. వందే భారత్ మోరెనా స్టేషన్ సమీపంలో సుమారు 40 నిమిషాల పాటు నిలిచింది. ఈ ప్రమాదం బుధవారం ఉదయం 10 గంటల సమయంలో జరిగింది. రైలు రాణి కమలపాటి రైల్వే స్టేషన్ నుంచి నిజాముద్దీన్ వైపు వెళ్తుండగా%ౌ% ఈఘటన చోటు చేసుకుంది. ఉదయం 5:40 గంటలకు రాణి కమలాపతి రేవాల్ స్టేషన్ నుంచి రైలు బయలు దేరింది. ఝాన్సీ నుంచి ఉదయం 8:48 గంటలకు బయలుదేరి 9:48 గంటలకు గ్వాలియర్ చేరుకుంది. 20 నిమిషాల తర్వాత మొరెనా రైల్వే స్టేషన్‌లోని వెల్డింగ్ బెల్ట్ ట్యూమర్‌ను ఢీకొట్టింది. ధాటికి వెల్డింగ్ బెల్ట్ ఢీకొనడంతో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి రైలు నిలిచిపోయింది. ఈ పేలుడుతో రైలులో కూర్చున్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరిగిందో ప్రయాణికులకు అర్థం కాలేదు. ఇంతలో మోరెనా స్టేషన్‌లో ఉన్న రైల్వే అధికారులు, రైల్వే పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటన తర్వాత టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని రైలు మొత్తం పరిశీలించారు. విచారణలో కొంత సమయం తర్వాత వారికి వెల్డింగ్ బెల్ట్ ట్యూమర్ కనిపించింది. దాన్ని తొలగించి వాహనం మొత్తాన్ని పరిశీలించారు. సాంకేతిక సిబ్బంది సమస్య ఉన్నట్లు అనుమానించిన ప్రతి చోటా పరిశీలించారు. దీంతో ఘటనా స్థలంలో రైలు 40 నిమిషాల పాటు నిలిచిపోయింది. ఇక ఎలాంటి అవాంతరాలు ఉండవని సాంకేతిక సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత రైలును ఆగ్రాకు పంపించారు.

# సంక్షేమ పాలనలో ఎన్టీఆర్ అడుగుజాడ





తెలుగు సినిమా రంగాన్ని, దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతం. జీవితంలో ఆయన అధిరోహించిన ప్రతి మెట్టు తన స్వయంకృషితో సాధ్యమైనదే. యువకుడిగా ఉన్న నాడు కావచ్చు, రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన నాడు కావచ్చు ఆయనలోని కళాత్మక దృక్పథం, నైపుణ్యం, కష్టపడి పని చేసే తత్వంలో ఏ మాత్రం మార్పు రాలేదు. నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తూ, ఇంతకంటే గొప్పగా ఎలా చేయాలి అని అన్వేషిస్తూ ప్రతి అడుగులో ప్రజాభిమానాన్ని చూరగొన్న ఎన్టీఆర్ జీవితం నుంచి యువత తెలుసుకోవలసింది, నేర్చుకోవలసింది ఎంతో ఉంది. ఎన్టీఆర్ ఒకటి, రెండు రంగాలకు పరిమితమైన వ్యక్తి కాదు. విజయం సాధించి నిలవటమే కాదు... అడుగు పెట్టిన ప్రతి రంగంలోనూ నూతన మార్గాన్ని నిర్మించి, ముందు తరాలను అదే బాటలో నడిపించే ప్రయత్నం చేశారు. ఆ బాటలు నేటికీ ఆయా రంగాలకు దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయి. నేను యువకుడిగా ఉన్నప్పుడు ఎన్టీఆర్ సినిమాలు చూశాను. యువ శాసనసభ్యునిగా ఎన్టీఆర్ పాలనాదక్షతను చూశాను. వారి ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్ర జరిగిన సమయంలో ప్రజాస్వామ్యం పట్ల వారికున్న గౌరవాన్ని చూశాను. వారు ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలంటే ఎన్టీఆర్‌కు ఉన్న ప్రేమను, గౌరవాన్ని చూశాను. వారు మనకు దూరమైన పాతికేళ్ళ తర్వాత కూడా ఆయా రంగాల్లో ఎన్టీఆర్ ముద్రనూ చూశాను. ఎన్టీఆర్ తర్వాతి తరం వ్యక్తిగా... ఆ తర్వాత మూడు తరాలను నేను చూశాను. అయితే నేటికీ ఎన్టీఆర్ అంటే ప్రజలకు అదే గౌరవం, అదే అభిమానం. దీని కారణం వారి నిబద్ధత, అంకితభావం, కార్యదీక్షలే. సినిమా రంగంలో నూతనత్వంతో కూడిన వారి నైపుణ్యం, చేసిన కృషి, కొత్త వారికి ఇచ్చిన అవకాశాలు తెలుగు సినిమా స్థాయిని పెంచాయి. ప్రజలే దేవుళ్ళు-సమాజమే దేవాలయం అనే విధంగా వారు ఇచ్చిన ప్రజాస్వామ్య నిర్వచనం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి మంత్రంగా నిలిచింది. నిలువెత్తు స్ఫురద్రూపంతో, తెలుగుదనం ఉట్టిపడే ఆహార్యంతో కనిపించే ఎన్టీఆర్ సినిమా రంగంలో సృష్టించిన నూతన ఒరవడి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఆ రోజుల్లోనే సాంకేతికంగా తెలుగు సినిమాను ఉన్నత స్థానంలో నిలిపే ప్రయత్నాల్లో భాగంగా ఆయన ఎందరో నూతన నటీనటులు, సాంకేతిక నిపుణులు, కళాకారులను సినిమా రంగానికి పరిచయం చేశారు. అయితే నూతన ప్రయోగాలు సఫలం కావాలంటే ఆర్థిక దన్ను కూడా అవసరమే. అందుకే ఆయన స్వయంగా నిర్మించిన చిత్రాల్లోనే ఎన్టీఆర్ ప్రయోగాలకు పెద్ద పీట వేసేవారు. దర్శక, నిర్మాతలతో పాటు తోటి నటీనటులకు ఎన్టీఆర్ ఇచ్చిన గౌరవం తెలుగు చలన చిత్ర పరిశ్రమ నేటికీ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతోంది. అన్నింటికీ మించి ఆయన సమయపాలన గురించి ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. వారు నటుడిగా ఎంత ఉన్నతులో, సమయపాలన విషయంలో అంతే ఉన్నతంగా ఆదర్శంగా నిలిచారు. వారు షూటింగ్‌కు ఆలస్యంగా వచ్చిన రోజు మచ్చుకు ఒక్కటైనా లేదంటే తెలుస్తుంది కదా, సమయపాలనకు వారు ఇచ్చే గౌరవం. జీవితంలో యువత ఇదొక్కటి నేర్చుకోగలిగితే చాలు, చాలా సమస్యలు వాటంతట అవే తొలగిపోతాయి. మిగిలిన వారికి మన మీద గౌరవం పెరుగుతుంది. ఇది నేను ప్రత్యక్షంగా నా జీవితంలోనూ గమనించాను. ఎన్టీఆర్ రాజకీయ రంగప్రవేశం ఆ రోజుల్లో ఓ సంచలనం. సరిగ్గా ఆ సమయానికి పదేళ్ళ ముందు నేను ఎమర్జెన్సీ సందర్భంగా జైలుశిక్షను అనుభవించి, ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనే నిర్ణయానికొచ్చాను. ఎన్టీఆర్ పార్టీ పెట్టడానికి ముందే అంటే 1978లో ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు శాసనసభ్యుడిగా నన్ను ఆదరించారు. ఎన్టీఆర్ నూతన పార్టీని స్థాపించినప్పుడు ఆనందించిన వారిలో నేను కూడా ఉన్నాను. ఆ సమయంలో ప్రజాప్రతినిధిగా ఆనందం కంటే కూడా, ఈయన పాలన ఎలా సాగుతుందనే ఆసక్తి నాలో ఉండేది. ఆయన్ను ప్రజలు సినిమాల్లోనే కాదు, రాజకీయాల్లో కూడా గుండెల్లో పెట్టుకుంటారని నేను బలంగా విశ్వసించాను. 1983 ఎన్నికల్లో ఎన్టీఆర్ ప్రభంజనం బలంగా వీచింది. అయితే ఆ సమయంలో కూడా తెలుగు దేశం, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను కాదని ఉదయగిరి ప్రజలు మరోసారి నన్ను శాసనసభ్యుడిగా గెలిపించి ఆదరించారు. ఆ విధంగా వారి పాలనా విధానాన్ని దగ్గరగా గమనించగలిగాను. ముఖ్యమంత్రి అయిన తర్వాత వారు ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు చూసి ఎంతో ఆనందం కలిగింది. అప్పటి వరకూ ఉన్న రాజకీయాలకు, ఎన్టీఆర్ తర్వాత రాజకీయాలకు తేడా స్పష్టంగా కనిపించింది. ఒక్క మాటలో చెప్పాలంటే రాజకీయాల్లో ప్రజల భాగస్వామ్యం మరింత పెరిగింది. అధికారంలోకి రాకముందుకంటే, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ మరింత ఎక్కువగా శ్రమించారు. యువతను, మహిళలను రాజకీయాలు సహా అన్ని రంగాల్లో ఎన్టీఆర్ ప్రోత్సహించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, తరతరాలుగా వివక్షకు గురౌతున్న వర్గాల సాధికారత కోసం ఎన్టీఆర్ యుద్ధ ప్రాతిపదికన ముందుకు సాగుతూ, అనుకున్నదే తడవుగా, ఆలోచన వచ్చిన వెంటనే చర్చించి, సమగ్రమైన విధానాన్ని ప్రతిపాదించి, రూపొందించి పేదలకు అనుకూలమైన, అనువైన పథకాలకు రూపకల్పన చేశారు. ప్రతిపాదించడంలో చూపించిన ఉత్సాహాన్ని, ఆయా పథకాలు అమలయ్యి గడపగడపకు చేరుకునే దాకా కొనసాగించారు. రాజకీయాల్లో ఇలాంటి నిబద్ధత అత్యంత కీలకం. దాన్ని ఎన్టీఆర్ ఆచరణలో చూపించే ప్రయత్నం చేశారు. విజయవంతం అయ్యారు. నేటికీ దేశంలోని అనేక పార్టీల ప్రభుత్వాలు ఇస్తున్న హామీలు, నూతన సంక్షేమ పథకాల వెనుక ఎన్టీఆర్ వేసిన పునాది కనిపిస్తుంది. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలకు ఎన్టీఆర్ ఇచ్చిన ప్రోత్సాహం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు, తెలుగు ప్రముఖుల విగ్రహాల ఏర్పాటు వంటి కార్యక్రమాల ద్వారా మన ఘనతను ముందుతరాలకు చాటిచెప్పి, భాష-సంస్కృతుల సంరక్షణకు బలమైన పునాది వేశారు. ఎన్టీఆర్ చేపట్టిన కార్యక్రమాల్లో నా మనసును ఇవి విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాక మహిళల అభ్యున్నతి కోసం ఆస్తిలో ఆడపిల్లలకు సమాన హక్కు, జిల్లా మండల పరిషత్తుల్లో 9 శాతం చైర్మన్ పదవులు వారికే రిజర్వు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం వారికే కేటాయించారు. మొత్తం మహిళల కోసం 14 పథకాలు చేపట్టి వాటి సత్వర అమలు కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. అన్నింటికీ మించి అవినీతి రహిత పాలన కోసం ఎన్టీఆర్ నిక్కచ్చిగా వ్యవహరించారు. అవినీతికి దూరంగా, ప్రజలకు దగ్గరగా సాగేందుకు అనేక ఒడిదొడుకుల్ని తట్టుకుని నిలబడ్డారు. ముఖ్యంగా తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని, జాతీయవాద భావనతో మిళితం చేసి ఎన్టీఆర్ బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళారు. దీనికి కారణం తెలుగు వారికి మాత్రమే ప్రత్యేకమైన ఆత్మగౌరవం కల్పించడానికి కాదు, ప్రతి భాష, ప్రతి రాష్ట్రం తమదైన ఆత్మగౌరవాన్ని సాధించుకునే విధంగా స్ఫూర్తిని నింపడానికే. 1984 ఆగస్టులో ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట ఎన్టీఆర్ నిర్వహించిన ప్రజాయాత్రకు నేను, జైపాల్ రెడ్డి మద్దతుగా నిలబడ్డాము. వారిని అన్యాయంగా పదవీచ్యుతుల్ని చేయటాన్ని నిరసిస్తూ వారికి మద్దతుగా నిలబడ్డాను. ఆ సందర్భం ప్రజాస్వామ్యంలో జరిగిన అతిగొప్ప ప్రజావిప్లవంగా రూపొందింది. అదే సమయంలో మిత్రపక్షాల మద్దతు కూడగట్టుకుని న్యూఢిల్లీ రాంలీలా మైదానంలో ఎన్టీఆర్ నిర్వహించిన సభ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు దిశగా మార్గం సుగమం చేసింది. 1986లో తమిళనాడులోని మెరీనా బీచ్‌లో జరిగిన సభలో నేషనల్ ఫ్రంట్ ఏర్పాటును ప్రకటించారు. అదే సమయంలో ఈ చారిత్రక కూటమికి చైర్మన్‌గా ఎన్టీఆర్‌ను ఎన్నుకున్నారు. చైర్మన్ హోదాలో 1988లో కృష్ణా తీరాన విజయవాడ వేదికగా నిర్వహించిన కాంగ్రెసేతర పక్షాల ఐక్య వేదికగా, ఓ చారిత్రక ఘట్టంగా నిలిచింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నాయకులతో ఆ సభ ఓ మినీ భారతదేశాన్ని తలపించింది. దేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వ ఏర్పాటుకు శ్రీకారం పలికింది. ఈ కృషి వెనుక ఎన్టీఆర్ ఆలోచన మనల్ని ఆశ్చర్యపరుస్తుంది. ఇది కేవలం నా కోసం కాదు, భవిష్యత్‌లో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఒంటరిగా నిలబడి నష్టపోకూడదనే అన్న ఆయన స్ఫూర్తి ఆదర్శనీయమైనది. ఈ సందర్భంలో వారికి అండగా నిలబడటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేయటంతో పాటు మంత్రివర్గంలోకి స్వాగతించారు కూడా. అయితే ఇరువురమూ వారి ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించాము. ఎన్టీఆర్ సినీ జీవిత గమనం కావచ్చు, రాజకీయ ప్రస్థానం కావచ్చు స్వయంకృషితోనే ముందుకు సాగాయి. ఆయన వేసిన బాటలు ముందు తరాలకు ఆదర్శమయ్యాయి. ప్రతి సందర్భంలోనూ ఆయన స్వయంకృషిని నమ్ముకుని క్రమశిక్షణ, నిబద్ధతలతో ముందుకు సాగారు, కొత్తబాటలు పరిచారు. యువత వారి జీవితం నుంచి ఈ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి. వారి క్రమశిక్షణ, నిబద్ధత, కార్యదీక్షల స్ఫూర్తితో ముందుకు సాగి విజయపథాన్ని అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

# నిర్మాణం ఇటువైపు, విధ్వంసం అటువైపు!





సమ్మిళిత అభివృద్ధికీ, సకలజన హితానికీ శాశ్వత చిరునామా కాంగ్రెస్. వలసపాలనలో సర్వం కోల్పోయిన దేశాన్ని నిలబెట్టడమే కాదు, ప్రపంచం ముందు సగర్వంగా తలెత్తుకునేలా చేసిన ఘనచరిత్ర కాంగ్రెస్‌ది. వదంతులకూ, మూకదాడులకూ, సజీవదహనాలకూ, అల్లర్లకూ, విధ్వంసానికీ కేరాఫ్ అడ్రస్ బీజేపీది. బుల్‌డోజర్ భావజాలంతో, అసహనంతో అనునిత్యం ఊగిపోయే ఆ పార్టీ ఎక్కడ. నిర్మాణాత్మకతకు నిలువెత్తు నిదర్శనమైన కాంగ్రెస్ ఎక్కడ? 'కాంగ్రెస్ ముక్త భారత్' అన్నది బీజేపీ కంటున్న పగటికలేనని గత పదేళ్లుగా పదే పదే రుజువవుతోంది. ఆ నినాదం రోజురోజుకూ బలహీనపడుతోంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ మొదలుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరకూ శరపరంపరగా సంధించిన అస్త్రాలకు బీజేపీ తల్లడిల్లింది. గత పదేళ్ల బీజేపీ నిర్వాకంలో ఏ రంగం ఎంత అధ్వాన్నస్థితిలో ఉన్నదో గణాంకాలసహితంగా కాంగ్రెస్ నేతలు వివరిస్తుంటే హస్తినలో కొలువుదీరిన అధికార పీఠం వణికింది. పాలకవర్గంలో తడబాటు స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే తన సంస్కృతే అయిన బుల్‌డోజర్ భావజాలాన్ని పరాయివారిపై రుద్దే దుస్సాహసానికి పూనుకుంటోంది. ఏమీ పాలుపోని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఇంతగా ప్రత్యర్థిని వణికించే శక్తి కాంగ్రెస్‌కు ఎక్కడిది? తరాలు మారుతున్నా తరగని ఆ శక్తి వెనకున్న ప్రాణధాతువేమిటి? కేలండర్‌లలో తేదీలు మారొచ్చు... నవ నవోన్మేష వసంతాలు ఒకదాని తర్వాత మరోటి చిగురుతొడగొచ్చు. కొత్త సాంకేతికతలు అందుబాటులోకి వచ్చివుండొచ్చు. ఒకనాడు గ్రామాలకే పరిమితమైన జీవితాలు ఖండాంతరాలకు విస్తరించివుండొచ్చు. కానీ తమ మూలాల్ని మరిచిపోరు దేశ ప్రజానీకం. ఆధునాతన భారత రూపశిల్పిగా దాని నిర్మాణంలోని ప్రతి మలుపులోనూ అల్లుకుపోయి జన జీవితాలతో పెనవేసుకుపోయిన కాంగ్రెస్‌ను ఆ ప్రజల నుంచే వేరు చేయటం, ఆ పేగుబంధాన్ని తెంపేయటం ఎవరి తరం? కాలం విసిరిన సవాళ్లకు ఎదురీదగలిగేవాడే తొలి ఉషస్సులను అందుకుంటాడు. అలాంటి నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ. జాతీయోద్యమ విలువలను నరనరానా జీర్ణించుకుని, చెదరని సంకల్పంతో తమ మేధస్సును స్వేచ్ఛా భారతానికి అంకితం చేయగల దిగ్గజ నాయకుల సాహచర్యం ఆయనకు లభించింది. నవ భారత నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలకు కాంగ్రెస్ వేదికైంది. భారీ పరిశ్రమలను స్థాపించి, సాగురంగాన్ని ఆధునికీకరిస్తే తప్ప దేశ పురోగమనం అసాధ్యమని ఆనాటి కాంగ్రెస్ దృఢంగా నమ్మింది. అందుకు శాస్త్ర, సాంకేతికతలు రెండూ అత్యవసరమని తీర్మానించింది. అదే సమయంలో సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని సంకల్పించింది. సొంతంగా భారీ యంత్రసామగ్రి ఉత్పత్తికి సిద్ధపడితేనే స్వావలంబన దిశగా అడుగులు పడతాయని, పరిశ్రమలు వర్ధిల్లుతాయని నిర్ణయించుకుంది. ఈ బహుముఖ అభివృద్ధి వ్యూహంలో ఉపాధి కల్పన అంతర్భాగం. అందువల్లే ఎన్నో పబ్లిక్‌రంగ సంస్థ (పీఎస్‌యు)లు ఆవిర్భవించాయి. ఒక లెక్కప్రకారం స్వాతంత్ర్యానంతరం మన్మోహన్ సింగ్ హయాం వరకూ కాంగ్రెస్ పాలించిన కాలంలో మొత్తం 188 పీఎస్‌యూలు రాగా, అందులో 33 తొలి ప్రధాని నెహ్రూ హయాంలోనివి. వీటన్నిటిలోనూ లక్షలాదిమందికి ఉద్యోగావకాశాలు లభించాయి. వాజపేయి పాలనలో సైతం ఒకటి రెండు పీఎస్‌యూలు రాకపోలేదు. కానీ విషాదమేమంటే పీఎస్‌యూల అమ్మకానికి ఆయన ఏకంగా పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖనే ఏర్పాటుచేశారు. అయితే ఒక్కటంటే ఒక్క పీఎస్‌యూ ఏర్పాటుచేయని రికార్డు నరేంద్ర మోదీది. పైగా లాభార్జనలోవున్న 23 సంస్థలను అమ్మిన ఘనుడాయన! ఆఖరికి కామధేనువువంటి ఎల్ఐసీని కూడా క్రమేపీ ప్రైవేటుపరం చేద్దామని చూస్తున్నారు. బ్యాంకులు, రైల్వేలు కూడా అదే బాటలో వున్నాయి. ఇలా ఉద్యోగుల్ని రోడ్డున పడేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతూ 'ఆత్మనిర్భర్', 'అమృత్‌కాల్' అంటూ గాలికబుర్లు చెప్పడం మోదీకే చెల్లింది. సమాజాన్ని పురోగమన దృక్పథంతో ఉంచటానికి సెక్యులర్ విలువలకు హారతులు పట్టారు పండిట్ నెహ్రూ. కొందరు వక్రీకరిస్తున్నట్టు సెక్యులరిజమంటే మత వ్యతిరేకమో, మత రహితమో కాదని ఆనాడే నెహ్రూ స్పష్టంగా చెప్పారు. 'సర్వధర్మ సద్భావన' అనేది ఈ జాతి నెత్తుటిలో అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తూనే ఉన్నదని, అదే వేల యేళ్లుగా భారతదేశాన్ని ఒక్కటిగా నిలిపిందని గుర్తుచేశారు. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వరంగంలో ఉక్కు కర్మాగారాలు, ఎన్టీపీసీ మొదలుకొని ఎన్నో భారీ పరిశ్రమలు స్థాపించటంతోపాటు వీటిని నిర్వహించేందుకు ఉన్నతశ్రేణి విద్యాసంస్థలైన ఐఐటీ, ఐఐఎం, ఆర్ఈసీలను తీసుకొచ్చారు. ఉన్నతశ్రేణి వైద్యసంస్థ ఎయిమ్స్ సైతం కాంగ్రెస్ ఘనతే. మరోపక్క భాక్రానంగల్, నాగార్జునసాగర్ వంటి డ్యామ్‌లు నిర్మించి హరిత, శ్వేత విప్లవాలతో సాగురంగాన్ని అభివృద్ధి పథంలో నిలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే అంతరిక్ష రంగంలో దేశం వెలుగులీనాలని తలచి ఇస్రోను స్థాపించి, దాన్ని అత్యున్నతంగా తీర్చిదిద్దటానికి ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారు. తన సుదీర్ఘ ప్రయాణంలో కాంగ్రెస్ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నమాట నిజం. కానీ ఎంచుకున్న పంథానుంచి ఒక్క అంగుళమైనా పార్టీ పక్కకు జరగలేదు. ఇందిరాగాంధీ పాలనలోనే పోఖ్రాన్‌లో తొలి అణుపరీక్ష నిర్వహించి దేశం తిరుగులేని శక్తిగా రూపుదాల్చింది. బ్యాంకింగ్ రంగాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేయటంతోపాటు సామాన్యులు బ్యాంకు మెట్లెక్కేలా చేయగలిగిన బ్రహ్మాస్త్రం బ్యాంకుల జాతీయకరణ. అది ఆమె సాహసోపేత నిర్ణయాల్లో ఒకటి. ఇందిరాగాంధీ కుమారుడు రాజీవ్ గాంధీ కూడా విద్యను ఆధునీకరించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకున్నారు. టెలికాం విప్లవం, కంప్యూటర్ రంగప్రవేశం ఆయన హయాంలోనివే. పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్‌లు సమష్టిగా పనిచేసి కూలిపోతున్న ఆర్థిక వ్యవస్థకు జవజీవాలిచ్చారు. ఆర్థికరంగ సంస్కరణలతో భారీయెత్తున ఉద్యోగాల కల్పనకూ, కొత్త సాంకేతికలు వచ్చివాలడానికీ కారకులయ్యారు. ఈ దేశంలో బహుళజాతి సంస్థలు అడుగుపెట్టాయంటే వారి సంకల్పబలమే కారణం. పి.వి సారథ్యంలో 1996లో పార్టీ ఓటమి చవిచూసిన తర్వాత 2004 వరకు మధ్యలో ఎనిమిదేళ్ళ పాటు దేశం అనేక ఆర్థిక, సామాజిక సంక్షోభాలను చవిచూసింది. వీటన్నిటి చక్కదిద్ది దేశాన్ని నూతన పుంతలు తొక్కించాలన్న సంకల్పంతో తను ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా అత్యున్నత పదవిని తృణప్రాయంగా భావించారు శ్రీమతి సోనియాగాంధీ. తన ఆలోచనలకు కార్యరూపం ఇవ్వగలిగే నిబద్ధత కలిగిన డా. మన్మోహన్ సింగ్‌కు ప్రధానమంత్రి బాధ్యతలు అప్పగించారు. పని దొరకని రోజుల్లో పేదలు తిండి కోసం తల్లడిల్లే పరిస్థితులు ఉండరాదని 'మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని' రూపకల్పన చేసింది సోనియానే. ఇప్పటి దాకా ఈ పథకం కింద 300 కోట్ల పనిదినాలు కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనలో ఉపాధి హామీ పథకం ఆకలి చావులను నిర్మూలించిన అక్షయ పాత్రగా అవతరించింది. సోనియా మార్గదర్శకత్వంలో సోలార్, పవన విద్యుత్తు, హిమాచల్, సిక్కిం, ఈశాన్య రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున హైడ్రో ఎలక్ట్రిసిటీ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఉదారంగా అనుమతులివ్వడం వల్ల కరెంటు ఉత్పాదనలో దేశం మిగులు సాధించే దశకు చేరుకుంది. మోదీ ప్రభుత్వంలో పెరిగిపోయిన మత విభజన, అసహనం, రాజకీయ ప్రత్యర్థులపైన నియంత్రణ సంస్థలతో దాడులు పెరిగిన నేపథ్యంలో రాహుల్‌గాంధీ ఇచ్చిన ఒక నినాదం దేశానికి ఒక ధైర్యాన్నిచ్చింది. భారత్ జోడో యాత్ర పేరుతో ఆయన చేపట్టిన కన్యాకుమారి - కశ్మీర్ యాత్ర 4080 కిలోమీటర్లు సాగింది. యువతను, మహిళలను సంఘటితం చేసింది. కాంగ్రెస్ రాజ్యాధికారానికొస్తే అయోధ్యలో రామమందిరాన్ని బుల్డోజర్‌తో కూల్చివేస్తుందని సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల అన్నారు. విధ్వంసపు ఆలోచనలూ, విష ప్రచారాలూ బీజేపీ సొంతం. ఈ దేశంలో బుల్డోజర్‌లు పుట్టుకురావడానికీ, అవి సామాన్య ప్రజానీకంపై చెలరేగిపోవడానికీ కారణం బీజేపీ కాదా? అది ఊరు కావొచ్చు, వాడకావొచ్చు... రామాలయాలను ప్రతిష్టించుకోవటం, అక్కడ భక్తిశ్రద్ధలతో అనునిత్యం పూజాపునస్కారాలు జరపడం ఈ దేశ సంస్కృతిలో ఆదినుంచీ భాగమైంది. నిన్నగాక మొన్న పుట్టి తామే అన్నిటికీ అంకురార్పణ చేసినట్టు భ్రమపడుతున్న బీజేపీని చూసి జనం నవ్వుకుంటున్నారు. విధ్వంసం బీజేపీ డీఎన్ఏ. నిర్మాణం కాంగ్రెస్ జాతీయోద్యమకాలంనుంచీ అనుసరిస్తున్న విధానం. తాత్కాలికంగా భావోద్వేగాలతో మభ్యపెట్టవచ్చు. కానీ అంతిమంగా ఎవరేమిటో ఈ దేశ ప్రజలకు తెలుసు.



## ఎండ వేడి నుంచి ఉపశమనం .. ఢిల్లీని ముద్దాడిన వర్షం



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఎండలు దంచికొడుతున్నాయి. రికార్డు స్థాయిలో తొలిసారిగా నగరంలోని మంగేష్‌పూర్‌లో 52.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఎడారి ప్రాంతమైన రాజస్థాన్ కంటే ఎక్కువగా రాజధాని ప్రాంతంలో ఎండలు మండిపోతున్నాయి. భయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. అయితే ఉదయం నుంచి భగభగ మండిన సూర్యుడు ఒక్కసారిగా చల్లబడ్డాడు. రికార్డుస్థాయి ఉ?ష్ణోగ్రతలు నమదైన అనంతరం తేలికపాటి వర్షాలుక ఉరిశాయి. పలుచోట్ల ఉరుములతో కూడిన వర్షం కురిసింది. దీంతో వేడి, ఉక్కపోతతో అల్లాడిన రాజధాని ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. చల్లటి గాలలను ప్రజలు ఆస్వాదిస్తున్నారు. ఢిల్లీ, ఖారో?డా, ఝజ్జర్, సోహనా, పల్వాల్, నుహ్, ఔరంగాబాద్, హొడల్ (హర్యానా) జట్టారి, ఖైర్ (హర్యానా)తోపాటు పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా ఉరుములు, ఈదురుగాలులతో వర్షం కురిసింది. రాబోయే రెండు గంటలు అక్కడక్కడా చిరు జల్లులు, తేలికపాటి వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఢిల్లీని తాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. గత కొద్ది రోజులుగా కనీస అవసరాలకు నీళ్లు దొరకడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి సంక్షోభం పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. నీటిని వృధా చేస్తే రూ.2 వేలు జరిమానా విధించాలని నిర్ణయం తీసుకుంది.

## జగన్ పాలనకు ఏపీ ప్రజలు 100కు 200 వందల మార్కులు వేశారు



ప్రభుత్వం పథకాల లబ్ధిదారులే వైసీపీకి రెండోసారి విజయం కట్టబెడుతున్నారని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్ పాలనకు ఏపీ ప్రజలు 100కు 200 వందల మార్కులు వేశారని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వారం రోజుల తర్వాత రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ పీడ విరగడవుతుందని పేర్కొన్నారు. ఈసీ చంద్రబాబు వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయిందంటూ ఆయన ధ్వజమెత్తారు. ఎలక్షన్ ఫలితాల ముందు తాత్కాలిక ఆనందాలకు తాము వెళ్లడం లేదని తెలిపారు. ఇక, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తమకే పడ్డాయని.. టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారంటూ ఆయన మండిపడ్డారు.మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే. జూన్ 9న రెండోసారి సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఉంటుంది. అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు .తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో కౌంటింగ్ చీఫ్ ఏజెంట్ల సమావేశంలో సజ్జల పాల్గొని కౌంటింగ్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కమిషన్ రూల్స్ ప్రకారం కౌంటింగ్ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని వారికి సూచించారు.

## రేవంత్ రెడ్డి నివాసంలో జయ జయహే తెలంగాణ గీతం రికార్డింగ్..



జూన్ 2వ తేదీన ఆవిర్భావ దశమ దినోత్సవాల కోసం.. తెలంగాణ సర్వసన్నద్ధమౌతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగే తొలి వేడుకలు కావడం వల్ల దీన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం కొత్త లోగోను ఆవిష్కరించబోతోంది. దీనికోసం రేవంత్ రెడ్డి ఇప్పటికే కసరత్తు పూర్తి చేశారు.లోగోతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్నీ విడుదల చేస్తారు రేవంత్ రెడ్డి అదే రోజున. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో అందె శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గేయంగా ఖరారు చేసింది ప్రభుత్వం. దీనికి ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతాన్ని సమకూర్చుతున్నారు.ఈ గీతానికి మ్యూజిక్ కంపోజింగ్ ఈ మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కీరవాణి చేసారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, గేయ రచయిత అందె శ్రీ, అద్దంకి దయాకర్.. తదితరులు ఇందులో పాల్గొన్నారు. వారికి ట్యూన్లను వినిపించారు కీరవాణి.నేపథ్య గాయకుడు ఎల్ వీ రేవంత్ సహా కొందరు ప్లేబ్యాక్ సింగర్లు.. జయ జయహే తెలంగాణ గేయాన్ని పాడి వినిపించారు. అందెశ్రీ రాసిన గీతం ఇది. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.. ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం అంటూ సాగుతుంది. అత్యంత ప్రజాదరణ పొందిన ఈ గీతాన్ని ఇదివరకే రాష్ట్ర గేయంగా ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర వేడుకలు, తెలంగాణ లిబరేషన్ డే సహా అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ జాతీయ గీతంతో పాటు ఈ పాటను వినిపించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

### పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫ రెన్స్

## కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్ష



పోలింగ్ తర్వాత విశ్రాంతి కోసం విదేశాలకు వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు నేడు తిరిగి హైదరాబాద్ కు వచ్చారు. రాష్ట్రంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఫలితాలకు ఏర్పాట్లు సాగుతున్న నేపథ్యంలో బుధవారం పార్టీలోని కీలక నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో ప్రధానంగా కౌంటింగ్ డే ప్లాన్‌పై నేతలతో ఆయన చర్చించారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయంలో అధికార వైసీపీ మాటల యుద్ధం సాగిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు నేతలు, కార్యకర్తలకు సూచించారు. కౌంటింగ్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాలని నేతల్ని కోరారు. ఇందుకోసం శుక్రవారం 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజక వర్గాల చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం కావాలని ఆయన నిర్ణయించారు. అలాగే జూన్ 1న జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు.. ఈ రెండు కార్యక్రమాలు చాలా కీలకమని చంద్రబాబు భావిస్తున్నారు. అంతేగాక పోస్టల్ బ్యాలెట్ విషయంలో నెలకొన్న భిన్నాభిప్రాయాలు, అంచనాల నేపథ్యంలో కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు నిబంధనలపై ఇప్పటికే వైసీపీ చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు విమర్శల్ని తిప్పికొట్టాలని నేతల్ని చంద్రబాబు ఆదేశించారు. వైసీపీ నేతలు ఓటమికి కారణాలు వెతుక్కుంటున్నారని పేర్కొన్నారు. అందుకే ఈసీ, పోలీసులపై విమర్శలు చేస్తున్నారని గుర్తు చేశారు. అటు కౌంటింగ్ రోజు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఈసీ, డీజీపీకి లేఖ రాయనున్నారు. రాష్ట్రంలో 175 సీట్లకు గానూ, 130 ఎన్నికల పరిశీలకులనే నియమించడం పట్ల చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక రేపు హైదరాబాద్ నుంచి ఉండవల్లిలోని తన నివాసానికి చంద్రబాబు వెళ్లనున్నారు..అక్కడి నుంచే కౌంటింగ్ ప్లాన్,పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నారు.. కౌంటింగ్ ముగిసే వరకు చంద్రబాబు ఉండవల్లిలోనే ఉండనున్నారు.

# ప్రధానిగా పరమాత్మ ప్రతినిధి!



ప్రజాస్వామ్య దేశాలలో పార్లమెంటు సభ్యులు, ప్రధానులు, అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు. కానీ మన ప్రధాన సేవకుడు మోడీ మాత్రం పరమాత్మ ప్రతినిధినని చెప్పుకుంటున్నారు. ఒక వార్తా సంస్థతో, "నేను జీవ సంబంధితుడ్ని కాదు. దైవదత్త శక్తివంతుడ్ని. దేవుడు నన్ను ప్రత్యేక పనికి పంపాడు. 2047కు వికసిత భారత్ సాధించే వరకు ఆయన నన్ను పిలవడు. అప్పటి దాకా నేనే ప్రధానిని." అన్నారు. తనకే పుట్టలేదంటే అమ్మ హీరాబెన్ ఆత్మ ఎంత బాధపడిందో! 2047 నాటి వరకు భారత్ వికసించకపోతే మోడీయే ప్రధానిగా కొనసాగుతారా జీవిత, పాలన కాలాలను వేలవేల ఏళ్ళుగా పురాణాల్లో కవులు అతిశయించారు. పురాణ రచనా కాలంలో మనిషి ఆయుష్షు తక్కువ. 1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చినపుడు భారతీయుని సగటు జీవితకాలం 32 ఏళ్ళు. ఇప్పుడు 70. ఐక్యరాజ్యసమితి లెక్కల్లో ప్రపంచ మనిషి సగటు ఆయుష్షు 73 ఏళ్ళు. అభివృద్ధి చెందిన విజ్ఞాన, వైద్య శాస్త్రాలు, ఆధునిక యాంత్రిక పరిశోధక, పరీక్ష, చికిత్స సాధనాలు, పద్ధతులు మనిషి ఆయుష్షును పెంచాయి. వందేళ్ళ వరకు దేశాన్ని ఏలుతాననడం మోడీ ఎన్నికల ప్రచార అతిశయోక్తి. దేవుడు పంపాడన్న పిచ్చి మాటకు ఆధ్యాత్మికులు కూడా ఆశ్చర్యపోతున్నారు. పురుషాహంకార, ఆధిపత్య వర్ణ, పురాణకర్తల ప్రవచనాల ప్రకారం%ౌ%పౌరాణిక కల్పనలను, దేవుడిని, దేవదూతలను ప్రశ్నించరాదు, సమస్యలను పరిష్కరించమని అడగరాదు. ఆ నాటి ఆచారాలైన కుంతీ సంతానం, ద్రౌపది దాంపత్యాలను ప్రశ్నించకుండా వరాలని సర్దుకున్నాం. నేటి మోడీ దేవదూత సూత్రాన్ని నమ్మి ఆయన్ను ఏమీ అడగరాదు. రైతులతో సహా ప్రజలకు మోడీ బాధ్యుడు కాదు. దేవునికే జవాబుదారు. ఏమి, ఎలా, ఎవరికి ఇవ్వాలో, ఇవ్వరాదో దేవుడే మోడీకి చెప్తాడు. సూచనలు, మార్గదర్శకాలు ఇస్తాడు. మోడీ పార్లమెంటులో రాజదండంతో అలాగే చేస్తారు. దేవునికే సమాధానం చెప్తారు. ప్రజలకు చెప్పరు. ఆయన వారి ప్రతినిధే కాదు. మోడీని వైదిక దేవుడు పంపాడు. ముస్లింలు, క్రైస్తవులు, అవిశ్వాసులు ఆయన్ను ఏమీ అడగరాదు. దేవదూతపై వామపక్షీయులు గొడవ చేస్తారని మోడీ అన్నారు. ఈ విషయాన్ని వారు పట్టించుకోలేదు. దీంతో ప్రజా సమస్యలు పక్కదారి పట్టడం వారికి ఇష్టం లేదు. నెహ్రూ తనను ప్రథమ సేవకునిగా ప్రకటించారు. కొంత మేరకు ఆయన అలా ప్రవర్తించారు. అనుకరణల, అసత్యాల చక్రవర్తి మోడీ నేను ప్రధాన సేవకుడినన్నారు. దేవదూత ప్రజల ప్రధాన సేవకుడైతే దేవునికే అవమానం. మోడీ తన దైవత్వ సూత్రీకరణను చాలా సార్లు చేశారు. లేని రైల్వేస్టేషన్‌లో చారు అమ్మానన్నారు. బాల్యంలో మొసలితో పోరాడానన్నారు. 2013 కేదార్‌నాథ్ వరదల్లో భక్తులను దివ్యశక్తితో రక్షించి రాత్రికి రాత్రి తిరిగొచ్చారట. కనీసం మాతృభూమి గుజరాత్ నేటి ఘోర ప్రమాదాలను దేవదూత ఎందుకు ఆపరు? బిజెపికి ఓటేసిన వారికి తన సుకర్మల పుణ్యం (మానభంగ, నరమేధాలు పుణ్యాలా?) దక్కుతుందని ఇటీవల ప్రచారాలలో అన్నారు. దైవత్వానికి ఓటేయడానికి వైదికవాదులు మొగ్గు చూపుతారని మోడీ నమ్మకం. మనుషులు, ఒంటరిగా సాధ్యం కాకపోతే, గుంపు కట్టి సమస్యలను పూర్తిగా పరిష్కరించుకుంటారు. పురాణాల్లో దేవుడు కొన్నిసార్లు ప్రత్యక్షంగా, కొన్నిసార్లు అవతారిగా లోక సమస్యల పరిష్కారానికి దిగాడు. ఆయన తొలిసారే సమస్యను శాశ్వతంగా తొలగించాలి. అలా కాలేదు. దేవుడు పదిసార్లు అవతారం ఎత్తాల్సి వచ్చింది. అది సాధనాలు లేని కాలం అనుకుందాం. సకల సౌకర్యాలు, అధికార, ఆర్థిక, అంగ, ఉపాంగ దైవబలాలున్న మోడీ అన్ని సమస్యలను 'హాం ఫట్' అని ఎందుకు రూపుమాపలేదు? 2047 లోగా భారత్‌ను స్వర్గతుల్యం చేయమని దేవుడు ఆయన్ను 2024లోనే తన దూతగా పంపాడా? ఇంతకు ముందు అనేక సందర్భాల్లో పలు వేషాల్లో దేశమంతా తిరిగి మౌన ముద్రలో, విశేష ధార్మిక కార్యాలతో భగవదేచ్ఛను నెరవేర్చారు. రామాలయం కట్టారు. ప్రధాన పూజారి పాత్ర పోషించారు. నేటి మోడీయం దైవ దౌత్యమా? స్వీయ రక్షణకెత్తిన పదకొండవ అవతారమా! ప్రజలకు రూ.15 లక్షల నల్లధనాన్ని పంచకపోవడం, పెద్ద నోట్ల ప్రవేశం, కేంద్ర ఆదాయాన్ని పెంచుకునే సెస్సులు, సర్‌చార్జీలు, రాష్ట్రాల ఆదాయాలకు గండి కొట్టే వస్తుసేవల పన్ను, రాష్ట్రాలపై కేంద్ర ఖర్చులను రుద్దడం, ఉపాధి లేమి, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం, అధిక ధరలు, సంపన్నుల అభివృద్ధి, సామాన్యుల ఇబ్బందులు, నల్ల చట్టాలు, ప్రజాస్వామ్య రాజ్యాంగాల ఉల్లంఘనలు, దేశ మతపర చీలిక దైవాజ్ఞలేనా? "చేయవలసినవి చేయకపోయినా, చేయగూడనివి చేసినా దేవదూతను, తమ ప్రతినిధి కాని పవిత్ర ప్రవక్తను, దేవ కుమారుడిని ప్రజలు ప్రశ్నించరాదు. కోపగించరాదు. దైవాజ్ఞగా భావించి, భరించి, సహించి, ఓటేసి పరమాత్మ ప్రాతినిధ్యాన్ని కొనసాగించాలి. నేను పరమాత్మకే జవాబుదారుడిని. ప్రజలకు కాదు. ప్రశ్న గిశ్న పరమాత్మ విధి." అని ఈ 'నవ' భారత నిర్మాత, మతోన్మాద నాజీ ఫాసిజాల సృష్టికర్త, అవతారి అభిప్రాయం. రాజయోగులను అణగదొక్కే ఉపాయం. మోడీ భగవదీకరణతో మోడీ భక్తులు దాసులవుతారు. పరమాత్మ ప్రతినిధిని ఓడిస్తే దేవునికి అపచారం చేసినట్లేనని ప్రచారం చేస్తారు. ప్రత్యామ్నాయం అవుదామనుకున్న గడ్కరీ గిరికీలు కొట్టాల్సిందే. రెండో హిట్లర్ అమిత్ షా ఆమోదించాల్సిందే. మూడో హిట్లర్ యోగి నోరు మూసుకోవాల్సిందే. ఇలాంటి అపఖ్యాతి ఉదంతం చరిత్రలో హిట్లర్ కాలంలో కనిపిస్తుంది. హిట్లర్ పార్టీ విధేయులతో, మిత్ర మాధ్యమాలతో, ప్రచురణకర్తలతో తన బాల్య అసత్య "దివ్యత్వ" ధైర్య సాహస కథనాలను స్తుతిగీతాలుగా మోస ప్రచారం చేయించుకున్నాడు. జర్మనీ రక్షకుడని పొగిడించుకున్నాడు. విక్టర్ వాన్ కోర్బర్ పేరుతో తానే రాసుకున్న జీవిత చరిత్రలో తాను క్రీస్తునని రాసుకున్నాడు. హిట్లర్ ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చి జర్మనీని నాశనం చేశాడు. నేడు భారత్ వంతు.

# సౌదీ అతిథి గృహాల అందాలకు...పర్యాటకుల ఫిదా

పర్యాటకుల స్వర్గధామంగా వర్ధిల్లుతున్న సౌదీలో పర్యాటకుల అభిరుచికి తగ్గట్టుగా అద్భుతమైన హోటల్స్ అందుబాటులోకి వచ్చాయి. ఒక ప్రైవేట్ ద్వీపంలో ప్రశాంతంగా నివసించాలనుకున్నా, మారుమూల ఎడారిలో విడిది కోరుకున్నా, సందడికి కేంద్రమైన చోట విలాసవంతమైన బస కోరుకున్నా...పర్యాటకుల కోసం వైవిధ్యభరిత నివాస సౌకర్యాలను అందిస్తోంది. సౌదీపై పర్యాటకుల ఆసక్తిని రెట్టింపు చేసే వాటిలో అతిథి గృహాలు కూడా ఉన్నాయి. కొన్ని అనూహ్యమైన అద్భుతమైన నేపథ్యాలతో సెట్ చేయబడిన అతిథి గృహాలు.. అటు ప్రకృతి సౌందర్యాన్ని ఇటు సంప్రదాయం ఆధునికతను మిళితం చేస్తూ హోటల్ అనే పదానికి కొత్త నిర్వచనాలను అందిస్తున్నాయి. అలాంటి వాటిలో కొన్నింటి విశేషాలు...



### సిక్స్ సెన్సెస్ సదరన్ డ్యూన్స్

ఎడారి మైదానాలు హిజాజ్ పర్వతాలు వంటి మంత్రముగ్ధులను చేసే నేపథ్యంతో ఉంటుంది సిక్స్ సెన్సెస్ సదరన్ డ్యూన్స్ ఇది ఒక ది రెడ్ సీ రిసార్ట్, ఇది నబాటేయన్ నిర్మాణ వారసత్వం తో ఎడారి పరిసరాలకు వన్నె తెస్తుంది. ఎడారి పువ్వుతో ప్రేరణ పొందిన ఈ హోటల్ బసను, ఫంక్షన్‌లను ఒకే కప్పు క్రింద నిర్వహిస్తుంది. అతిథులు చుట్టుపక్కల ఉన్న కొండ దిబ్బల వీక్షణలను ఆస్వాదించడానికి అనుకూలంగా విల్లాలు నిర్మించారు. ఈ ప్రదేశంలో అతిథులు ఆనందించడానికి రెండు సిగ్నేచర్ రెస్టారెంట్లు, అవుట్‌డోర్ పూల్, ఫిట్‌నెస్ సెంటర్, ప్రపంచ స్థాయి సిక్స్ సెన్సెస్ స్పా ఉన్నాయి. కాండే నాస్ట్ ట్రావెలర్ ప్రచురించిన ప్రపంచంలోని ఉత్తమ హోటల్‌ల జాబితాలో '2024 హాట్ లిస్ట్'లో ఇదీ ఒకటి.

### డెసర్ట్ రాక్ రిసార్ట్

అచ్చంగా లోయలూ పర్వతాల మధ్య ఉన్న డెసర్ట్ రాక్ రిసార్ట్ హోటల్ ఒక నిర్మాణ కళాఖండం దాని అద్భుతమైన సహజ ప్రకృతిని సంరక్షిస్తూ పర్వతప్రాంతంలో పూర్తిగా కలగలిసి సిపోయింది. అతిథులు రాతితో చెక్కిన గదులలో సరికొత్త అనుభూతిని ఆస్వాదిస్తారు.

### నుజుమా, ఎ రిట్జ్ కార్టన్ రిజర్వ్ ది రెడ్ సీ

అద్భుతమైన సహజ సౌందర్యం స్వదేశీ డిజైన్‌తో సహజమైన హోటల్ ఇది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఐదు రిట్జ్-కార్టన్ రిజర్వ్‌ల ప్రత్యేక శ్రేణిలో ఇది కూడా ఒకటి. చేరింది. ఈ హోటల్ రెడ్ సీ బ్లూ హోల్ ద్వీపాల సమూహంలో భాగమైన ప్రైవేట్ ద్వీపాల సహజమైన సెట్‌లో నెలకొల్పారు. పూర్తిగా ప్రకృతి సౌందర్యంతో మమేకమై పర్యావరణ హితంగా రూపొందించిన ఈ రిసార్ట్‌లో వన్ టూ ఫోర్ బెడ్ రూమ్ పడక గదులు 63 తో పాటు బీచ్ విల్లాలు ఉంటాయి. విలాసవంతమైన స్పా, స్విమ్మింగ్ పూల్స్, రెస్టారెంట్ల శ్రేణి...మరెన్నో ఉంటాయి.

### బాబ్ సంహాన్, దిరియా

ఈ ఏడాదే ప్రారంభమైన బాబ్ సంహాన్...యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ గా నిలిచిన దిరియాలో ప్రారంభించిన మొట్టమొదటి హోటల్‌గా ఘనత దక్కించుకుంది. సిగ్నేచర్ నజ్దీ నిర్మాణ శైలితో సమకాలీన లగ్జరీని మిళితం చేసిన ఈ హోటల్ 106 గదుల్లో ప్రతి ఒక్కటి ప్రత్యేక వాతావరణాన్ని అందిస్తుంది, అతిథులను ప్రాంతపు సంస్కృతి చరిత్రలో మమేకం చేస్తుంది. నార్త్ దిరియాలోని సుందరమైన వాడి హనీఫా,అట్-తురైఫ్ రెండింటికి దగ్గరగా ఉన్నందున, అతిథులు హోటల్ సౌకర్యాలతో పాటు సమీపంలోని ఆకర్షణలను ఆస్వాదించే అవకాశాన్ని పొందుతారు.

### దార్ తంతోరా, అల్ ఉలా

దార్ తంతోరా అనేది ది హౌస్ హోటల్ నుంచి ఒక ఉన్నత స్థాయి పర్యావరణ వసతి గృహం, ఇది కూడా ఇటీవలే ప్రారంభించారు. చారిత్రాత్మక అల్ ఉలా ఓల్డ్ టౌన్లో ఉన్న ఈ హోటల్... వారసత్వపు వైభవం, సమకాలీన డిజైన్స్ ల మేలు కలయిక, ఇది అతిథులను 12వ శతాబ్దానికి తిరిగి తీసుకువెళ్లడానికి వినూత్నంగా రూపుదిద్దారు, అదే సమయంలో వారికి ఆధునిక ఆతిథ్యం కూడా అందిస్తుంది. హోటల్‌లో 30 అతిథి గదులు చారిత్రాత్మక మట్టి-ఇటుక భవనాల తరహాలో ఆధునిక ఇంజనీరింగ్ సాంకేతికతలతో కొలువుదీరాయి.

# పాలస్తీనాకు మంచిరోజులు!

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దళాలు అడ్డు,అదుపు లేకుండా దాడులు సాగిస్తున్న తరుణంలో పాలస్తీనాకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని ఐక్యరాజ్య సమితి తీర్మానం చేయడం, పలు దేశాలు పాలస్తీనాకు దౌత్యపరమైన హోదాను ఇచ్చేందుకు అంగీకరించడం ముఖ్యమైన పరిణామాలే. దీనికి తోడు నార్వే సహా మూడు దేశాలు పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని నిర్ణయించ డాన్ని బట్టి పాలస్తీనాకు మంచిరోజులు వస్తున్నాయని భావించవచ్చు. ఇజ్రాయెల్‌పై పాలస్తీనాకి చెందిన హమా స్ దళాలు జరిపిన దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ అంత కు ఎన్నో రెట్లు దెబ్బతీసేందుకు గాజా ప్రాంతంపై దాడు లు కొనసాగిస్తోంది. హమాస్ దళాల దాడులను భారత్ కూడా ఖండించింది. అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ దళాలు చేస్తున్న దాడులనూ ఖండిస్తోంది.కానీ, పాశ్చా త్య మీడియా హమాస్ దాడులనే భూత ద్దంలో చూపి స్తోంది, పాలస్తీనాలో ఇప్పటికీ కొనసాగుతున్న దాడుల్లో ఇంతవరకూ 16వేల మంది పైగా పాలస్తీనియన్లు మర ణించారు. పాలస్తీనా ప్రజలకు వివిధ దేశాల నుంచి వస్తు న్న ఆహారపు ట్రక్కులనూ, వైద్య సదుపాయాలను ఇజ్రాయెల్ దళాలు అడ్డుకుంటున్నాయి. ఇజ్రాయెల్ జరుపుతున్న మారణహోమాన్ని అడ్డుకునే శక్తి అమెరికా కి ఉన్నప్పటికీ, అమెరికా అండచూసుకునే ఇజ్రాయెల్ చెలరేగి పోతోంది.ఈ తరుణంలో పాలస్తీనాకు శాశ్వత సభ్యత్వం కల్పించే తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి 143 దేశాల మద్దతుతో ఆమోదించడం ముమ్మాటికీ కీలక పరిణామమే. మన దేశం మొదటి నుంచి పాలస్తీనాకు మద్దతుగా ఉంది. ఎంతో కాలంగా పాలస్తీనాకు సంఘీ భావంగా నిలుస్తోంది. ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో 25దేశాలు పాల్గొనలేదు. ఈ తీర్మానం అత్యధిక మెజారి టీతో నెగ్గడం ఇజ్రాయెల్‌కి కంటగింపుగా ఉంది. స్వతంత్ర పాలస్తీనాను గుర్తిస్తున్నామని నార్వే, ఐర్లాండ్, స్పెయిన్ లు ప్రకటించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. తూర్పు జెరూసలెం,వెస్ట్ బ్యాంక్,గాజా స్ట్రిప్‌లను కలిపి స్వతంత్ర పాలస్తీనాగా గుర్తించాలని ఈ మూడు దేశాలు నిర్ణయించాయి. ఈనెల 27వ తేదీన ఈ మూడు దేశాలూ అధికారికంగా ప్రకటించనున్నాయి. మధ్య ప్రాచ్యంలో శాంతి కోసమే ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ఐర్లాండ్ ప్రధాని సైమన్ హ్యారీస్ వ్యాఖ్యానించారు. మధ్యప్రాచ్యం లో అల్లకల్లోలం సృష్టించడానికి ఇ జ్రాయెల్ సాగిస్తున్న యత్నాలను




అమెరికా అడ్డుకోలేకపోవడాన్ని అన్ని దేశా లూ ఖండిస్తున్నాయి. 1967లో జరిగిన మధ్యప్రాచ్య యుద్ధంలో ఈ మూడు ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్ర మించుకుంది.గాజాపై ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన దాడు లు మానవత్వానికే మచ్చ తెచ్చాయి. ముఖ్యంగా చికిత్స పొందుతున్న రోగులపట్ల కనికరం చూపకుండా ఆస్పత్రి పైట్కట ఇజ్రాయెల్ దళాలు బాంబు దాడులు చేశాయి. గాజా ప్రజల పట్ల ప్రపంచ దేశాలన్నీ సానుభూతిని వ్యక్తం చేస్తుంటే ఇజ్రాయెల్ మాత్రం పరమ దాష్టీకంగా వ్యవహ రిస్తోంది. 1948నుంచి ఈ సమస్య నలుగుతూనే ఉంది. ఇజ్రాయెల్‌ని దేశంగా గుర్తించడమే కాకుండా, దానికి ఆయుధ, ఆర్థిక పరంగా అమెరికా సాయాన్ని అందిస్తోం ది. పాలస్తీనాపైనే కాకుండా ఇజ్రాయెల్ దళాలు సిరియా లోనూ, ఇరాన్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ దాడులు జరి పాయి. నార్వే, స్పెయిన్, ఐర్లాండ్‌లపై ఇజ్రాయెల్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది.ఈ మూడు దేశాల నుంచి తన దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. హమాస్ దళాలు హంతకులు, రేపిస్టులతో కూడి ఉన్నాయనీ, అటువంటి వారికి గుర్తింపు ఇవ్వడమంటే ఇక సభ్యత, సంస్కారాల కు తావు ఎక్కడుందని ఇజ్రాయెల్ ప్రశ్నిస్తోంది. ఇందుకు బదులుగా ఇజ్రాయెల్‌పై పాలస్తీనా తీవ్ర విమర్శలు చేసింది. పాలస్తీనా సార్వభౌమాధికార ప్రభుత్వంగా అవతరించడమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమని ప్రపంచ దేశాల శాంతి కాముకులు పేర్కొంటున్నారు. పాలస్తీనా సమస్య పరిష్కారానికి పాలస్తీనా విమోచనా సంస్థ (పిఎల్ఓ) నాయకుడు యాసర్ అరాఫత్ ఎంతోకృషి చేశారు. ఆయనపై ఇజ్రాయెల్ ఎన్నోసార్లు హత్యాయత్నా లు జరిపించింది. అరాఫత్ కృషి కారణంగానే ప్రపంచ దేశాల్లో పాలస్తీనా అంటే ఏమిటో, దాని సమస్యలేమిటో తెలిసొచ్చాయి. ఈ విషయంలో అరబ్ దేశాలు పాలస్తీనా కు అండగా నిలిచినప్పటికీ ,ఈ దేశాల్లో అమెరికా మిత్ర దేశాలుగా ఉన్న సౌదీ అరేబియా వంటివి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వస్తున్నాయి. పాలస్తీనా ప్రజలు దశాబ్దాలుగా ఇజ్రాయెల్ దాడులతో అభివృద్ధికి నోచుకో వడం లేదు. పాలస్తీనాలో ఆస్పత్రులు ఇతర మౌలికసదు పాయాలు పెరగకపోవడానికి కారణం అశాంతే. అక్కడ ప్రజలు నైపుణ్యాన్ని, సత్తాను కలిగి ఉన్నప్పటికీ కూడా ఈ దాడుల వల్ల ముందుకు రాలేకపోతున్నారు.

# అంజలి..అందంలో నీకెవరు సాటి





సౌత్ లో ఇండియాలో స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకున్న తెలుగమ్మాయి అంటే వెంటనే అంజలి పేరు గుర్తుకొస్తుంది. ఈ దశాబ్దంలో తెలుగమ్మాయిలలో సక్సెస్ ఫుల్ కెరియర్ ని లీడ్ చేసింది అంజలి మాత్రమే. తమిళంలో ఈ బ్యూటీ ఎక్కువ సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో జత కట్టింది. తెలుగులో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో వెంకటేష్ కి జోడీగా నటించి మెప్పించింది. తరువాత చాలా గ్యాప్ తీసుకొని బలుపు సినిమాలో రవితేజకి జోడీగా నటించింది. నెక్స్ మసాలా, గీతాంజలి చిత్రాలలో అంజలి మెరిసింది. గీతాంజలి మూవీ సోలోగా అంజలికి సక్సెస్ అందించింది. ఆ తరువాత డిక్టేటర్ చిత్రంలో బాలయ్యతో అంజలి జతకట్టింది. ఈ మూవీ హిట్ టాక్ తెచ్చుకుంది. అయితే తెలుగులో సక్సెస్ లు వచ్చిన కూడా ఈ బ్యూటీ మెజారిటీ సినిమాలు తమిళంలోనే ఉండటం విశేషం.

మరల చాలా గ్యాప్ తర్వాత తెలుగులో గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమాతో ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ సినిమాలో మరోసారి ఈ బ్యూటీ భయపెట్టడానికి రెడీ అయ్యింది. అలాగే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో కీలక పాత్రలో కనిపిస్తోంది. రామ్ చరణ్ పాన్ ఇండియా మూవీ గేమ్ చేంజర్ లో కూడా మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలో అంజలి నటిస్తోంది. ఈ మూడు సినిమాలు సక్సెస్ అయితే తెలుగులో ఈ బ్యూటీకి అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంది. అంజలి ఎలాంటి క్యారెక్టర్ చేసినా కూడా అందిలో ఏదో ఒక కొత్తదనాన్ని హైలెట్ చేస్తుంది. అలాగే లేడి ఓరియెంటెడ్ ప్రాజెక్టులు కూడా చేస్తోంది. గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమా కూడా రాబోతోంది. పోటీగా ఎంతమంది హీరోయిన్స్ ఉన్నా కూడా అంజలి డడిఫరెంట్ క్యారెక్టర్లు సెలెక్ట్ చేసుకుంటోంది. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో ఈ అమ్మడు యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో తన ఫోటోలని షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో స్టన్నింగ్ లుక్స్ తో ఫోటో పెట్టింది. ఈ ఫోటోలో ఆమె చేస్తోన్న సినిమాలో క్యారెక్టరైజేషన్ కి సంబంధించింది అని తెలుస్తోంది. రెడ్ శారీలో మ్మడు అందం మరింతగా మెరిసిపోతోంది. లుక్స్ లో ట్రెడిషనల్ ఫీల్ తో పాటు కాన్ఫిడెంట్ కూడా కనిపిస్తోంది. ఇంత అందాన్ని తెలుగు దర్శక, నిర్మాతలు కరెక్ట్ గా యోగించుకోలేకపోయారని ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ సారి మాత్రం ఆమెకి గేమ్ చేంజర్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలతో బ్రేక్ రావడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది.

# బ్లాక్ బికినీలో మైండ్ బ్లాక్ చేసిన దిశా



దిశా పటానీ తన అభిమానులను ఎప్పుడూ తనదైన ఫ్యాషన్ సెన్స్ తో ఆశ్చర్యపరుస్తుంది. కెల్విన్ క్లైయిన్ ప్రకటనలలో బోల్డ్ లుక్ లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్లలో స్టన్నర్ గా నిలుస్తుంది. పోటీలో ఎదురే లేని స్టన్నింగ్ డ్రెస్సింగ్ స్టైల్‌తో పదికి పది స్కోర్ చేయడం తనకే చెల్లింది. ఇటీవల సిద్ధార్థ్ మల్హోత్రా - రాశి ఖన్నాతో కలిసి నటించిన %--%యోధా%--% ప్రమోషన్స్ లో దిశా కనిపించింది. ఈ సందర్భంగా బోల్డ్ డ్రెస్ లో మరోసారి ఫోజులిచ్చింది. దిశా బ్యాక్‌లెస్ వైట్ గౌన్ వెబ్‌లో సునామీని సృష్టించింది. ఇప్పుడు మరోసారి దిశా పటానీ తన కొత్త ఫోటోషూట్ ని షేర్ చేయగా ఇది క్షణాల్లో అంతర్జాలంలోకి దూసుకెళ్లింది. ఈసారి బ్లాక్ డ్రెస్ లో దిశా ఎంతో హాట్ గా కనిపించింది. బ్లాక్ టూ పీస్ లో కనిపించిన దిశా సొగసైన శరీరం, భంగిమ ఎక్స్ ప్రెషన్స్ పరంగా అద్భుతంగా కనిపించింది. దిశా అందమైన రూపాన్ని చూసి అభిమానులు మంత్ర ముగ్ధులయ్యారు. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో దూసుకెళుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. %--%యోధా%--%కు పాజిటివ్ సమీక్షలు వచ్చాయి. తదుపరి ప్రభాస్ నటిస్తున్న భారీ మల్టీ-స్టారర్ %--%కల్కి 2898 %నాణ--%లో కూడా దిశా కనిపిస్తుంది. ఇప్పటికే విదేశాలలో ప్రభాస్ తో రొమాంటిక్ పాటను చిత్రీకరించినప్పటి ఫోటోల లీకయ్యాయి. ఆన్ లొకేషన్ నుంచి కొన్ని ఫోటోలను దిశా షేర్ చేయగా వైరల్ అయ్యాయి. ఇక బాలీవుడ్ లో జయా పజయా లతో సంబంధం లేకుండా లక్షలాదిగా సోషల్ మీడియాల్లో ఫాలోవర్స్ ని సంపాదించింది. దిశా బాలీవుడ్ తో పాటు, సౌత్ లోను పాపు లారిటీ పెంచుకుంటోంది.


# నేరేడు పళ్లు నీ నీలాల కళ్లు నేరేడు పళ్లు...



నేరేడు పళ్లు.. అంటూ ఒక ప్రముఖ సినీకవి శ్రీయ అందమైన కళ్లను చూసి పాట రాసాడు. ఆ పాట ఆ ఆల్బమ్ కే హైలైట్ గా నిలిచింది. వెంకటేష్ 'సుభాష్ చంద్రబోస్' చిత్రంలో నేరేడు కళ్లతో శ్రీయ ఎంతగా కవ్వించిందో అభిమానులు మరువలేనిది.

నేరేడు పళ్లు నీ నీలాల కళ్లు.. నీ రాక కోసం కంటున్నాయి కలలు! అంటూ అందమైన మెలోడీని అందించిన ఆ రచయిత జాతీయ అవార్డ్ గ్రహీత సుద్దాల అశోక్ తేజ. అదంతా గతం అనుకుంటే వర్తమానంలో శ్రీయ అవే కళ్లు కుర్రకారును వెంటాడుతూనే ఉన్నాయి. క్రీడాకారుడు ఆంద్రూ కోశ్చీవ్ ని పెళ్లాడిన శ్రీయ ఒక చక్కని ఆడ బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. కూతురికి రాధ అనే అందమైన పేరును కూడా పెట్టుకుంది. ఇకపోతే తన భర్తతో కలిసి పబ్లిక్ వేదికలపై ఎలాంటి భేషజం లేకుండా సరసమాడే శ్రీయ తనలోని బోల్డ్ యాంగిల్ ని ఎప్పటికీ విడిచిపెట్టడం లేదు. ఇప్పుడు అందమైన చీరలో అంతే అందంగా నేరుడు కళ్లను తిప్పుతూ ఫోటోల కోసం ఫోజులిచ్చింది. పింక్ ఛమ్కీల బ్లౌజు, దానికి కాంబినేషన్ గా లైట్ పింక్ శారీని ధరించిన శ్రీయ క్రీగంటి చూపులతో గుచ్చేస్తోంది. డిజైనర్ లుక్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నేరేడు కళ్లతో సూటిగా చూస్తూ చంపేస్తోంది. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్ వెబ్ లో వైరల్ గా దూసుకుపోతోంది. శ్రీయ ఇటీవల వెబ్ సిరీస్ లపైనా దృష్టి సారించిందని తెలుస్తోంది. కబ్జా- మ్యూజిక్ స్కూల్ తర్వాత సినిమా ఛాన్సులు తగ్గాయి. అటుపై షోటైమ్ అనే ఓటీటీ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత వెబ్ సిరీస్ లపై పూర్తిగా దృష్టి సారిస్తోందని సమాచారం.

# బ్రిటీష్ మహారాణిలా ఉన్నావు రాశీ





అవును.. అవును.. అందాల రాశీ ఎలిజబెత్ టేలర్ లా.. బ్రిటీష్ మహారాణిలా కనిపిస్తోంది కదూ? ఈ రెట్రో లుక్ చూడగానే బోయ్స్ వ్వావ్ అనకుండా ఉండలేరు. ఒకప్పటి రాణుల రాజసం దర్పం రాశీలో కనిపిస్తోంది. తాజాగా రాశీ షేర్ చేసిన ఫోటోషూట్ లో తన లుక్ గురించి తనే ఒక వ్యాఖ్యను కూడా జోడించింది. విత్ ఏ సైడ్ ఆఫ్ ఓల్డ్ హాలీవుడ్ గ్లామ్.. అనే కొటేషన్ ని దీనికి అటాచ్ చేసింది. అంటే తన రూపం పాత హాలీవుడ్ గ్లామర్ క్వీన్స్ స్ఫూర్తితో తీర్చిదిద్దినది అని నిజాయితీగా అంగీకరించింది. దానికి తగ్గట్టుగానే రాశీ ఫోటోషూట్ ని డిజైన్ చేసారు ఫోటోగ్రాఫర్. %యాశ్రీంశీ =ఖుం% - బోల్డ్ క్యారెక్టర్స్ పై అనుపమ ఏమందంటే.. అయితే రాశీకి తెలియని విషయం ఏమంటే.. తనను ఒక యాంగిల్ లో చూస్తుంటే టైటానిక్ షిప్ లో యువ రాణిలా కనిపిస్తోంది. ఒకవేళ అదే టైటానిక్ షిప్ పై కేట్ విన్ స్లెట్ కి స్వయంగా ఒక సిస్టర్ ఉండి ఉంటే అది రాశీలా ఉంటుంది అని కూడా గెస్ చేస్తున్నారు బోయ్స్. ఏది ఏమైనా రాశీ అందచందాలకు ఫిదా కని వారే లేరు. ప్రస్తుతం ఈ అందమైన డిజైనర్ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. రాశీ ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస చిత్రాల్లో నటిస్తోంది. సౌత్ వైపు ఇప్పట్లో వచ్చేట్టు కనిపించడం లేదు. రాశీ యోధ చిత్రంలో నటించింది. సాగర్ ఆంబ్రే - పుష్కర్ ఓజా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్ నిర్మించారు. సిద్ధార్థ్ మల్హోత్రా - రాశి ఖన్నాతో పాటు, ఈ చిత్రంలో దిశా పటాని కూడా నటించారు. మార్చి 15న థియేటర్లలోకి విడుదలైంది.